

'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 17

ఆదివారం 9-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నామో ఏడాది ముందుగానే ప్రకటించి మరీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినవి 98.44% JAGANANNA GOVERNMENT

సంక్షేమ క్యాలెండర్ 2023 - 2024

సంక్షోభాలెన్ని ఉన్నా చెరగని చిరునవ్వుతో చెప్పిన సమయానికే సంక్షేమంపై సంకోచంలేని సంతకం!

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

గతంలో సంక్షేమ పథకాలు ఇచ్చినవే అరకొర.. అందులోనూ కోటాలు, కోతలు, లంచాలు, వివక్ష.. ఎప్పుడు ఏ పథకం అందుతుందో తెలియని దుస్థితి.. అర్హుల ఎంపికలో కొరవడిన పారదర్శకత.. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దయనీయ పరిస్థితి.. మరి మన జగనన్న ప్రభుత్వంలో, మేనిఫెస్టో అంటే ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి అదే స్ఫూర్తితో, లంచాలకు, వివక్షకు తావులేకుండా కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా నూరు శాతం సంతృప్త స్థాయి (శాచ్యురేషన్ విధానం) లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధి (DBT + Non-DBT) అక్షరాల రూ. 2,96,148.09 కోట్లు.

జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్

ఏప్రిల్ 2023
- జగనన్న వసతి దీవెన
- వైఎస్సార్ ఈబీసీ నేస్తం (రెండవ ఏడాది)
- వాలంటీర్లకు వందనం

మే 2023
- వైఎస్సార్ రైతు భరోసా-PM KISAN (మొదటి విడత)
- వైఎస్సార్ ఉచిత పంటల బీమా
- జగనన్న విద్యాదీవెన (మొదటి విడత)
- వైఎస్సార్ కళ్యాణమస్తు /షాదీ తోఫా (మొదటి త్రైమాసికం)
- వైఎస్సార్ మత్స్యకార భరోసా

జూన్ 2023
- జగనన్న విద్యా కానుక
- జగనన్న అమ్మఒడి
- వైఎస్సార్ లా నేస్తం (మొదటి విడత)
- డిసెంబర్ నుండి మే వరకు అమలైన పథకాల్లో మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి

జూలై 2023
- జగనన్న విదేశీ విద్యా దీవెన (మొదటి విడత)
- వైఎస్సార్ నేతన్న నేస్తం
- ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు
- జగనన్న తోడు (మొదటి విడత)
- వైఎస్సార్ సున్నా వడ్డీ (మహిళలు)
- వైఎస్సార్ కళ్యాణమస్తు /షాదీతోఫా (రెండో త్రైమాసికం)

ఆగష్టు 2023
- జగనన్న విద్యాదీవెన (రెండో విడత)
- వైఎస్సార్ కాపు నేస్తం
- వైఎస్సార్ వాహనమిత్ర

సెప్టెంబర్ 2023
- వైఎస్సార్ చేయూత

అక్టోబర్ 2023
- వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN (రెండవ విడత)
- జగనన్న వసతిదీవెన (మొదటి విడత)

నవంబర్ 2023
- వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు
- వైఎస్సార్ కళ్యాణమస్తు /షాదీతోఫా (మూడవ త్రైమాసికం)
- జగనన్న విద్యాదీవెన (మూడవ విడత)

డిసెంబర్ 2023
- జగనన్న విదేశీ విద్యా దీవెన (రెండవ విడత)
- జగనన్న చేదోడు
- జూన్ నుండి నవంబర్ వరకు అమలైన పథకాల్లో మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి

జనవరి 2024
- వైఎస్సార్ రైతు భరోసా-PMKISAN (మూడవ విడత)
- వైఎస్సార్ ఆసరా
- జగనన్న తోడు (రెండవ విడత)
- వైఎస్సార్ లా నేస్తం (రెండవ విడత)
- వైఎస్సార్ పెన్షన్ కానుక (పెన్షన్లు నెలకు రూ. 3,000 కు పెంపు)

ఫిబ్రవరి 2024
- జగనన్న విద్యా దీవెన (నాల్గవ విడత)
- వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీతోఫా (నాల్గవ త్రైమాసికం)
- వైఎస్సార్ ఈబీసీ నేస్తం (మూడవ ఏడాది)

మార్చి 2024
- జగనన్న వసతి దీవెన (రెండవ విడత)
- ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు

క్యాలెండర్‌లో పేర్కొన్నవే కాకుండా క్రమం తప్పకుండా ప్రతి నెల ఠంచన్‌గా వైఎస్సార్ పెన్షన్ కానుక, జగనన్న గోరు ముద్ద, రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన ఉచిత వ్యవసాయ విద్యుత్, రేషన్ డోర్ డెలివరీ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ కంటి వెలుగు, వైఎస్సార్ బీమా, ఫ్యామిలీ డాక్టర్ మొదలైన పథకాలను కూడా అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 9-4-2023

ప్రియాంకుడు!



ఆర్టిస్ట్ జోస్ ఆంటోనియో సలిబ టాలెంట్‌ను చూసి 'నువ్వు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంటే ఇంటెలిజెంట్ నాయనా' అని ముచ్చటపడిపోతున్నారు నెటిజనులు. మంత్రదండంలాంటి తన డిజిటల్ పెన్‌తో కనుబొమలు, చుబుకం, పెదవులు, ముక్కు, తలకట్టు... మారుస్తూ క్షణాల వ్యవధిలో ప్రియాంక చోప్రాను అందమైన పురుషుడిగా మార్చేశాడు జోస్.

'ప్రియాంక చోప్రా యాజ్ ఏ మ్యాన్' టైటిల్‌తో ఈ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. 4.1 మిలియన్‌ల వ్యూస్ వచ్చాయి.

'గివ్ హిమ్ ఏ నేమ్' అని అని నెటిజనులను అడిగాడు జోస్.

ప్రియాంక్ కుమార్, ప్రియ నందన్, ప్రేమ్ చోప్రా... ఇలాంటి పేర్లు ఎన్నో కనిపించాయి. ఈ ప్రియాంకుడిని కొందరు జాన్ అబ్రహాం, నీరజ్ చోప్రా(జావెలిన్ త్రో స్టార్)తో పోల్చారు. 'ఎక్కడా కృత్రిమత్వం కనిపించడం లేదు' అంటూ చాలామంది జోస్ ప్రతిభను వేనోళ్ల పొగిడారు.

వైరల్

వన్ అండ్ వోన్లీ




కెనడియన్ హెల్త్ అండ్ బ్యూటీ ఇన్‌ఫ్లూయెన్సర్ క్రిస్సీ బ్రియెల్ 'స్టాప్ పీరియెడ్ క్రాంప్స్ ఇన్ మినిట్స్' పేరుతో చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో 2.8 మిలియన్‌ల వ్యూస్ సొంతం చేసుకుంది.

పీరియడ్స్ బాధ నుంచి ఉపశమనానికి 'వన్ అండ్ వోన్లీ ట్రిక్' అని ఢంకా బజాయించి చెబుతుంది క్రిస్సీ.

'ఇది ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెషర్ మెథడ్‌లను పోలి ఉంది' అంటున్నారు కొందరు విశ్లేషకులు. ఆక్యుపంక్చర్ పెన్‌తో తన చెవిలో మసాజింగ్ చేస్తున్న దృశ్యం వీడియోలో కనిపిస్తుంది. మూడు నుంచి అయిదు నిమిషాల పాటు ఇలా చేయాలట.

ప్రేమభాష



ఎంత టెక్నాలజీ పెరిగినా ఆనాటి ప్రేమలేఖల వైభోగమే వేరు! ఇప్పుడు 'లవ్ మెసేజ్'లు తప్ప లవ్ లెటర్స్ కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో పాత ప్రేమలేఖలు అపురూపంగా అనిపిస్తాయి.

పద్దెనిమిది సంవత్సరాల క్రితం భర్త (ఈ లేఖ రాసేనాటికి పెళ్లి కాలేదు) రాసిన ప్రేమలేఖను బెంగళూరులోని చాణక్య యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి స్వరూప ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది.

ఇల్లు శుభ్రం చేస్తుండగా ఆమెకు దొరికిన అపూరమైన నిధి ఈ ప్రేమలేఖ.

ఈ ప్రేమలేఖను చూస్తూ 'రాశా...లేక లేక ఒక ప్రేమలేఖ' అని పాడుకుంటూ తమ ప్రేమలేఖల్లోకి వెళుతున్నవారు ఎందరో!

'లవ్లీ...ఈ ప్రేమలేఖ ఇంగ్లీష్‌లో కాకుండా మీ మాతృభాషలో ఉంటే ఎంతో బాగుండేది' అని ఒక యూజర్ స్పందించారు.

అయితే వారి మాతృభాషలు వేరు... ప్రేమభాష మాత్రం ఒక్కటే!

ఇన్‌స్పైరింగ్ కపుల్



కోవిడ్ పరిణామాలు ఎందరో వ్యాపారులను దెబ్బతీశాయి. అప్పుల పాలయ్యేలా చేశాయి. కోవిడ్ దెబ్బతో హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన అనితా సచ్‌దేవ్, ప్రదీప్ సచ్‌దేవ్ దంపతులు రోడ్డున పడ్డారు. కోవిడ్ కల్లోలంతో వీరు నడిపే ప్రింటింగ్ ప్రెస్ మూతపడింది.

వెయ్యి రూపాయల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో చిన్న ఫుడ్‌స్టాల్ ప్రారంభించారు. ఇక్కడ అమ్మే ఖడీ చావల్, రజ్మీ చావల్‌లు సూపర్‌హిట్ అయ్యాయి.

'పిల్లల చదువుల సంగతి ఎలా ఉన్నా రోజువారి అవసరాలకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి ఎన్ని రోజులని నెట్టుకొస్తాం! అందుకే ఫుడ్‌స్టాల్ మొదలు పెట్టాలనుకున్నాం. తెలిసినవారు చూసి నవ్వుతారేమో అనే సందేహం వచ్చింది. ఏం తప్పు చేశామని నవ్వుతారు అని మాకు మేమే సర్ది చెప్పుకున్నాం. మొదట్లో ఒక కాలనీలో మొదలు పెట్టిన ఫుడ్‌స్టాల్ కొన్ని కారణాల వల్ల మూతపడింది. అయినా ధైర్యం కోల్పోకుండా గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో మొదలుపెట్టాం. ఇక్కడ మాకు బాగా కలిసి వచ్చింది' అంటుంది అనితా సచ్‌దేవ్.

నిజానికి ఈ దంపతులకు ఫుడ్‌బిజినెస్‌లో ఎలాంటి అనుభవం లేదు. అయితే అవసరమే అన్నీ నేర్పిస్తుంది కదా!

గ్రీన్‌ఫీల్డ్ ఫుడ్‌స్టాల్ విజయవంతం అయిన ఉత్సాహంతో మరిన్ని ఫుడ్ స్టాళ్ల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు అనిత, ప్రదీప్‌లు.

ఈ ఫరీదాబాద్ దంపతుల స్టోరీ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'కోవిడ్ కల్లోలంతో భారీగా నష్టపోయిన చిరువ్యాపారులలో చాలామంది ఇప్పటికీ కోలుకోలేదు. అలాంటి వారికి ఈ స్టోరీ స్ఫూర్తిని ఇస్తుంది'

'ప్రింటింగ్ ప్రెస్‌ను నడిపిన మేము చిన్న ఫుడ్‌స్టాల్ నడపడం ఏమిటీ! అని వారు ఫాల్స్ ప్రిస్టేజికి పోయి ఉంటే స్టోరీ మరోలా ఉండేది. సరియైన నిర్ణయంతో ఎంతోమందికి స్ఫూర్తి ఇస్తున్న దంపతులకు అభినందనలు'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో సోషల్ మీడియాలో కనిపించాయి.

బ్యూటిప్



ప్రతిరోజూ టొమాటోలను ఎక్కువ మోతాదులో తీసుకుంటుంటే ఒంటి రంగుతోపాటు చర్మ లావణ్యం కూడా మెరుగవుతుంది.

వంటకోసం ప్రాణం ఇస్తాడు

ఇంటి అబ్బాయి
నయన్‌జ్యోతి సైకియా



వంట అమ్మ చేయాలి.. అది రూలట.
తర్వాత అమ్మాయి చేయాలి.. అది పెంపకం అట.
కాని అబ్బాయి చేస్తే? అబ్బాయి నేర్చుకుంటే?
వంట ద్వారానే విజేతగా మారితే?
అస్సాంలో టీ తోటల్లో కార్మికుడిగా ఉన్న నయన్‌జ్యోతి సైకియా వంట మీద ధ్యాస పెట్టాడు.
మునివేళ్ల మంత్రం నేర్చాడు.
మాస్టర్ చెఫ్ పోటీలో విజేతగా నిలిచి 25 లక్షల ప్రైజు సాధించాడు.
అమ్మ ఊరికెళితే కర్రీ పాయింట్ వైపు అడుగులు వేసే పుత్రరత్నాలు ఇతని నుంచి నేర్చుకోవాల్సింది ఉంది.

27 ఏళ్ల నయన్‌జ్యోతి సైకియాకు రాని వంట లేదు. మూడు నెలల పాటు ముంబైలో 'మాస్టర్ షెఫ్' రియాలిటీ షో కోసం ఉండి, రకరకాల వంటలు చేసి, భేష్ అనిపించుకుని, వారం క్రితం 25 లక్షల రూపాయల మొదటి ప్రైజ్ గెలిచాక ఎగువ అస్సాంలో ఉండే అతని ఊరి ప్రజలు ఉత్సవం జరుపుకుంటూ, ట్రోఫీతో తిరిగి వస్తున్న అతనికి స్వాగతం చెప్పడానికి రకరకాల వంటలు చేయిస్తూ 'ప్రత్యేకంగా ఏం చేయించమంటావ్' అని అడిగితే నయన్‌జ్యోతి సైకియా 'ఏం వద్దు... మా ఇంట్లో చేసే టొమాటో చేప కూర చాలు' అన్నాడు. దాదాపు రెండు వేల మంది అతనికి స్వాగతం చెప్పడానికి ఊరిలో జమ అయితే ఈ కూర నాలుకకు తగిలాకే 'అమ్మయ్య... ఇప్పటికి మన ఊరు చేరినట్టయ్యింది' అని నవ్వాడు.

ఇవాళ నయన్‌జ్యోతి సైకియాను అస్సాం అంతా తనవాడు అని గర్వంగా చెప్పుకుంటోంది. అతను ఆస్కారో నోబెలో తేలేదు. కేవలం వంట ద్వారానే తన ప్రాంతం తల ఎత్తుకు తిరిగేలా చేశాడు.

'నేను జీవితంలో ఇప్పటికీ పెద్ద రెస్టరెంట్‌కు వెళ్లలేదు. మా ఊళ్లో లేకపోవడం వల్ల. అంత డబ్బు లేకపోవడం వల్ల. కాని పెద్ద రెస్టరెంట్‌లలో చేసేవన్నీ నేను అంతకన్నా బాగా చేయడం నేర్చుకున్నాను'

మెకానికల్ ఇంజనీర్

నయన్‌జ్యోతి సైకియా సొంత ఊరు తిన్‌సుకియ. ఇది గౌహతికి 490 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సైకియా తండ్రి టీ ఎస్టేట్‌లలో పని చేస్తాడు. రైతు. 2018లో గౌహతిలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన సైకియా ఊరికి తిరిగి వచ్చి టీ ఎస్టేట్‌లో తండ్రి పనికి సాయంగా ఉంటూ వచ్చాడు. నిజానికి చిన్నప్పటి నుంచి ఇంట్లో వంట విషయంలో సాయం చేస్తూ వచ్చిన సైకియాకు వంట మీద రోజు రోజుకీ ఆసక్తి పెరిగిపోయిందని ఇంటి వాళ్లు గుర్తించలేదు. అది ఒక ముఖ్య ఉపాధి అని కూడా భావించలేదు. కాని సైకియా మాత్రం తన బెడ్‌రూమ్‌లో ఒక మూల చిన్న స్టవ్‌ను ఏర్పాటు చేసుకొని రకరాల వంటలు తయారు చేయడం మొదలుపెట్టాడు. ఇంటర్ వరకూ ఇది కొంత రహస్యం గా సాగినా ఇంజనీరింగ్ కోసం గౌహతికి వెళ్లాక ఆ నాలుగేళ్లు అతని ప్రయోగాలకు అడ్డు చెప్పేవారు లేకపోయారు.

ఇంటర్‌నెట్ గురువు

'నాకు గురువులు లేరు. వంట శాస్త్రం కాలేజీకి వెళ్లి చదువుకోలేదు. నాకు వచ్చిందంతా ఇంటర్‌నెట్‌లో రకరకాల షెఫ్‌లను ఫాలో అయి నేర్చుకున్నదే. నేను మంచి ఫొటోగ్రాఫర్ని. నేను చేసిన వంటలను చాలా ఆకర్షణీయంగా ఫొటోలు తీసి ఇన్‌స్టాలో పెట్టేవాణ్ణి. అలా అందరి దృష్టి నా మీద పడింది. ప్రఖ్యాత షెఫ్ వికాస్ ఖన్నా నా ఇన్‌స్టా పేజీలో నా వంటలను చూసి నన్ను వెతుక్కుంటూ అన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించి మా ఊరు వచ్చారు. మా ఇంట్లో మా సంప్రదాయ వంటలు వండి చూపించారు. నన్ను మాస్టర్ షెఫ్ ప్రోగ్రాంలో పార్టిసిపెంట్‌గా తీసుకెళతానని అడిగారు.

గట్టిపోటీలో ఈశాన్య రుచులు చూపి

'మాస్టర్ షెఫ్' రియాలిటీ షో అంటే మాటలు కాదు. కొమ్ములు తిరిగిన పార్టిసిపెంట్‌లు వస్తారు. అనుభవం సంపాదించుకున్నవారు వారిలో ఉంటారు. వారందరితో తలపడి మొదటి స్థానానికి వెళ్లడం చాలా గొప్ప. అదీ గాక జడ్జీలను మెప్పించాలి. ఈ షోకు జడ్జీలుగా వచ్చిన రణ్‌వీర్ బ్రార్, గరిమ అరోర, వికాస్ ఖన్నాను ఆకట్టుకున్నాడు సైకియా. 'అందుకు కారణం నేను నా వంటల్లో మా ఊరి దినుసులను దాదాపుగా వాడటం. వాటితో ప్రయోగాలు చేయడం.' అంటాడు సైకియా.

ఎన్నో అడ్డంకులున్నా ఇంత విజయం సాధించాక పెద్ద పెద్ద రెస్టరెంట్లే అతణ్ణి భాగస్వామిని కమ్మని అడుగుతున్నాయి. విజయం అంటే ఇది. కోరుకున్న కలను ఛేదించాలంటే ఇలాంటి పట్టుదలే ఉండాలి.

నార్త్ ఈస్ట్ అంటే మాంసాహారం అని ఎక్కువమంది అనుకుంటారు. నేను శాకాహారం రెసిపీలు కూడా చేసి చూపించాను. మణిపూర్ నల్లబియ్యంతో సంగటి వొండితే వారికి బాగా నచ్చింది. ఇక రకరకాల పాస్తాలు చేయడంలో నన్ను మించినవారు లేరు.
– నయన్‌జ్యోతి సైకియా

హెల్త్

● కుషింగ్ సిండ్రోమ్...
అనేక వ్యాధుల లక్షణాలతో అయోమయం!

కొన్ని ఆరోగ్య సమస్యలు త్వరగా తగ్గడానికి స్టెరాయిడ్స్ తీసుకోవాల్సి వస్తుంది. దాంతో వాటి సౌలభ్యాలూ. సమస్య వెంటనే తగ్గిన భావనతో వచ్చే హాయిదనం గుర్తొచ్చి కొందరు వాటిని మళ్లీ మళ్లీ వాడుతుంటారు. దాంతో 'కుషింగ్ సిండ్రోమ్' అనే వ్యాధి వస్తుంది. కార్టికోస్టెరాయిడ్స్ ఎక్కువగా వాడటం వల్ల గానీ, లేదా ఏదైనా కారణాలతో ఒంట్లోనే కార్టిసోల్ (అనే స్టెరాయిడ్) ఎక్కువగా ఉత్పత్తి కావడం వల్ల అనేక అనర్థాలను కల్పించే ఈ సిండ్రోమ్‌కు దారితీస్తుంది కాబట్టి దీన్ని 'హైపర్ కార్టిసోలిజమ్' అని కూడా అంటారు. ఈ వ్యాధిపై అవగాహన కాస్త తక్కువే. అయితే స్టెరాయిడ్స్‌తో తెరపి కలగడంతో తర్వాతి అనర్థాలు గుర్తించలేక కొందరు డాక్టర్ సూచించనప్పటికీ వాడేస్తుంటారు. దాంతో ఇటీవల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాధిపై అవగాహన కోసం ఈ కథనం.

ఏ వ్యాధో తెలియని అయోమయాన్ని కలిగించే అనేక లక్షణాలతో కూడిన ఈ ఆరోగ్య సమస్యను 1912లో మొట్టమొదటిసారి నిర్దుష్టంగా ఇది ''పాలీ గ్లాండ్యులార్ సిండ్రోమ్'' అని చెప్పే ఈ ఆరోగ్య సమస్యను తొలిసారిగా అమెరికన్ న్యూరోసర్జన్ డాక్టర్ హార్వే కుషింగ్ కనిపెట్టారు. దాంతో ఆయన పేరిట ఈ వ్యాధిని 'కుషింగ్ సిండ్రోమ్'గానూ పిలుస్తారు.


కుషింగ్ సిండ్రోమ్ అంటే...

దేహంలో కార్టిసోల్ హార్మోన్ అవసరమైన మోతాదుల కంటే ఎక్కువగా ఉత్పత్తి కావడంతో అనేక వ్యాధుల్లో కనిపించే చాలా లక్షణాలు ఈ సిండ్రోమ్ ఒక్కదానిలోనే కనిపిస్తాయి. ఉదాహరణకు అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, థైరాయిడ్ వంటి అనేక సమస్యల్లోని చాలా లక్షణాలు కనిపిస్తాయి. పిల్లల్లో ఈ వ్యాధి వస్తే వారిలో ఊబకాయం, ఎత్తు పెరగకపోవడం (లేదా పెరగడం బాగా ఆలస్యం కావడం), పిల్లల్లోనూ హైబీపీ వంటి లక్షణాలు కనిపించవచ్చు.

కారణాలు : తీవ్రమైన ఒత్తిడికి గురైనప్పుడు అడ్రినల్ గ్లాండ్ నుంచి కార్టిసోల్ హార్మోన్ ఎక్కువగా వెలువడుతుంది. దీనివల్ల రక్తపోటు పెరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఇమ్యూన్ వ్యవస్థ బలహీనం కావడం; కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు, ప్రోటీన్లు వేగంగా దహనమై శక్తిగా మారడం జరుగుతాయి. ప్రమాదం నుంచి త్వరగా తప్పించుకునేందుకు లేదా పోరాడేందుకు ఇలా జరగడం అవసరం. అలాంటి సమయాల్లో శరీరం ఈ విధమైన రెస్పాన్స్‌ను ప్రదర్శిస్తుంది. కార్టికోస్టెరాయిడ్స్‌నూ, కార్టిసోల్స్‌ను దేహంలోకి ఇంజెక్షన్ ద్వారా ఎక్కువ మోతాదుల్లో ఇవ్వాల్సిన పరిస్థితుల్లో ఈ అనర్థాలన్నీ దేహంలో జరిగిపోయి... ఈ వ్యాధికి కారణమయ్యేందుకు అవకాశాలెక్కువ. అంతేకాదు... పిట్యుటరీ గ్రంథిపై ట్యూమర్ లేదా అడ్రినల్ అడెనోమా (కిడ్నీలపై వచ్చే ట్యూమర్) వల్ల ప్రభావితమై అడ్రినల్ గ్రంథులు అతిగా పనిచేసి కార్టిసోల్ హార్మోన్‌ను అతిగా పనిచేయడం వల్ల కూడా ఈ వ్యాధి రావచ్చు.

లక్షణాలు: ● బరువు పెరగడం, ముఖంలో కొవ్వు పేరుకోవడం (దాంతో ముఖం గుండ్రంగా అయిపోవడంతో ఈ లక్షణాన్ని 'మూన్ ఫేస్' అని పిలుస్తారు). ● నడుము దగ్గర, భుజాల మీద, మెడ వెనక భాగంలో కొవ్వు పేరుకుంటుంది. (మెడ వెనక భాగంలో కొవ్వు బాగా పేరుకుని గూనిలా కనిపించడం, అది దున్నపోతు మూపురంలా ఉండటంతో ఈ లక్షణాన్ని 'బఫెలో హంప్' అని కూడా అంటారు). పొత్తికడుపు చుట్టూ కొవ్వు బాగా పేరుకుని త్వరగా మధుమేహానికి దారితీయవచ్చు.
● మహిళల్లో రొమ్ములతో పాటు మహిళలూ, పురుషులిరువురిలోనూ ఛాతీ, భుజాలు, పొట్ట, తొడలు బాగా సాగిపోయి వాటి మీద పర్పుల్ రంగులో చారికల్లా 'స్ట్రెచ్ మార్క్స్' కనిపిస్తాయి. ● ముఖం నల్లగా మారిపోవచ్చు. ముఖమ్మీద అతిగా మొటిమలూ రావచ్చు. ● చర్మం బాగా పలుచబారి, ఏ చిన్న దెబ్బ తగిలినా తేలిగ్గా గాయమవుతుంది. పైగా మానడం కష్టమవుతుంది. చర్మంతో పాటు దేహానికి ఇన్ఫెక్షన్లు తరచూ వస్తుంటాయి.
● ఆస్టియోపోరోసిస్ రావచ్చు ● నీరసం, నిస్సత్తువ ● తీవ్రమైన మతిమరపు ● మహిళల్లో పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం వంటి గైనిక్ సంబంధిత సమస్యలు వారిని వేధిస్తుంటాయి. అవాంఛిత రోమాలు పెరగవచ్చు.

ఇవేగాకుండా మధుమేహపు లక్షణాలైన రక్తంలో చక్కెర బాగా పెరిగిపోవడం, అతి దాహం, అతిగా మూత్రానికి వెళ్లాల్సి రావడంతోపాటు హైబీపీ, తలనొప్పి, తరచూ మూడ్స్ మారిపోవడం, విపరీతంగా కోపం వచ్చేస్తూ ఉండటం, కుంగుబాటు (డిప్రెషన్) రావచ్చు.



నిర్ధారణ: ఈ వ్యాధి నిర్ధారణ ఒకింత కష్టమైన పని. అనేక వ్యాధుల్లో కనిపించే లక్షణాలన్నీ కలగాపులగంగా కనిపించడం వల్ల నిర్ధారణ కష్టం. పైగా అనేక కారణాలు సైతం కుషింగ్ సిండ్రోమ్‌కు దారితీయడం వల్ల కూడా నిర్ధారణ కష్టమవుతుంది. అందుకే చాలా నిశితమైన పరిశీలన, పరీక్షల తర్వాతే దీని నిర్ధారణ జరుగుతుంది. ముఖ్యంగా భుజాల మధ్య మూపురంలా కనిపించే గూని, స్ట్రెచ్ మార్క్స్, తేలిగ్గా తగ్గని గాయాలు/పుండ్ల వంటి లక్షణాలు ఈ వ్యాధిని పట్టివ్వడంలో కీలకమవుతాయి. ఇవిగాక ఈ కింద పేర్కొన్న కొన్ని పరీక్షలూ ఇందుకు ఉపయోగపడతాయి. అవి... ● ఉదయం 8 గంటలకు ఓ కార్టిసోల్ పరీక్ష నిర్వహిస్తారు. బయట ఎవరైనా ప్రిస్క్రయిబ్ చేయడం వల్ల దేహంలోకి చేరే 'ఎగ్జోజీనస్ గ్లూకోకార్టికోయిడ్స్' లేవని నిర్ధారణ చేసేందుకు నిర్వహించే పరీక్ష ఇది. ● 24 గంటల పాటు నిర్వహించే మూత్ర పరీక్షలో కార్టిసోల్స్‌ను పరిశీలిస్తే అవి పెరిగినట్లుగా కనిపించడం ద్వారా సమస్యను నిర్ధారణ చేస్తారు. ● సమస్య నిర్ధారణ కోసం కార్టిసోల్ మోతాదులు పెరిగాయని తెలుసుకోవడానికి మధ్యరాత్రి ఉమ్మి పరీక్షతో నిర్ధారణ చేస్తారు. ● ఒక మి.గ్రా. డెక్సామెథోసోన్ మధ్యరాత్రి ఇస్తారు. మర్నాడు ఉదయం కార్టిసోల్ హార్మోన్ పరీక్ష చేస్తారు. ఈ పరీక్షలో కార్టిసోల్ మోతాదు ఎక్కువగా ఉన్నట్లయితే కుషింగ్ సిండ్రోమ్ ఉన్నట్లుగా నిర్ధారణ చేస్తారు. ● ఇవేగాక మరికొన్ని రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, పిట్యుటరీ గ్రంథిపై ట్యూమర్ లేదా అడ్రినల్ అడెనోమా (మూత్రపిండాలపై వచ్చే ట్యూమర్)లను గుర్తించేందుకు కొన్ని స్కాన్స్, ఎమ్మారై వంటి పరీక్షలు చేయించడం అవసరం పడవచ్చు.

చికిత్స : పిట్యుటరీ గ్రంథిపైనా లేదా కిడ్నీలపై వచ్చే ట్యూమర్ సైజు పెరిగితే శస్త్రచికిత్స ద్వారా దాన్ని తొలగించాల్సి రావచ్చు. ఈ వ్యాధి చికిత్సలో కార్టిసోల్ ఉత్పత్తిని తగ్గించే మందులు ఉపయోగిస్తారు. చికిత్స తీసుకోవడంతో పాటు ఎత్తుకు తగినంతగా ఉండేలా బరువు తగ్గడం, ఆల్కహాల్‌కు పూర్తిగా దూరంగా ఉండటం, ఉప్పు బాగా తగ్గించడం, మనం తీసుకునే ఆహారంలో క్యాల్షియమ్, విటమిన్–డి మోతాదులు ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.



డా॥ కృష్ణారెడ్డి తాడూరి
సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్

మెడి టిప్
ఎగ్జిమా లేదా పోస్ట్ వైరల్ ఎగ్జింథిమ్ వస్తే...

కొందరు పిల్లల్లో అరచేతులు, అరికాళ్లలో దురదలు ఎక్కువగా వస్తుంటాయి. మడమల వద్ద కాళ్లు, అరిచేతుల్లో పగుళ్లు కూడా వస్తాయి. మరికొందరు పిల్లల్లోనైతే విపరీతమైన దురదతో పాటు అక్కడి చర్మం ఊడిపోతుంటుంది. ఈ సమస్యను ఎగ్జిమాగా చెబుతారు. ఇలా రావడం వచ్చి తగ్గిపోవడం సాధారణమే. అనేక కారణాల వల్ల ఇలా జరగవచ్చు. అయితే కొందరిలో ఏవైనా వైరల్ జ్వరాల వచ్చి తగ్గాక ఒళ్లంతా దద్దుర్లు, ఎర్రబారడం, తీవ్రమైన ర్యాష్ వస్తుంది. వైరస్ సోకిన తర్వాత వచ్చే ఈ అలర్జిక్ రూపాన్ని 'పోస్ట్ వైరల్ ఎగ్జింథిమ్' అంటారు. సాధారణంగా ఇది రెండు నుంచి మూడు వారాల్లో దానంతటది అదే పూర్తిగా తగ్గిపోతుంది. చూడటానికి భయంగొలిపేలా అనిపించినా ఇది ప్రమాదకరం కాదు. ఈ కండిషన్ వచ్చినప్పుడు చేతులు తేమగా ఉంచుకోవడం (వెట్ సోక్స్), మాయిశ్చరైజింగ్ క్రీమ్స్ రాయడం వంటివి చేయాలి. జింక్ బేస్‌డ్ క్రీమ్స్ రాయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సలహాలు, సూచనల మేరకు తక్కువ మోతాదు స్టెరాయిడ్స్ (మైల్డ్ స్టెరాయిడ్స్) వల్ల ఉపశమనం పొందవచ్చు. అప్పటికీ తగ్గకపోయినా, చేతులు, కాళ్లకు ఇన్ఫెక్షన్ వచ్చినా, లక్షణాలు మరీ తీవ్రతరమవుతున్నా డెర్మటాలజిస్ట్‌ను తప్పక సంప్రదించాలి.

● ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్
కృత్రిమ గర్భధారణకు మంచి మార్గం ఐవీఎఫ్!

ఏవైనా కొన్ని ఆరోగ్య కారణాలతో పిల్లల కలగడానికి వీలు కాని దంపతులకు సంతానం కలిగేలా చేయడానికి వీలయ్యే మంచి మార్గం ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్. దీన్నే ఐవీఎఫ్ అంటారు. ఈ ప్రక్రియలో మహిళ అండాశయాల నుంచి అండాలను సేకరించి బయట కృత్రిమంగా శుక్రకణంతో ఫలదీకరణం చేయిస్తారు. ఇలా మానవ ప్రయత్నంతో బయట ఫలదీకరణం ప్రక్రియ జరిగేలా చేస్తున్నందువల్ల దీన్ని అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) సాంకేతికంగా కూడా చెబుతారు. పిల్లల్లేని ఎంతోమందికి ఓ ఆశారేఖగా కనిపించే 'ఐవీఎఫ్'పై అవగాహన కల్పించే కథనమిది.

కొందరిలో సంతానలేమి సమస్య కనిపిస్తుంది. ఇందుకు చాలా అంశాలు దోహదపడతాయి. ఉదా: మహిళల్లో ఫెలోపియన్ ట్యూబ్స్ మూసుకుపోవడం, ఎండోమెట్రియాసిస్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) లేదా ఓవరీకి సంబంధించిన సమస్యలు, ఫైబ్రాయిడ్స్‌తో పాటు సమస్య ఏమిటో స్పష్టంగా తెలియని కారణాలూ ఉంటాయి. అలాగే పురుషుల్లోనైతే స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటమూ ఒక కారణం.

కొన్ని సందర్భాల్లో అండం నిల్వ కూడా...

చాలా అండాలను ఒకేసారి పెరిగేలా చేసే ప్రక్రియలో కొన్ని సార్లు బాగా పెరిగిన అండాలను చల్లబరిచి నిల్వ ఉంచేలా చేస్తారు. మొదటిసారే ఫలదీకరణ జరగని సందర్భాల్లో లేదా భవిష్యత్తు అవసరాల కోసం తర్వాత వాడుకునేలా ఈ అండాలను నిల్వ చేస్తారు.

ఫలదీకరణ తర్వాత పిండంగా రూపొందే అండం

'ఐసీఎస్ఐ' ప్రక్రియతో ఫలదీకరణ విజయవంతం అయితే అండం ఇప్పుడు పిండం (ఎంబ్రియో)గా మారుతుంది. ఈ ఎంబ్రియోను గర్భాశయ ముఖ ద్వారం (సర్విక్స్) ద్వారా గర్భసంచిలోకి ప్రవేశపెడతారు. ఈ ప్రక్రియను 'ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్' అంటారు. తాజాగా సేకరించిన అండాలను ఫలదీకరించాక అది విజయవంతమైతే అలా మహిళ గర్భసంచిలోకి ప్రవేశపెట్టడాన్ని 'ఫ్రెష్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఎంబ్రియో' అని లేదా చల్లబరచి నిల్వ చేసిన అండాలను ఫలదీకరించి, అటు తర్వాత మహిళ గర్భసంచిలోకి ప్రవేశపెడితే దాన్ని 'ఫ్రోజెన్ ట్రాన్స్‌ఫర్' అని అంటారు.

అలా ప్రవేశపెట్టిన పిండాన్ని గర్భసంచి ఆమోదించి, తనలో పెరిగేందుకు అనుమతిస్తే ఇక గర్భధారణ జరిగిందని చెప్పవచ్చు. అంటే ప్రెగ్నెన్సీ వచ్చినట్లుగా చెప్పవచ్చు. ఈ ప్రక్రియ జరపబోయే ముందు దంపతులకు అవసరమైన అనేక పరీక్షల్ని నిర్వహిస్తారు. ఈ పరీక్షలన్నీ జరిపాక, ఐవీఎఫ్‌కు అనువుగా ఉంటే వారికి దీన్ని నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ ద్వారా అనేక సంతానలేమితో బాధపడే అనేక మందికి డాక్టర్లు సంతానభాగ్యం కలిగేలే చేయగలుగుతున్నారు. సంతానలేమితో బాధపడేవారికి ఐవీఎఫ్ అనేది ఓ వరంగా చెప్పవచ్చు.


ఎలా చేస్తారంటే...

ఐవీఎఫ్ అనేది చాలా సంక్లిష్టమైన ప్రక్రియ ఇందులో అనేక అంచెల్లో చికిత్స జరుగుతుంది. ఉదాహరణకు కొన్ని మొదట హార్మోన్ ఇంజెక్షన్స్ ఇచ్చి ముందుగా అనేక అండాలు పెరిగేలా చూస్తారు. (స్వాభావికం గా జరిగే గర్భధారణ ప్రక్రియలో నెలలో ఒక అండం మాత్రమే పెరుగుతుంది. ఇలా అనేక అండాలు పెరగడానికి హార్మోన్ ఇంజెక్షన్ ఇచ్చే ప్రక్రియను 'కంట్రోల్‌డ్ ఒవేరియన్ స్టిమ్యులేషన్' అంటారు. ఈ పెరిగిన అండాలను ఒక సూది లాంటి పరికరం సహాయంతో 'ఫాలికిల్' నుంచి బయటకు తీసుకు వస్తారు. వాటిని తొలుత ఒక డిష్‌లో ఉంచి, అక్కణ్నుంచి ఇంక్యుబేటర్‌లోకి ప్రవేశపెడతారు. ఈ అండాల్లోకి శుక్రకణాల (స్పెర్మ్)ను ఇంజెక్ట్ చేస్తారు. ఈ ప్రక్రియను 'ఇంట్రా సైటోప్లాసమిక్ స్పెర్మ్ ఇంజెక్షన్' (ఐసీఎస్ఐ) అంటారు. అనువుగా పెరిగిన (మెచ్యూర్ అయిన) అండాల్లోకే ఈ ఇంజెక్షన్ (ఐసీఎస్ఐ) చేస్తారు. ఇలా చేయడం ద్వారా అండాన్ని, శుక్రకణం సహాయంతో ఫలదీకరణం (ఫెర్టిలైజేషన్) జరిగేలా చూస్తారు.





డాక్టర్ బొట్టా సృజన
కన్సల్టెంట్ ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్,
బర్త్ రైట్ బై రెయిన్‌బో చిల్డ్రెన్స్ హాస్పిటల్స్, విజయవాడ
ఫోన్స్: 8882 593 593, 97030 57701
www.rainbowhospitals.in


'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 16 సంచిక: 17

ఆదివారం 9-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

SUNDAY Special



యుద్ధ విమానంలో రాష్ట్రపతి

సరిహద్దులో చైనా వివాదం సృష్టిస్తున్న సమయంలో అస్సాంలో భారత రాష్ట్రపతి, రక్షణ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము మొట్టమొదటిసారి శనివారం యుద్ధ విమానంలో ప్రయాణించారు. అస్సాంలోని తేజ్‌పూర్ భారత వైమానిక దళ స్థావరం నుంచి సుఖోయ్-30ఎంకేఐ రకం విమానంలో ఆమె అరగంటసేపు గగన విహారం చేయడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.

- వివరాలు 6లో



మరో 6,155 కరోనా కేసులు

దేశంలో 24 గంటల వ్యవధిలో మరో 6,155 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. యాక్టివ్ కేసులు 31,194కు చేరినట్లు కేంద్రం తెలిపింది.

వివరాలు 6లో ▸



జేపీసీ కంటే కోర్టు కమిటీ ఉత్తమం

జేపీసీ కంటే సుప్రీంకోర్టు కమిటీ సమర్థంగా వివాదాన్ని పరిష్కరిస్తుందని హిండెన్‌బర్గ్–అదానీ ఉదంతంపై శరద్ పవార్ అన్నారు.

వివరాలు 6లో ▸



పాత మైసూరు.. కొత్త పోరు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అందరి దృష్టి పాత మైసూర్‌పైనే ఉంది. కన్నడ ఆత్మగౌరవ నినాదంతో జేడీ(ఎస్) అడుగులు వేస్తోంది.

వివరాలు 6లో ▸




తైవాన్‌పై చైనా ఆగ్రహజ్వాల

ఎనిమిది యుద్ధనౌకలు, 71 యుద్ధ విమానాలను తైవాన్ సముద్రజలాల్లో చైనా మోహరించి ఉద్రిక్తతను మరింత పెంచింది.

వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

అది రామోజీ అబద్ధాల సాగు



నిత్యం ఏదో ఒక అంశాన్ని పట్టుకుని వైఎస్ జగన్ ప్రభుత్వంపై బురదచల్లుడు వంటకాన్ని వండి వార్చడమే పనిగా పెట్టుకున్న 'ఈనాడు' ప్రత్యక్షంగా అందరికీ కళ్లెదుటే కనిపిస్తున్న నిజాన్ని అబద్ధం చేసింది. సకాలంలో మంచి వర్షాలు.. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు.. ప్రతి దశలోనూ అన్నదాతకు తోడుగా నిల్చిన రాష్ట్ర ప్రభుత్వం.. వెరసి రాష్ట్రంలో నాలుగేళ్లుగా వ్యవసాయం పండగైంది. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.

వివరాలు 2లో ▸

కుడుముల ఆట.. తన్నుల సేవ



ఒకరిపై ఒకరు కుడుములు విసురుకోవడం, బుక్కు పిండి జిమ్ముకోవడం, తన్నించుకోవడానికి ఎగబడటం, నందికోలు, వసంతోత్సవం.. ఇలా కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిన్నహోత్తూరులో సిద్ధరామేశ్వరస్వామి ఉత్సవాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

వివరాలు 5లో ▸

ముగిసిన ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు



వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్టలో కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. తొమ్మిదో రోజు శనివారం రాత్రి రుత్వికులు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం నిర్వహించారు. మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఆదివారం పుష్పయాగం జరగనుంది.

వివరాలు 5లో ▸

చూడు బాబూ... ఇవిగో ఇళ్లు

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 30.25 లక్షల మందికి ఇళ్ల స్థలాలు

- వాటిలో రెండు దశల్లో 21.25 లక్షల ఇళ్ల నిర్మాణం మొదలు
- ఇప్పటికే 3.37 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు పూర్తి.. నెలాఖరుకుకల్లా 5 లక్షల గృహ ప్రవేశాలు
- మిగిలిన ఇళ్ల నిర్మాణాలన్నీ వివిధ దశల్లో... త్వరలో పూర్తి
- ఇంటి స్థలాల విలువ కనీసం ప్లాటుకు రూ.2.5 లక్షలు
- స్థలాలను కొనుగోలు చేసి, సేకరించి మరీ ఇచ్చిన ప్రభుత్వం
- స్థలాలు కాకుండా రూ.1.06 లక్షల కోట్ల ఖర్చుతో మహాయజ్ఞం
- ఇంతటి యజ్ఞాన్ని కనీసం కలలో కూడా ఊహించని బాబు
- 14 ఏళ్ల పాలనలో కట్టిన ఇళ్లెన్నో చెప్పుకోలేక 'లక్ష'లంటూ కోతలు
- రెండున్నరేళ్లలోనే చరిత్ర సృష్టించిన సీఎం జగన్
- వాస్తవాలు బయటికొస్తే తనకు పుట్టగతులుండవనే ఇళ్లపై పక్కదోవ పట్టించేలా 'టిడ్కో' సముదాయం వద్ద బాబు సెల్ఫీ



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో జగనన్న కాలనీలో పూర్తయిన ఇళ్లు

ఏది నిజం?

72 ఏళ్ల వయసు. 45 ఏళ్ల రాజకీయ జీవితం. 14 ఏళ్ల ముఖ్యమంత్రిత్వం. కానీ ప్రజలకు చేసిందేంటి? ఓ సెల్ఫీ ఛాలెంజ్!!. మేం లక్షల ఇళ్లు కట్టాం? మీరెన్ని కట్టారో చెప్పండంటూ ప్రభుత్వానికో సవాలు!!. ఏం... తెలీదా చంద్రబాబు గారూ? ఈ రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదలుండకూడదనే దృఢ సంకల్పంతో ఒకేసారి 30.25 లక్షల మందికి ఇళ్ల స్థలాలివ్వటం మీరు కలలోనైనా ఊహించారా?..

మిగతా 4వ పేజీలో ▶

అప్పుడు కాదు.. ఇప్పుడు లక్షల ఇళ్లు

- టిడ్కో ఇళ్లపై చంద్రబాబు అడ్డగోలుగా దుష్ప్రచారం
- ఒక్క చోట సెల్ఫీ దిగి.. అన్నీ తామే కట్టించామంటూ అబద్ధాలు

- వివరాలు 4లో

ప్రతి ఇంటా అదే మాట

'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి అపూర్వ స్పందన

- రెండో రోజూ రెట్టించిన ఉత్సాహం
- 175 నియోజకవర్గాల్లోనూ సందడే సందడి
- 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో కార్యక్రమం
- సీఎం జగన్ స్టిక్కర్లను వాకిళ్లకు ఇష్టంగా అతికించుకుంటున్న జనం
- స్వచ్ఛందంగా 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు
- నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తమ వెంటే ఉందని హర్షం



తూర్పు గోదావరి జిల్లా మల్లయ్యపేటలో తమ ఇంటికి స్టిక్కర్ అంటించుకుంటున్న ఆటో డ్రైవర్ కుమార్ కుటుంబసభ్యులు

సాక్షి, అమరావతి: 'జగన్ అంటే ఓ నమ్మకం.. ఓ విశ్వాసం.. ఇల్లు లేని లక్షలాది మంది పేదలకు ఇంటి స్థలం ఇచ్చారు. అంతటితో ఆగకుండా ఇళ్లు కూడా కట్టిస్తున్నారు. అవ్వా తాతల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందించే గొప్ప వ్యవస్థను తీసుకొచ్చారు. పిల్లల చదువులకు దిగుల్లేకుండా చేశారు. మహిళలందరూ సొంత కాళ్లపై నిలబడేలా ఊతమందించారు. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా పెద్దదవుతుంది. అందువల్లే నిజంగా జగనే మా భవిష్యత్తు' అని ఊరూరా ప్రజలు ముక్తకంఠంతో ఆశీర్వదిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం శనివారం రెండో రోజు రాష్ట్ర వ్యాప్తంగా దిగ్విజయంగా కొనసాగింది. ఏ ఇంటికి వెళ్లినా ఆత్మీయ పలకరింపులు, ప్రభుత్వ పనితీరుపై ఎవరిని కదిపినా హర్షాతిరేకాలు.. మళ్లీ జగనన్నే సీఎం కావాలన్నది తమ ఆకాంక్ష అని ప్రజా మద్దతు పుస్తకంలో అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు నమోదు చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ఇంటి తలుపు, మొబైల్ ఫోన్‌కు వైఎస్ జగన్ ఫొటోతో కూడిన

మిగతా 11వ పేజీలో ▶

అవినీతి, కుటుంబ పాలన!



వందేభారత్ రైలును ప్రారంభిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

దానికి విముక్తి కల్పిస్తాం.. కేసీఆర్ కుటుంబంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరోక్ష విమర్శలు

- అవినీతిపై పోరాటానికి తెలంగాణ ప్రజలు సహకరించాలి, ఆశీర్వదించాలి
- తిరుపతి వందేభారత్ రైలుకు జెండాఊపి ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: అవినీతి, కుటుంబ పాలన రెండూ వేర్వేరు కాదని, బంధుప్రీతి ఉన్నప్పుడు అవినీతి వృద్ధి చెందడం మొదలవుతుందని.. దీని నుంచి విముక్తి కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కుటుంబ, వంశవాద పార్టీలు అన్నింటినీ తమ నియంత్రణలోనే ఉంచుకుని, నడిపించాలని అనుకుంటున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేక కేంద్ర ప్రాజెక్టుల పనుల్లో జాప్యం జరుగుతోందని.. దీనితో తెలంగాణ ప్రజలే నష్టపోతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనకు శనివారం వచ్చిన ప్రధాని మోదీ.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్ – తిరుపతి వందే భారత్ రైలును జెండాఊపి ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో

మిగతా 10వ పేజీలో ▶

వాతావరణ సమాచారం ఇక నిరంతరం



విశాఖలోని డాప్లర్ రాడార్ కేంద్రం

- విశాఖ, మచిలీపట్నం డాప్లర్ రాడార్ కేంద్రాల ఆధునీకరణ
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన యంత్ర పరికరాలు అమరిక
- దీంతో ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని తెలుసుకునే వీలు

- వివరాలు 3లో

39 మంది ఐపీఎస్‌ల బదిలీ

- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీజీగా రవిశంకర్ అయ్యనార్
- శాంతిభద్రతల ఏడీజీగా శంకబ్రత బాగ్చి
- విశాఖ సీపీగా త్రివిక్రమ్ వర్మ
- గుంటూరు రేంజ్‌కి పాలరాజు, ఏలూరు రేంజ్‌కి అశోక్ కుమార్, అనంతపురం రేంజ్‌కి అమ్మిరెడ్డి బదిలీ
- పలు జిల్లాల ఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



- వివరాలు 2లో

14 నుంచి 'వలంటీర్లకు వందనం

- కొవ్వూరులో లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్
- సత్కారాలకు 2.33 లక్షల మంది వలంటీర్లు ఎంపిక.. పనితీరు ఆధారంగా మూడు కేటగిరీలలో అవార్డులు
- 'సేవా వజ్ర' అవార్డుకు ఎంపికైన 875 మందికి రూ.30 వేల చొప్పున పురస్కారం
- 4,220 మంది 'సేవారత్న పురస్కార' గ్రహీతలకు రూ.20 వేలు
- మరో 2,28,624 మందికి సేవామిత్ర అవార్డుతో రూ.10 వేల నగదు
- ఎమ్మెల్యేలచే వలంటీర్లను సత్కరించేలా నెల రోజుల కార్యక్రమాలు

- వివరాలు 14లో

ఇదండీ సంగతి




... అలానే అర్థం చేసుకోవాలేమో సార్!

స్వచ్ఛ అఖండ గోదావరి

రాయనపేట నుంచి రాజమహేంద్రవరం వరకు నదీ జలాలు స్వచ్ఛం

- కాలుష్య నదీ ప్రాంతాల నుంచి గతేడాది గోదావరిని తొలగించిన సీపీసీబీ
- గతంలో గోదావరిలోకి యథేచ్ఛగా వ్యర్థ జలాలు.. 2018లో నదిని కాలుష్య కాసారంగా ప్రకటించిన సీపీసీబీ
- వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అఖండ గోదావరి పరిరక్షణకు చర్యలు
- ఎస్టీపీల నిర్మాణం.. మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి
- దాంతో స్వచ్ఛంగా మారిన జలాలు



సాక్షి, అమరావతి: ఒకప్పుడు కాలుష్యకాసారమైన అఖండ గోదావరి నది ఇప్పుడు స్వచ్ఛమైన జలాలతో కళకళలాడుతోంది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత గోదావరి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చర్యలతో ఇప్పుడు గోదావరి నీటిని నేరుగా తాగవచ్చని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) తెలిపింది. రాయనపేట నుంచి రాజమహేంద్రవరం వరకు అఖండ గోదావరి జలాలు స్వచ్ఛమైనవని సీపీసీబీ కూడా తేల్చింది. సీపీసీబీ గతేడాది నవంబర్‌లో గోదావరి జలాలపై అధ్యయనం చేసింది. జలాలు కాలుష్య రహితంగా మారినట్లు వెల్లడించింది. కాలుష్య కాసారాల జాబితా నుంచి అఖండ గోదావరిని తొలగించింది. మహారాష్ట్రలో నాసిక్ జిల్లాలోని పశ్చిమ కనుమల్లో సముద్రానికి 1,067 మీటర్ల ఎత్తున మొదలైన గోదావరి మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా 1,465 కి.మీ.ల దూరం ప్రవహించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇందులో తెలంగాణలో భద్రాచలం మండలం రాయనపేట నుంచి ఆంధ్రప్రదేశ్‌లో రాజమహేంద్రవరం వరకూ ఉన్న గోదావరి నిత్యం ప్రవాహంతో నిండుగా కన్పించడం వల్ల అఖండ గోదావరి అని పిలుస్తారు. రాయనపేట నుంచి రాజమహేంద్రవరం వరకు నదీ పరిసర ప్రాంతాల్లోని గ్రామాలు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మురుగు నీటిని, వ్యర్థాలను యథేచ్ఛగా నదిలోకి వదిలేసేవి. పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండానే నదిలో కలిపేవారు. దాంతో గోదావరి జలాలు కలుషితమయ్యాయి. సీపీసీబీ 2018లో నిర్వహించిన అధ్యయనంలో అఖండ గోదావరి జలాల్లో పీహెచ్ 6.5 నుంచి 8.5, డీవో (డిజాల్వ్‌డ్ ఆక్సిజన్) లీటర్‌కు 5 మిల్లీ గ్రాములు, కోలీఫామ్ వంద మిల్లీలీటర్లకు 1742, నీటిలో కరిగిన ఘన పదార్థాలు మోతాదుకు మించి ఉన్నట్లు తేలింది. దాంతో అఖండ గోదావరిని కాలుష్య కాసారాల జాబితాలో ఐదో విభాగంలో చేర్చింది. ఆ విభాగం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

నేడు స్వచ్ఛతకు చిరునామా

వైఎస్ జగన్ సీఎం అయ్యాక గోదావరి పరిరక్షణకు ప్రణాళిక రచించారు. నదీ తీర ప్రాంతంలోని గ్రామాలు, రాజమహేంద్రవరంలో మురుగు నీటిని, పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేశాకే నదిలో కలపాలని ఆదేశించారు. దాంతో నదీ తీర ప్రాంతాల్లో వ్యర్థ జలాలను శుద్ధి చేశాకే కలిపేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాజమహేంద్రవరంలో రోజుకు 80.6 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా రెండు చోట్ల భారీ ఎస్టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు)లను నిర్మించారు. వాటి ద్వారా రాజమహేంద్రవరం నగరం మురుగునీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదులుతున్నారు. పరిశ్రమల వ్యర్థాలను కూడా ఎస్టీపీలలో శుద్ధి చేశాకే వదులుతున్నారు. దాంతో అఖండ గోదావరి జలాలు స్వచ్ఛంగా మారాయి. అఖండ గోదావరి పరిరక్షణకు సీఎం జగన్ తీసుకున్న చర్యలను పర్యావరణవేత్తలు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.

ఆడంబరాలొద్దు.. ఆదా ముద్దు

- వ్యక్తిగత ఆర్థిక పరిస్థితిపై 74 శాతం మంది ఆందోళన
- అనవసర ఖర్చులు తగ్గించుకుంటున్న 63 శాతం మంది
- ఎలక్ట్రానిక్స్, లగ్జరీ వస్తువుల కొనుగోళ్లపై వెనకడుగు
- ఆఫర్లు ఉన్నప్పుడే ఆన్‌లైన్ షాపింగ్
- విశాఖతో సహా దేశంలోని 12 నగరాల్లో అధ్యయనంలో వెల్లడి

2 లో

పెరిగిన వీసా దరఖాస్తు ఫీజులు..



టూరిస్ట్, స్టూడెంట్ వీసా దరఖాస్తుల ఫీజును 160 డాలర్ల నుంచి 185 డాలర్లకు పెంచుతున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

6 లో

19న భావనపాడు పోర్టుకు శంకుస్థాపన

హాజరుకానున్న సీఎం వైఎస్ జగన్

అరసవల్లి: శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట ప్రాంతంలో నిర్మించనున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి ఈ నెల 19న శంకుస్థాపన చేయనున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు. వారు శనివారం శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడారు. శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ పోర్టుతో జిల్లా స్వరూపం మారి వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు.

విజయవంతంగా క్రూమాడ్యూల్ ప్రొపల్షన్ హాట్ టెస్ట్



మహేంద్రగిరిలోని ఐపీఆర్‌ఎస్‌లో ఎల్110-జీ దశను ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న దృశ్యం

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి చేస్తున్న అనేక పరీక్షల్లో భాగంగా ఈ నెల 6న క్రూమాడ్యూల్ ప్రొపల్షన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శనివారం తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. క్రూమాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టం హార్డ్‌వేర్ 12 సంఖ్యలను కలిగి ఉంటుంది. వంద ఎన్ థ్రస్టులు, అనుబంధ ప్రవాహ నియంత్రణ భాగాలను 650 సెకన్లపాటు నామమాత్రపు రీఎంట్రీని ప్రదర్శించేందుకు క్రూమాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టం హాట్ టెస్ట్‌ను తమిళనాడు మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో వివరించింది.

ఎల్110-జీ వికాస్ ఇంజన్ పరీక్ష కూడా విజయవంతం

గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి ఎల్-110 దశ రూపకల్పనలో భాగంగా ఎల్110-జీ వికాస్ ఇంజన్ దీర్ఘకాల హాట్‌టెస్ట్ కూడా ఈ నెల 6న మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. 240 సెకన్ల ప్రణాళికాబద్ధమైన అర్హత వ్యవధి కోసం ఈ ప్రయోగాత్మక పరీక్షను విజయవంతంగా నిర్వహించడం విశేషం.

39 మంది ఐపీఎస్‌ల బదిలీ

రాష్ట్రంలో 39 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేసింది. - సాక్షి, అమరావతి

ఐపీఎస్ అధికారి	ప్రస్తుత	కొత్త పోస్టింగ్
శంఖబ్రత బాగ్చీ	విజిలెన్స్, డైరెక్టర్ జనరల్ ఎన్‌ఫోర్స్‌మెంట్	శాంతిభద్రతల ఏడీజీ, పర్సనల్-అడ్మిన్ పూర్తి అదనపు బాధ్యతలు
రవిశంకర్ అయ్యనార్	శాంతిభద్రతల ఏడీజీ	విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ జనరల్
అతుల్‌సింగ్	పీఅండ్‌ఎల్ ఏడీజీ	స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్, ఏపీఎస్పీ ఏడీజీ అదనపు బాధ్యతలు
పి.వెంకటరామిరెడ్డి	ట్రైనింగ్స్ ఐజీ	ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీతో పాటు పీఅండ్‌ఎల్ ఏడీజీ అదనపు బాధ్యతలు
మనీష్‌కుమార్ సిన్హా	సెలవులో ఉన్నారు	సెలవు అనంతరం ప్రభుత్వానికి రిపోర్ట్ చేశాక పోస్టింగ్
సీహెచ్ శ్రీకాంత్	విశాఖ పోలీస్ కమిషనర్	సీఐడీ ఐజీ
సీఎం త్రివిక్రమ్ వర్మ	గుంటూరు రేంజ్ ఐజీ	విశాఖ పోలీస్ కమిషనర్
జి.పాలరాజు	ఏలూరు రేంజ్ ఐజీ	గుంటూరు రేంజ్ ఐజీ
జీవీజీ అశోక్‌కుమార్	ఏసీబీ అడిషనల్ డైరెక్టర్	ఏలూరు రేంజ్ డీఐజీ
ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి	శాంతిభద్రతల ఏఐజీ	అనంతపురం రేంజ్ డీఐజీ
ఎం.రవిప్రకాశ్	అనంతపురం డీఐజీ	ఎస్ఈబీ డీఐజీ
బి.రాజకుమారి	దిశ డీఐజీ	ఏపీఎస్పీ డీఐజీ
సర్వశ్రేష్ఠ త్రిపాఠి	వీఆర్	అడ్మిన్ డీఐజీ (డీజీపీ ఆఫీస్)
కోయ ప్రవీణ్	16వ బెటాలియన్ కమాండెంట్	గ్రేహౌండ్స్ డీఐజీ
విక్రాంత్ పాటిల్	5వ బెటాలియన్ కమాండెంట్	పార్వతీపురం మన్యం ఎస్పీ
వాసన్ విద్యాసాగర్ నాయుడు	పార్వతీపురం మన్యం ఎస్పీ	విశాఖపట్నం శాంతిభద్రతల డీసీపీ
గరుడ సుమిత్ సునీల్	విశాఖపట్నం శాంతిభద్రతల డీసీపీ	ఎస్ఐబీ ఎస్పీ
తుహిన్ సిన్హా	పాడేరు ఏఎస్పీ	అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ
ఎస్.సతీష్‌కుమార్	అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ	కాకినాడ ఎస్పీ
ఎం.రవీంద్రనాథ్‌బాబు	కాకినాడ ఎస్పీ	డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలి
కేవీ మురళీకృష్ణ	వీఆర్	అనకాపల్లి ఎస్పీ
గౌతమిశాలి	అనకాపల్లి ఎస్పీ	విశాఖపట్నం 16 బెటాలియన్ కమాండెంట్
సీహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డి	డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ ఎస్పీ	తూర్పుగోదావరి ఎస్పీ
పి.శ్రీధర్	వీఆర్	డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ
మేరీ ప్రశాంతి	విజయవాడ డీసీపీ	ఏలూరు ఎస్పీ
రాహుల్‌దేవ్ శర్మ	ఏలూరు ఎస్పీ	విజయనగరం 5వ బెటాలియన్ కమాండెంట్
తిరుమలేశ్వర్‌రెడ్డి	వీఆర్	నెల్లూరు ఎస్పీ
సీహెచ్ విజయరావు	నెల్లూరు ఎస్పీ	కాకినాడ 3వ బెటాలియన్ కమాండెంట్
ఆర్.గంగాధర్‌రావు	ఏసీబీ ఎస్పీ	అన్నమయ్య ఎస్పీ
వి.హర్షవర్ధన్‌రాజు	అన్నమయ్య ఎస్పీ	సీఐడీ ఎస్పీ
కె.శ్రీనివాసరావు	వీఆర్	అనంతపురం ఎస్పీ
ఫక్కీరప్ప కాగినెల్లి	అనంతపురం ఎస్పీ	సీఐడీ ఎస్పీ
ఎస్‌వీ మాధవరెడ్డి	వీఆర్	సత్యసాయి ఎస్పీ
రాహుల్‌దేవ్ సింగ్	సత్యసాయి ఎస్పీ	విజయవాడ రైల్వే ఎస్పీ
జి.కృష్ణకాంత్	రంపచోడవరం ఏఎస్పీ	కర్నూలు ఎస్పీ
సిద్ధార్థ్ కౌశల్	కర్నూలు ఎస్పీ	ఆక్టోపస్ ఎస్పీ
అజిత్ వేజెండ్ల	14వ బెటాలియన్ కమాండెంట్	విజయవాడ డీసీపీ (జగ్గయ్యపేట)
పి.జగదీష్	చిత్తూరు ఏఎస్పీ	అనంతపురం 14 బెటాలియన్ కమాండెంట్
బిందుమాధవ్ గరికపాటి	నరసరావుపేట ఏఎస్పీ	గ్రేహౌండ్స్ ఎస్పీ

ఆడంబరాలొద్దు.. ఆదా ముద్దు

వ్యక్తిగత ఆర్థిక పరిస్థితిపై 74 శాతం మంది ఆందోళన

- అనవసర ఖర్చులు తగ్గించుకుంటున్న 63 శాతం మంది
- ఎలక్ట్రానిక్స్, లగ్జరీ వస్తువుల కొనుగోళ్లపై వెనకడుగు
- ఆఫర్లు ఉన్నప్పుడే ఆన్‌లైన్ షాపింగ్ అంటున్న 45 శాతం మంది
- 44 శాతం మంది చూపు నమ్మకమైన రిటైల్ షాపుల వైపే
- విశాఖతో సహా దేశంలోని 12 నగరాల్లో జరిపిన అధ్యయనంలో వెల్లడి



సాక్షి, అమరావతి: మారుతున్న కాలంతో పాటు మనుషుల పద్ధతులు మారుతుంటాయి. ఒకప్పుడు రూపాయి ఖర్చు చేయాలంటే కూడా లెక్కలేసుకునేవారు. అవసరమైన వాటికే ఖర్చు చేసేవారు. ఆ తరువాత కొన్ని పరిణామాల వల్ల.. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ కొలువుల్లో ఊహించని వేతనాలు, అందుబాటులోకి వచ్చిన ఈ-కామర్స్ ఆన్‌లైన్ సైట్ల కారణంగా అవసరం లేనివాటిని కూడా విచ్చలవిడిగా కొనడం మొదలైంది. కాలచక్రం గిర్రున తిరుగుతున్నట్టే మళ్లీ పాత రోజులొస్తున్నాయి. ఇలాంటి వృథా ఖర్చుల్ని తగ్గించుకోవడానికి ప్రజలు ప్రయత్నిస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్‌లను కట్టడి చేసుకుంటూ.. వీధిచివర దుకాణానికి వెళ్లి మరీ పచారీ సరుకులు, వస్తువులు కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు. అమెరికాకు చెందిన ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ (పీడబ్ల్యూసీ) అనే సంస్థ భారత్‌లో గ్లోబల్ కన్స్యూమర్ ఇన్‌సైట్స్ పల్స్-2023 పేరుతో జరిపిన సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. పెరుగుతున్న ధరలు, ఆన్‌లైన్ డెలివరీలో అవకతవకలు, ఆలస్యం వంటి కారణాలు కొనుగోలుదారుల ఆలోచనల్లో మార్పులు తీసుకొస్తున్నట్టు ఈ అధ్యయనంలో తేలింది. మన దేశంలో 74% మంది.. ప్రపంచవ్యాప్తంగా 50% మంది వినియోగదారులు జీవన వ్యయం, వ్యక్తిగత ఆర్థిక సమస్యల గురించి ఆందోళన చెందుతున్నారని ఈ అధ్యయనం వెల్లడించింది.

12 నగరాలు.. 25 ప్రాంతాలు

విశాఖపట్నంతోపాటు ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, కొచ్చి, కోల్‌కతా, నాగ్‌పూర్, జలంధర్, హైదరాబాద్, మీరట్ రాజ్‌కోట్ మెట్రో నగరాల్లోని 25 ప్రాంతాల్లో 9,180 మంది వినియోగదారుల నుంచి సర్వే సంస్థ పీడబ్ల్యూసీ అభిప్రాయాలను సేకరించింది. వీరిలో 57 శాతం మంది పురుషులు కాగా.. 43 శాతం మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా 63 శాతం మంది అనవసరమైన ఖర్చులను పూర్తిగా తగ్గించుకుంటున్నామని వెల్లడించారు. 75 శాతం మంది వినియోగదారులు తమ జీవితంలో ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి కారణంగా ఖర్చులను తగ్గించుకుంటున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, లగ్జరీ వస్తువులను కొనడం మానుకుంటున్నారు. లగ్జరీ, ప్రీమియం, డిజైనర్ ఉత్పత్తులు 38 శాతం, వర్చువల్ ఆన్‌లైన్ యాక్టివిటీస్ 32 శాతం, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ 32 శాతం, ఫ్యాషన్ ఉత్పత్తులు (దుస్తులు, పాదరక్షలు) 31శాతం కొనుగోళ్లు పడిపోయాయి. 38 శాతం మంది ఇతరులు కొంటున్నారు కాబట్టి తామూ కొనాలని అనవసర ఖర్చు చేస్తున్నారు. అయితే.. 54 శాతం మంది మాత్రం వస్తువుల్లో నాణ్యత చూస్తున్నారు.

ఆఫర్ ఉంటే చూద్దాంలే

కొంతకాలం క్రితం ప్రతి వస్తువునూ ఇంటి వద్దకే తీసుకువచ్చి ఇస్తామనే ప్రకటనలు ఎక్కువగా వచ్చేవి. కూరగాయలు, ఆహారం, కిరాణా సరుకులు, పాలు, దుస్తులు, గృహోపకరణాలు ఇలా ఆన్‌లైన్‌లో ఏది ఆర్డర్ పెట్టినా ఇంటి వద్దకే చేరేవి. కానీ.. కొంతకాలంగా ఈ డెలివరీకి కూడా చార్జీలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో ఈ-కామర్స్ నిర్వాహకులు తెలివిగా వ్యవహరిస్తున్నారు. నేరుగా డెలివరీ చార్జీలు తీసుకోకుండా కొంత మొత్తం నగదు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే డెలివరీ చార్జీలు ఉండవనే కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. లేదంటే ఆర్డర్ పెట్టిన సరుకు రావడానికి వారం పది రోజులు వేచి ఉండక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో వినియోగదారులు ఆన్‌లైన్ స్టోర్లకు బదులుగా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోళ్లు జరపడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే, 45 శాతం మంది మాత్రం ఈ-కామర్స్ సైట్లలో ప్రమోషన్, ప్రత్యేక రోజుల్లో ఆఫర్లు పెట్టినప్పుడు కొనుగోలు చేస్తున్నారు. 44 శాతం మంది నాణ్యత గల సరుకులను అందించే రిటైల్ మార్కెట్ల వైపు మళ్లుతున్నారు. 38 శాతం మంది బ్రాండెడ్ వస్తువులకు బదులు చవకైనవి కొనడానికి ఇష్టపడుతున్నారు. ఇందుకోసం బ్రాండెడ్ వస్తువుకు ప్రత్యామ్నాయంగా తక్కువ ధరలో లభించే అలాంటి వస్తువు కోసం వెబ్‌సైట్‌లను ఉపయోగిస్తున్నారు.

సొంత బ్రాండ్లకు డిమాండ్

డబ్బును పొదుపు చేయడం కోసం రిటైలర్ల వ్యక్తిగత బ్రాండ్‌లను 33 శాతం మంది కొనుగోలు చేస్తున్నారు. అంటే రిలయన్స్, డీ మార్ట్, మోర్, విశాల్ మార్ట్, క్రోమా, ఫ్లిప్‌కార్ట్ వంటి కొన్ని భారీ దుకాణాల్లో వారి బ్రాండ్ పేరుతోనే వస్తువులు, దుస్తులు, సరుకులు లభిస్తుంటాయి. ఇవి మిగతా వాటితో పోల్చితే కాస్త తక్కువకే దొరుకుతుంటాయి. అలాంటి వాటిని కొందరు కొంటున్నారు. మన దేశంలోని వినియోగదారులలో సగం మంది దుకాణంలో షాపింగ్ చేసేటప్పుడు ధరలు పెరిగిన విషయం తెలుసుకుని ఇబ్బందిగా భావిస్తున్నారు. దానికి తోడు భారీ దుకాణాల్లో రద్దీ, బిల్లింగ్ కోసం ఎక్కువ సేపు లైన్లలో నిలబడటం వంటి సమస్యలు 35 శాతం మందిని ఆ దుకాణాలకు దూరం చేస్తున్నాయి. ఇలాంటి రిటైల్ దుకాణాల్లో వచ్చే ఆరు నెలల్లో వినియోగదారులు తమ వ్యయాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నారు. చిత్రంగా 88 శాతం కంటే ఎక్కువ మంది స్థానికంగా ఉత్పత్తి చేసిన వాటిని కొనాలనుకుంటున్నారు. పర్యావరణ అనుకూల పదార్థాలతో తయారైన వస్తువులను 87 శాతం మంది ఇష్టపడుతున్నారు. మరోవైపు ఆన్‌లైన్ షాపింగ్‌లో వినియోగదారులు డేటా గోప్యత విషయంలో ఆందోళన చెందుతున్నారు. వాటి నుంచి వచ్చే ప్రమోషనల్ కాల్స్‌తో ఎక్కువగా విసిగిపోతున్నారు. ఫలితంగా, 41 శాతం మంది వ్యక్తిగత డేటాను అంటే ఫోన్ నెంబర్‌ను బిల్లింగ్ సమయంలో ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు.

అది రామోజీ అబద్ధాల సాగు

సాగు తగ్గలేదు.. రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లారు

- దిగుబడులపై ప్రభావం చూపని డ్రైస్పెల్స్
- నాలుగేళ్లుగా కరువు ఛాయలే లేవు
- పుష్కలంగా నీళ్లు, ఎరువులు, ప్రభుత్వ సహకారం
- 2021-22 ఖరీఫ్‌లో వరి హెక్టారుకు 4803 కిలోలు, రబీలో 6,601 కిలోల దిగుబడి
- 2022-23 ఖరీఫ్‌లో 5,195 కిలోలు, రబీలో 6,944 కిలోల దిగుబడి
- వ్యవసాయంలో 20.72 శాతం, అనుబంధ రంగాల్లో 13.18 శాతం వృద్ధి రేటు
- ఈ లెక్కలన్నీ కేంద్ర ఆర్థిక గణాంకాల శాఖ చెప్పినవే



సాగు తగ్గితే..
వృద్ధి పెరుగుతుందా?

సాక్షి, అమరావతి : నిత్యం ఏదో ఒక అంశాన్ని పట్టుకుని వైఎస్ జగన్ ప్రభుత్వంపై బురదచల్లుడు వంటకాన్ని వండి వార్చడమే పనిగా పెట్టుకున్న 'ఈనాడు' ప్రత్యక్షంగా అందరికీ కళ్లెదుటే కనిపిస్తున్న నిజాన్ని అబద్ధం చేసింది. సకాలంలో మంచి వర్షాలు.. సీజన్‌లో కళకళలాడుతున్న రిజర్వాయర్లు.. నిర్ణీత సమయానికి ముందే నీటి విడుదల.. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు.. ప్రతి దశలోనూ అన్నదాతకు తోడుగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం.. వెరసి రాష్ట్రంలో నాలుగేళ్లుగా వ్యవసాయం పండగైంది. ఈ విషయాన్ని ఏ ఊరికి వెళ్లి ఎవరిని అడిగినా నిస్సందేహంగా నిజమేనని చెబుతారు.. ఒక్క రామోజీ, చంద్రబాబులతో కూడిన దుష్ట చతుష్టయం తప్ప. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంటల మార్పిడి ఫలించడం మీకు తెలీదా రామోజీ? మెట్ట ప్రాంతాల్లో లాభదాయకం కాని వ్యవసాయ పంటలు సాగు చేసే రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లుతుండటం వాస్తవమో కాదో గ్రామీణ ప్రాంతాల్లోని మీ నెట్‌వర్క్‌నే అడిగి చూడండి. డ్రైస్పెల్స్ నమోదైనా ఆ ప్రభావం దిగుబడులపై చూపక పోవడం, నాలుగేళ్లలో ఒక్కటంటే ఒక్క కరువు మండలాన్ని నమోదు చేసే పరిస్థితి రాకపోవడం నిజం. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. హెక్టార్‌కు సగటు దిగుబడులు పెరిగాయి. వ్యవసాయ రంగంలోనే కాదు.. ఉద్యాన, పశుగణాభివృద్ధి, మత్స్య తదితర వ్యవసాయ అనుబంధ రంగాల్లో సైతం జాతీయ సగటు వృద్ధిరేటు కంటే గణనీయమైన వృద్ధి రేటు నమోదు చేసుకుంది. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాసుకునే లెక్కలు కావు. కేంద్ర ఆర్థిక, గణాంకాల శాఖ రూపొందించిన గణాంకాలని మీకు తెలియదా రామోజీ? ఇంతకూ మీరు చెప్పిన అంశాల్లో నిజానిజాలు ఏమిటో చూద్దాం.



ఆరోపణ: సాగు విస్తీర్ణం తగ్గింది

వాస్తవం : పంటల మార్పిడి కింద మెట్ట ప్రాంతాల్లో బోర్ల కింద సాగయ్యే పంటల స్థానే ఉద్యాన పంటలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఫలితంగా నాలుగేళ్లలో 5.52 లక్షల ఎకరాల్లో కొత్తగా ఉద్యాన పంటలు సాగులోకి వచ్చాయి. మెట్ట ప్రాంతాల్లో ఎక్కువగా సాగయ్యే వరి, పొగాకు, చెరకు, మొక్కజొన్న వంటి పంటల స్థానంలో ఉద్యాన పంటలైన మామిడి, అరటితో పాటు డ్రాగన్ ఫ్రూట్, అవొకాడో, కాఫీ, అల్లం, పసుపు, అనాస, బొప్పాయి, కమల, జామ వంటి పంటలు సాగు చేస్తున్నారు.

ఆరోపణ: పాడి వాతావరణాన్ని పట్టించుకోలేదు

వాస్తవం : రాష్ట్రంలో 2022 ఖరీఫ్ పంట కాలంలో జూన్-జూలైలో 172 మండలాల్లో బెట్ట వాతావరణం (డ్రై స్పెల్స్) కనిపించినప్పటికీ, ఆయా మండలాల్లో పంటల సాగు ఆలస్యమైందే తప్ప సాగు ఆగలేదు. మరో 101 మండలాల్లో ఆగస్టు, సెప్టెంబర్ మధ్య డ్రైస్పెల్స్ సంభవించాయి. ఆ సమయంలో పంటలు కీలక దశకు రాకపోవడంతో దిగుబడులపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక గణాంకాల శాఖ తన నివేదికలో తేల్చి చెప్పింది.

ఆరోపణ: దిగుబడులు ఎక్కువ చేసి చూపిస్తున్నారు

వాస్తవం : 2021-22లో వరి సగటున హెక్టార్‌కు ఖరీఫ్‌లో 4,800 కిలోలు, రబీలో 6,601 కిలోల దిగుబడులొస్తే, మూడో ముందస్తు అంచనా ప్రకారం 2022-23 ఖరీఫ్‌లో 5,195 కిలోలు, రబీలో 6,944 కిలోల దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. 2021-22లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 154 లక్షల టన్నులు రాగా, 2022-23లో 166.63 లక్షల టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2014-19 మధ్యలో సగటున 153.95 లక్షల టన్నులుగా నమోదైతే, 2019-23 మధ్య 165.40 లక్షల టన్నులుగా నమోదైంది. అంటే 11.45 లక్షల టన్నుల మేర పెరిగింది. ఉద్యాన పంటల విషయానికి వస్తే టీడీపీ హయాంలో 2018-19లో 17.40 లక్షల హెక్టార్లలో సాగవ్వగా, 305 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి. ప్రస్తుతం 18.03 లక్షల హెక్టార్లకు విస్తరించగా, 363.04 లక్షల టన్నుల దిగుబడులు నమోదయ్యాయి. ఫలితంగా హెక్టార్‌కు సగటు దిగుబడులు పెరిగాయి.

ఆరోపణ: సాగు తగ్గితే వృద్ధి రేటు ఎలా పెరుగుతుంది?

వాస్తవం : వృద్ధి రేటు పెరుగుదల, తగ్గుదల అనేది సాగు విస్తీర్ణం మీద మాత్రమే ఆధారపడి ఉండదు. ఇది వ్యవసాయ అనుబంధ రంగాలైన మత్స్య, పశుగణాభివృద్ధి, అటవీ, ఉద్యాన రంగాల పురోగతి మీద ఆధారపడి ఉంటుంది. పంటల సగటు దిగుబడి, విలువ ఆధారిత ఉత్పత్తుల పెరుగుదల వంటి కారణాలతో వృద్ధి రేటు పెరుగుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో 2022-23లో వృద్ధి రేటు 13.18 శాతం నమోదు కాగా, ఇది జాతీయ వృద్ధి రేటు కంటే 2 శాతం ఎక్కువ. వ్యవసాయ రంగంలో 20.72 శాతం, ఉద్యాన రంగంలో 12.58 శాతం, పశుగణాభివృద్ధి రంగంలో 7.32 శాతం, మత్స్య రంగంలో 19.41 శాతం వృద్ధి రేటు నమోదైంది. ఇవన్నీ కేంద్ర ఆర్థిక గణాంకాల శాఖ విడుదల చేసిన లెక్కలే. రాష్ట్రంలో ఎక్కడా పంట విరామం ప్రకటించే పరిస్థితులే లేవు. కోనసీమ, పశ్చిమగోదావరి, వైఎస్సార్, బాపట్ల జిల్లాల్లో గతం కంటే మిన్నగా పంటలు సాగయ్యాయి.

నమోదైన స్థూల విలువ (జీవీఏ- రూ.కోట్లలో)

రంగం	2019-20	2020-21	2021-22	2022-23
వ్యవసాయం	48,095	44,829	44,866	54,161
ఉద్యానం	80,817	94,034	1,09,728	1,23,533
లైవ్ స్టాక్	1,00,911	1,15,587	1,31,366	1,40,978
మత్స్య	72,378	79,926	93,146	1,11,223
అటవీ	8,300	9,165	9,347	9,747
వ్యవసాయ అనుబంధ రంగాలు	3,10,501	3,43,542	3,88,453	4,39,645

రూ.667 కోట్లతో 31 డ్యామ్‌ల పునరుద్ధరణ, అభివృద్ధి

- డ్రిప్ రెండు, మూడోదశల కింద పునరుద్ధరణకు ప్రభుత్వ ప్రణాళిక
- రెండోదశలో పది, మూడో దశలో 21 డ్యామ్‌ల అభివృద్ధి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 31 డ్యామ్‌లను డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ (డ్రిప్) రెండు, మూడోదశల కింద అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. రెండోదశలో పది, మూడోదశలో 21 డ్యామ్‌లను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రచించింది. ఈ పనులకు రూ.667 కోట్లు వ్యయం చేయనుంది. ఇందులో ప్రపంచబ్యాంకు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ)ల నుంచి తీసుకునే రుణం ద్వారా 70 శాతం అంటే రూ.466.90 కోట్లు కేంద్రం సమకూరుస్తుంది. మిగతా రూ.200.10 కోట్లు రాష్ట్ర వాటా. దేశంలో పాత డ్యామ్‌లకు మరమ్మతులు చేసి, అభివృద్ధి చేసే పనులను డ్రిప్ పథకం కింద 2012లో కేంద్రం చేపట్టింది. తొలిదశలో 2012 నుంచి 2021 మధ్య జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, కేరళ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 223 డ్యామ్‌లను రూ.2,567 కోట్లతో అభివృద్ధి చేసింది. డ్రిప్ పథకం కింద రెండు, మూడోదశలలో 19 రాష్ట్రాల్లోని 736 డ్యామ్‌లను రూ.10,211 కోట్లతో అభివృద్ధి చేసేందుకు కేంద్రం ప్రణాళిక రచించింది. ఈ పనులకు 2021 మార్చిలో శ్రీకారం చుట్టింది. 2031 లోగా 736 డ్యామ్‌లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో రాష్ట్రంలో 31 డ్యామ్‌లను రూ.667 కోట్లతో అభివృద్ధి చేయడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. డ్రిప్ పథకం కింద డ్యామ్ పటిష్టత, భద్రతను కేంద్ర, రాష్ట్ర అధికారులతో కూడిన నిపుణుల బృందం సమీక్షిస్తుంది. ఆ బృందం సూచనల మేరకు డ్యామ్‌లకు మరమ్మతులు చేసి, లీకేజీలకు అడ్డుకట్ట వేస్తారు. గేట్ల పనితీరును సమీక్షించి వాటికి మరమ్మతులు చేస్తారు లేదా కొత్త గేట్లు అమరుస్తారు. భారీ వరదలు వచ్చినా సమర్థంగా నియంత్రించేలా డ్యామ్‌లను అభివృద్ధి చేస్తారు.

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు



ప్రధాన కేంద్రాల్లో శనివారం నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు(డిగ్రీల్లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
రెంటచింతల	41.8	25.3
అనంతపురం	40.8	23.6
రాజమండ్రి	40.5	25.5
కర్నూలు	39.8	26.3
కడప	38.5	24.5
మార్కాపురం	38.0	22.0
విజయవాడ	38.0	24.0
ఏలూరు	37.0	25.0
విజయనగరం	37.0	25.0
శ్రీకాకుళం	36.0	25.0
విశాఖపట్నం	35.8	25.2
అనకాపల్లి	35.3	25.5
నెల్లూరు	34.9	26.6
తెలంగాణలో..		
ఆదిలాబాద్	33.3	20.7
రామగుండం	36.6	21.8
హైదరాబాద్	34.3	23.3

ఇందులో తప్పేంటి బాబూ?

- సర్వేలో వలంటీర్లు పాల్గొంటే తప్పేంటి?
- వారు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు
- ఎక్కడైనా అర్హులకు పథకాలు అందకపోతే తెలుస్తుంది
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తారు
- ఇదేం కొత్త కాదు: గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక సీఎస్ అజయ్ జైన్

సాక్షి, అమరావతి : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పని చేయడానికే 'వలంటీర్ల' వ్యవస్థ పుట్టుకొచ్చింది. ప్రభుత్వ పథకాలను మరింత సమర్థంగా ప్రజలకు చేరవేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి ప్రతిరూపమే ఈ వ్యవస్థ. దాన్ని వారు సమర్థంగా నెవరేరుస్తూ వస్తున్నారు కూడా!!. నెలవారీ పింఛన్ల నుంచి మొదలుపెడితే... వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నది వారే. పైపెచ్చు వారేమీ రెగ్యులర్ పేస్కేళ్లలో ఉండే ప్రభుత్వ ఉద్యోగుల్లాంటి వారు కారు. ఇది... గౌరవ వేతనంపై సేవలందిస్తున్న వ్యవస్థ. అసలు వీరిని నియమించిందే ప్రభుత్వానికి- ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా అయినపుడు వారు ప్రజల వద్దకు వెళ్లటం తప్పెలా అవుతుంది? ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? దీనిపై మీరెంత సంతృప్తిగా ఉన్నారు? వంటి అంశాలను తెలుసుకోవటానికి వారు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేలు, గృహ సారథులతో పాటు ప్రజల వద్దకు వెళితే తప్పేమయినా ఉందా? అసలెందుకు చంద్రబాబు నాయుడు ప్రతి అంశాన్నీ రాజకీయం చేస్తున్నారో తమకర్థం కావటం లేదని అటు ప్రభుత్వ యంత్రాంగం, వలంటీర్ల వ్యవస్థతో పాటు ఇటు బాబు తీరును నిశితంగా గమనిస్తున్న వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. నిజానికి చంద్రబాబు నాయుడి హయాంలో జన్మభూమి కమిటీల పేరిట పార్టీ కార్యకర్తలను నియమించి మొత్తం గ్రామాల్లోని వాతావరణాన్ని రాజకీయ పూరితం చేసేశారు. ఈ కమిటీల్లో ఉన్నది తెలుగుదేశం నాయకులే కావటంతో... వారు ఏ పథకాలనైనా ఇతర అర్హతలన్నీ పక్కనబెట్టి టీడీపీ వారికే ఇచ్చేవారు. టీడీపీ సానుభూతిపరులు కాని వారికి అప్పటిదాకా ఉన్న పథకాలను కూడా నిలిపేసి దారుణమైన పరిస్థితులు సృష్టించారు. ఇలాంటి పరిస్థితులు ఉండకూడదని, అర్హులైన వారికి పార్టీలకతీతంగా పథకాలు అందాలనే ఉద్దేశంతో... వలంటీర్ల వ్యవస్థకు రూపకల్పన చేశారు ముఖ్యమంత్రి జగన్. ప్రభుత్వ పథకాలను సమర్థంగా ప్రజలకు చేరవేస్తున్న వీరు... ఆ క్రమంలో సహజంగానే ఆయా పథకాల ప్రచార కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, గృహసారథులతో మమేకమై పాల్గొంటున్నారు. దీన్ని కూడా చంద్రబాబు రాజకీయం చేయటమెందుకో... అసలు వలంటీర్లంటే అంత వణుకెందుకో ఎవ్వరికీ అర్థం కాదు.

ప్రజలకు మరింత మేలు..



ప్రజలకు పథకాలు అందాయా లేదా అనే విషయంపై గ్రామ, వార్డు వలంటీర్లు సర్వే చేయడాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే ఆ వివరాలను వారు నమోదు చేస్తారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే, అలాంటి వారికి ఏడాదిలో రెండుసార్లు.. జూన్, డిసెంబర్ నెలల్లో ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించడం, సర్వే చేయడం ఇది కొత్త కాదు. రెండేళ్లుగా ప్రతి నెల చివరి శుక్ర, శనివారాల్లో సిటిజన్ ఔట్ రీచ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో సర్వే చేస్తే ఎక్కడైనా తప్పులుంటే తెలుస్తాయి. ప్రజలకు మరింత మేలు జరుగుతుంది. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ప్రజాప్రతినిధులతో పాటు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొంటున్నారు. అలాగే ఇప్పుడు ఈ సర్వేలో కూడా పాల్గొంటున్నారు.

– అజయ్ జైన్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

క్లుప్తంగా...

పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన న్యాయవాదులు


పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలిస్తున్న ఢిల్లీ న్యాయవాదులు

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఢిల్లీకి చెందిన ఇద్దరు సీనియర్ న్యాయవాదులు శనివారం పరిశీలించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాదులు జయదీప్ గుప్తా, జి.ఉమాపతి ఇక్కడికి వచ్చి జలవనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డితో కలిసి ప్రాజెక్టు పనులను పరిశీలించారు. వ్యూ పాయింట్, స్పిల్‌వే, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, పవర్ ప్రాజెక్టు, గ్యాప్ 1, 2, 3 పనులను న్యాయవాదులు పరిశీలించగా, సీఈ సుధాకర్ బాబు, ఎస్ఈ నరసింహామూర్తి వారికి పనుల వివరాలను తెలియజేశారు. అనంతరం ప్రాజెక్టు ప్రాంతంలోని సమావేశపు హాలులో జలవనరుల శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి వచ్చిన న్యాయవాదులు ఆదివారం జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబును విజయవాడలో కలవనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాలి

వీసీకే పార్టీ మహాసభలో తిరుమావళవన్


సమావేశంలో మాట్లాడుతున్న తిరుమావళవన్

మదనపల్లె: బీజేపీ ఎనిమిదేళ్ల పరిపాలనలో లౌకిక, ప్రజాస్వామ్య వాదాలకు ప్రమాదం ఏర్పడిందని తమిళనాడుకు చెందిన విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తిరుమావళవన్ వ్యాఖ్యానించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శనివారం వీసీకే పార్టీ ఏపీ శాఖ ప్రథమ మహాసభ సందర్భంగా శనివారం రాజ్యాంగ రక్షణ రణభేరి సమావేశాన్ని నిర్వహించారు. తిరుమావళవన్ మాట్లాడుతూ.. బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు వీసీకేతో కలిసి పోరాటాలకు మద్దతు తెలపడం శుభపరిణామమన్నారు. తమ కలయిక ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకేనన్నారు. వీసీకే ఏపీ ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గద్దర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కర్ణాటక అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్‌కుమార్, తెలుగు రాష్ట్రాల వీసీకే ఇన్‌చార్జ్ బాలసింగం, రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, తమిళనాడు వీసీకే ఎమ్మెల్యేలు రవికుమార్, సింథవై సెల్వన్, ఎస్ఎస్ బాలాజీ, మహ్మద్ షానవాజ్, బాబు, వీసీకే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, చదలవాడ సుచరిత, వై.హరిబాబు, మోహన్‌కుమార్‌ధర్మ, సీఎస్ఐ బిషప్.ఐజక్ వరప్రసాద్ పాల్గొన్నారు.

త్వరలో జయలలిత వస్తువుల వేలం

శివాజీనగర: తమిళనాడు దివంగత సీఎం జయలలితకు చెందిన కోట్లాది రూపాయల విలువ చేసే పట్టుచీరలు, బంగారం, వజ్రాభరణాలు, వేలాది జతల పాదరక్షలను త్వరలోనే వేలం వేసే అవకాశముంది. అక్రమాస్తుల కేసులో సీజ్ అయిన అనేక చరాస్తులను సుమారు 26 సంవత్సరాల నుంచి బెంగళూరు విధాన సౌధలో భద్రపరిచారు. ఈ కేసు విచారణను కర్ణాటకకు మార్చినప్పుడు ఆ సొత్తును సైతం ఇక్కడికే తెచ్చారు. 11 వేలకు పైగా పట్టు చీరలు, రూ.కోట్లు విలువచేసే ఆభరణాలు, 400కు పైగా పాదరక్షలు, 20 సోఫా సెట్లు, ఇంకా అనేక విలువైన వాచ్‌లు, వస్తువులను సౌధలోని ఒక ప్రత్యేక గదిలో ఉంచారు. జయలలిత మృతిచెందిన తరువాత వారసులు లేని కారణంగా ఈ వస్తువులను వేలం వేయనున్నారు. ఈ ప్రక్రియ ఆలస్యం కాగా.. కోర్టు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వేలం కోసం ఓ అధికారిని నియమించింది.

రైతులకు ఎంత రుణమాఫీ చేస్తారు?

- లోకేశ్‌ను ప్రశ్నోత్తరాలతో ముంచెత్తిన రైతులు
- సమాధానం చెప్పని లోకేశ్

శింగనమల/గార్లదిన్నె: టీడీపీ అధికారంలోకి వస్తే రుణమాఫీ ఎంత చేస్తారని ఆ పార్టీ నాయకుడు నారా లోకేశ్‌ను పలువురు రైతులు ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో భాగంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం జంబులదిన్నె కొట్టాల వద్ద రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అక్కడకు టీడీపీ శ్రేణులు రైతులను బతిమాలి తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు 'మీ పార్టీ అధికారంలోకి వస్తే రుణమాఫీ ఎంత చేస్తారు' అని రాసి అక్కడ ఉంచిన ప్రశ్నోత్తరాల బాక్స్‌లో వేయగా.. వాటి గురించి లోకేశ్ సమాధానం చెప్పలేదు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే వ్యవసాయానికి టెక్నాలజీని అనుసంధానిస్తామని, బటన్ నొక్కగానే వ్యవసాయ యంత్ర పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

నెల్లూరు, బాపట్ల జిల్లాల్లో చుక్కల భూములకు విముక్తి

గెజిట్ నోటిఫికేషన్లు జారీ

నెల్లూరు జిల్లాలో 41,041 ఎకరాలు, బాపట్లలో 5,776 ఎకరాలు.. లక్ష మంది రైతులకు మేలు

- మరికొన్ని భూములు సెక్షన్ 22ఎ(1)ఇ నుంచి మార్పు
- 15 జిల్లాల్లో 2.06 లక్షల ఎకరాలకు 'చుక్కల' నుంచి విముక్తి



సాక్షి, అమరావతి: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, బాపట్ల జిల్లాల్లో భారీ స్థాయిలో చుక్కల భూములకు ప్రభుత్వంవిముక్తి కల్పించింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే 41,041 ఎకరాల భూములను నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించింది. బాపట్ల జిల్లాలో 5,776 ఎకరాలను ఈ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ శనివారం వేర్వేరు గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేశారు. చుక్కల భూములకు విముక్తి కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమోటో వెరిఫికేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ సుమోటో వెరిఫికేషన్ నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీని ఆధారంగా ఆ జిల్లాలో 41,041 ఎకరాల చుక్కల భూములను 1908 రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ఎ(1)ఇ నుంచి తొలగించారు. ఇవి కాకుండా సెక్షన్ 22ఎ(1)ఇ లోనే ఉన్న 13,883 ఎకరాలను 22ఎ(1)ఎ లోకి, 14,133 ఎకరాలను 22ఎ(1)బి లోకి, 751 ఎకరాలను 22ఎ(1)సి లోకి, 62 ఎకరాలను 22ఎ(1) డి లోకి మార్చారు. కేవలం 10 సెంట్లను మాత్రమే 22ఎ(1)ఇ లో కొనసాగిస్తున్నారు. అలాగే, బాపట్ల జిల్లాలో 5,776 ఎకరాల చుక్కల భూములను 22ఎ(1)ఇ నుంచి తొలగించారు. ఇవి కాకుండా సెక్షన్ 22ఎ(1)ఇలోనే ఉన్న 1,080 ఎకరాలను 22ఎ(1)ఎ లోకి, 89 ఎకరాలను 22ఎ(1)బి లోకి, 858 ఎకరాలను 22ఎ(1)సి లోకి మార్చారు. 13,461 ఎకరాలను మాత్రం 22ఎ(1)ఇ లోనే ఉంచారు. ఇప్పటికే పలు జిల్లాల్లో చుక్కల భూములను నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగిస్తూ గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేయగా, తాజాగా ఈ రెండు జిల్లాలకు నోటిఫికేషన్లు ఇచ్చారు. ఎప్పుడూ లేని విధంగా 15 జిల్లాల్లో ఒకేసారి 2.06 లక్షల ఎకరాలను చుక్కల భూముల నుంచి తొలగించడం ద్వారా లక్ష మంది రైతులకు ప్రభుత్వం మేలు చేకూరుస్తోంది.

వాతావరణ సమాచారం ఇక నిరంతరం

సాక్షి, విశాఖపట్నం: కచ్చితమైన వాతావరణ అంచనాల్లో భారత వాతావరణ విభాగానికి (ఐఎండీకి) ప్రపంచ దేశాల్లో పేరుంది. ఇప్పుడు తాజాగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఐఎండీ మరింత ముందుకెళ్తోంది. వాతావరణ సమాచారాన్ని విస్తృతం చేయడంపైనా దృష్టిసారిస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా రాడార్ వ్యవస్థను బలోపేతం చేస్తోంది. ప్రస్తుతమున్న రాడార్ కేంద్రాలను ఆధునీకరించడంతోపాటు కొత్త రాడార్ కేంద్రాలను కూడా ఏర్పాటుచేస్తోంది. తూర్పు తీర ప్రాంతంలో అత్యాధిక సామర్థ్యం కలిగిన ఎస్–బ్యాండ్ డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాలు విశాఖపట్నం, మచిలీపట్నం, చెన్నై, కోల్‌కతాల్లో ఉన్నాయి. వీటి పరిధి 500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంటుంది. ఆయా కేంద్రాల పరిధిలో అల్పపీడనాలు, వాయుగుండాలు, తుపాన్ల స్థితిగతులు, వాటి తీవ్రత, ప్రభావం, గమనం, గాలుల తీవ్రత, వర్షపాతం వంటి వాటిని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ వేవ్స్ ద్వారా అంచనావేస్తూ ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని తెలియజేస్తాయి. వాయుగుండాలు, తుపానులు తీరానికి ఎంత దూరంలో ఉన్నాయో, ఎంత ఎత్తులో ఉన్నాయో, ఎక్కడ తీరాన్ని దాటుతాయో గుర్తిస్తాయి. అంతేకాదు.. రాడార్ కేంద్ర స్థానం నుంచి 18 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న మేఘాల తీరుతెన్నులనూ రికార్డు చేస్తాయి.


మచిలీపట్నంలోని డాప్లర్ రాడార్ స్టేషన్

స్వదేశీ పరిజ్ఞానంతోనే..

ఈ నేపథ్యంలో.. ఐఎండీ ఇప్పుడు కోల్‌కతా, చెన్నై సహా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, మచిలీపట్నం డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రస్తుతమున్న డాప్లర్ రాడార్ పరికరాలు, యంత్ర సామగ్రికి బదులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యంత్ర పరికరాలను అమర్చనున్నారు. ప్రస్తుతం నడుస్తున్న డాప్లర్ రాడార్ స్టేషన్లు విదేశీ టెక్నాలజీతో ఏర్పాటుచేసినవే. అయితే, ఆధునీకరణలో భాగంగా ఏర్పాటయ్యేవి మాత్రం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైనవే ఉండనున్నాయి. వీటిలో సింగిల్ యాంటెన్నాలకు బదులు డ్యూయెల్ పోలరైజ్డ్ యాంటెన్నాలు ఏర్పాటుచేస్తారని భావిస్తున్నారు. త్వరలో పాతవాటి స్థానంలో కొత్తవి అమర్చనున్నారు.

ఇవీ ప్రయోజనాలు..

ప్రస్తుతమున్న డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాలు ప్రతి గంటకూ వాతావరణ సమాచారాన్ని అందిస్తున్నాయి. ఆధునీకరణలో భాగంగా కొత్త యంత్ర పరికరాలను ఏర్పాటుచేస్తారు. వీటితో ఇకపై నిరంతరం రాడార్ కార్యకలాపాలు కొనసాగుతాయి. ఫలితంగా అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని తెలుసుకునే వీలుంటుంది. అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను బట్టి మరింత కచ్చితమైన సమాచారాన్ని తెలుసుకోవడానికి వినియోగించుకుంటారు.

రెండు దశాబ్దాల క్రితం నాటివి..

నిజానికి.. విశాఖపట్నం, మచిలీపట్నం డాప్లర్ వెదర్ రాడార్ కేంద్రాలు దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటయ్యాయి. ఇప్పుడు వాటిలో పని చేస్తున్న యంత్ర పరికరాలకు అప్పుడప్పుడు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు వాటి స్థానంలో కొత్తవి అమరిస్తే మరి కొన్నేళ్లపాటు అవాంతరాల్లేకుండా కచ్చితత్వంతో కూడిన వాతావరణ సమాచారం నిరంతరం అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు.



హోటల్‌ను ప్రింటేస్తూ..

మార్స్‌కు దారేస్తూ..

'స్పేస్'లో ఇళ్లకు రిహార్సల్‌గా భూమిపై త్రీడీ ప్రింటింగ్ హోటల్

–సాక్షి సెంట్రల్ డెస్క్

ఇల్లు కట్టాలంటే.. ఇటుకలు, సిమెంటు, ఇసుక ఇలా ఎన్నోకావాలి. మరి భవిష్యత్తులో చందమామపైకో, అంగారకుడిపైకో వెళ్లినప్పుడు అక్కడ ఇళ్లు కట్టుకోవాలంటే ఎలా? దీనికి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చెప్తున్న సమాధానం.. 'త్రీడీ ప్రింటింగ్' ఇళ్లు. కేవలం చెప్పడమే కాదు! చంద్రుడు, అంగారకుడిపై ఇళ్లు కట్టేందుకు ఓ ప్రైవేటు కంపెనీతో భాగస్వామ్య ఒప్పందమూ కుదుర్చుకుంది. ఆ కంపెనీ ఇందుకు రిహార్సల్‌గా.. భూమ్మీదే త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీతో విశాలమైన హోటల్‌ను కట్టేందుకు రెడీ అయింది. ఈ వివరాలేమిటో తెలుసుకుందామా?




భవిష్యత్తుకు బాటలు వేసేలా..

మున్ముందు చంద్రుడిపైకి, అంగారకుడిపైకి మనుషులను పంపేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో మనుషులు అక్కడ జీవించేందుకు వీలుగా.. అక్కడి మట్టితోనే ఇళ్లు కట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం త్రీడీ ప్రింటింగ్‌లో పేరెన్నికగన్న కంపెనీ 'ఐకాన్'తో భాగస్వామ్య ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ క్రమంలో ఐకాన్ సంస్థ తొలుత ప్రయోగాత్మకంగా భూమ్మీదే త్రీడీ ప్రింటింగ్‌తో ఇళ్లను నిర్మించి పరిశీలించాలని నిర్ణయించింది. అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని ఎడారిలో ఉన్న మర్ఫా పట్టణ శివార్లలో 60 ఎకరాల్లో త్రీడీ ప్రింటింగ్ భవనాలు, గదులు, ఇతర నిర్మాణాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసింది.

ఏమిటీ హోటల్ ప్రత్యేకతలు?

- ఈ హోటల్‌లో త్రీడీ విధానంలో ప్రింట్ చేసే కొన్ని భవనాలు, దూరం దూరంగా కొన్ని ఇళ్లు, ఒక స్విమ్మింగ్ పూల్, స్పా, ఆరుబయట సేద తీరేందుకు పలు ఏర్పాట్లు ఉంటాయి.
- దూరం దూరంగా నిర్మించే ఇళ్లకు 'సండే హోమ్స్'గా పేరుపెట్టారు. 2 నుంచి 4 బెడ్రూమ్‌లు, బాత్రూమ్‌లతో ఆ ఇళ్లు ఉంటాయి.
- గుండ్రటి నిర్మాణాలు, డోమ్‌లు, ఆర్చ్‌ల డిజైన్లతో ఇళ్లు, భవనాలు ఉంటాయి. గదుల్లో బెడ్‌లు, టేబుల్స్ వంటి కొంత ఫర్నిచర్‌ను కూడా త్రీడీ విధానంలోనే ప్రింట్ చేయనున్నారు.
- చుట్టూ ఉన్న ఎడారి వాతావరణంలో కలిసిపోయేలా ఈ నిర్మాణాలకు రంగులను నిర్దేశించారు.
- ఎడారిలో క్యాంపింగ్ సైట్‌గా ఉన్న ప్రాంతంలో ప్రింట్ చేస్తున్న ఈ హోటల్‌కు 'ఎల్ కాస్మికో'గా పేరు పెట్టారు. ఇలాంటి త్రీడీ ప్రింటెడ్ హోటల్ ప్రపంచంలో ఇదే మొదటిది కానుంది.
- ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ కంపెనీ 'బిగ్ (బ్జర్కే ఇంగెల్స్ గ్రూప్)' దీనికి డిజైన్లు రూపొందించగా.. ఐకాన్ సంస్థ త్రీడీ ప్రింటింగ్‌తో నిర్మాణాలు చేపట్టనుంది.





ఇక్కడ చేసి.. చూపించి..

"చంద్రుడు, మార్స్‌పై మొట్టమొదటి నివాసాలు కట్టేందుకు మా సంస్థ నాసాతో కలసి పనిచేస్తోంది. వాటికి రిహార్సల్‌గా అక్కడి ప్రాంతాలను పోలినట్టుగా భూమ్మీద ఉన్న ఎడారిలో త్రీడీ ప్రింటింగ్‌తో ఇళ్లను నిర్మించబోతున్నాం. కేవలం మట్టిని వాడి ఇళ్లను నిర్మించిన పురాతన మూలసూత్రాలను, ప్రస్తుత అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీని వినియోగించి.. అద్భుతమైన నిర్మాణాలను రూపొందించనున్నాం.."

- 'ఐకాన్' సహ వ్యవస్థాపకుడు జేసన్ బల్లార్డ్, హోటల్ యజమాని లిజ్ లాంబర్ట్

ఆక్వా రైతుల్లో ఆనందోత్సాహం



- 'ఈ–ఫిష్' ప్రకారం 4.65 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు
- నాన్ జోన్ పరిధిలో అర్హులకూ మేలు చేసేలా సీఎం ఆదేశాలు
- 3.27 లక్షల ఎకరాలకు విద్యుత్ సబ్సిడీ వర్తింపు
- రీ సర్వేతో 24 వేల నుంచి 46,496కి పెరిగిన కనెక్షన్లు
- డిస్కమ్‌లకు చేరిన జాబితాలు..

సాక్షి, అమరావతి: అర్హత ఉన్న ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ వర్తించేలా సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. సీఎం ఆదేశాలతో చేపట్టిన రీ సర్వేతో 10 ఎకరాల్లోపు రైతులందరికీ లబ్ధి చేకూరుతోంది.

తొలుత 1.90 లక్షల ఎకరాలకు..

'ఈ – ఫిష్' సర్వే ప్రకారం రాష్ట్రంలో 4,65,877.54 ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. ఇందులో 10 ఎకరాల్లోపు 3,37,750.19 ఎకరాలున్నాయి. ఆక్వాజోన్ పరిధిలో 2,56,524.92 ఎకరాలు ఉండగా, వాటిలో 10 ఎకరాల్లోపు 1,90,638.08 ఎకరాలున్నాయి. ఇక నాన్ ఆక్వా జోన్ పరిధిలో 2,09,352.61 ఎకరాలుండగా, 10 ఎకరాల్లోపు 1,47,102.11 ఎకరాలున్నాయి. ఆక్వా చెరువులకు మొత్తం 63,754 విద్యుత్ కనెక్షన్లు ఉండగా, జోన్ పరిధిలో పది ఎకరాల్లోపు ఉన్న 1,90,638.08 ఎకరాలకు 21,888 కనెక్షన్లు ఉన్నట్లు లెక్కతేల్చారు. ఆ మేరకు వారికి ఫిబ్రవరి 1వ తేదీ నుంచి యూనిట్ రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ వర్తింపచేశారు.

రీ సర్వేతో 3.27 లక్షల ఎకరాలకు వర్తింపు..

ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ పరిధిని గుర్తించి నోటిఫై చేయడంలో గత సర్కారు నిర్వాకాల వల్ల మెజార్టీ ఆక్వా రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. పది ఎకరాల లోపు అసైన్డ్, ప్రభుత్వ, దేవదాయ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు టైటిల్ సమస్య ప్రతిబంధకంగా మారడంతో ముఖ్యమంత్రి జగన్ రీ సర్వేకు ఆదేశించారు. తొలుత ఆక్వా జోన్ పరిధిలో అర్హత పొందిన విస్తీర్ణం 1,90,638.08 ఎకరాలు కాగా రీసర్వే తర్వాత 3,27,575.91 ఎకరాలకు పెరిగింది. అర్హత పొందిన విద్యుత్తు కనెక్షన్లు 21,888 నుంచి రీ సర్వేతో 46,445కి పెరిగాయి. రీ సర్వే అనంతరం మొత్తం సాగు విస్తీర్ణంలో 73 శాతం, విద్యుత్ కనెక్షన్లలో 75 శాతానికి పైగా అర్హత పొందాయి. అర్హత పొందిన విస్తీర్ణానికి సబ్సిడీ భారం తొలుత రూ.391.43 కోట్లుగా అంచనా వేయగా రీ సర్వేతో రూ.672.61 కోట్లకు పెరగనుందని అంచనా వేశారు. ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చిన పది ఎకరాల్లోపు సాగు దారులందరికీ విద్యుత్ సబ్సిడీ వర్తింప చేయనుండడంతో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

సీఎంకు రుణపడి ఉంటారు



అర్హత ఉన్న ప్రతీ ఎకరాను జోన్ పరిధిలోకి తెచ్చేలా సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంతో మెజార్టీ రైతులకు లబ్ధి చేకూరుతోంది. గత ప్రభుత్వ నిర్వాకంతో మెజార్టీ రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. దీన్ని సీఎం దృష్టికి తేవడంతో సానుకూలంగా స్పందించి రీ సర్వేకు ఆదేశించారు. దీంతో 10 ఎకరాల్లోపు సాగు చేస్తున్న వారంతా విద్యుత్ సబ్సిడీ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఏర్పడింది. వారంతా జీవితాంతం సీఎంకు రుణపడి ఉంటారు

– వడ్డి రఘురాం, అప్సడా వైస్ చైర్మన్

డిస్కమ్‌లకు జాబితాలు



సీఎం జగన్ ఆదేశాల మేరకు దాదాపు నెల రోజుల పాటు రీ సర్వే చేశాం. నాన్ ఆక్వా జోన్ పరిధిలో అర్హత ఉన్న పది ఎకరాల్లోపు వారిని గుర్తించి జోన్ పరిధిలోకి తీసుకొచ్చాం. జోన్ పరిధిలో అసైన్డ్, ప్రభుత్వ, దేవదాయ భూముల్లో సాగు చేస్తున్న వారికి లబ్ధి చేకూర్చేలా వెసులుబాటు కల్పించాం. దీంతో విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. అర్హత పొందిన విస్తీర్ణం, కనెక్షన్ల వివరాలతో కూడిన జాబితాలను డిస్కమ్‌లకు పంపించాం. ఏప్రిల్ 1వతేదీ నుంచి సబ్సిడీ వర్తింప చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

– కూనపరెడ్డి కన్నబాబు, కమిషనర్, మత్స్యశాఖ



దేవా! ఆకాశము కంటె అత్యున్నతుడవుగా నిన్ను కనుపరచుకొనుము.
నీ ప్రభావము సర్వభూమి మీద కనబడనిమ్ము.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.తదియ ఉ.9.20 వరకు, తదుపరి చవితి, **నక్షత్రం:** విశాఖ ప.1.51 వరకు, తదుపరి అనూరాధ, **వర్జ్యం:** సా.5.44 నుండి 7.20 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.32 నుండి 5.21 వరకు, **అమృతఘడియలు:** రా.3.10 నుండి 4.42 వరకు.

సూర్యోదయం : 5.52
సూర్యాస్తమయం : 6.10
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

ఏకే ఆంటోనీ (82), కాంగ్రెస్

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఏప్రిల్ 6 అజిత్ బర్త్ డే. ఈసారి అజిత్ బర్త్ డేని ఈశ్వర విలాసం వీధిలో ఇంటికి దగ్గరగా ఉన్న ఒక ఓల్డేజ్ హోమ్‌లో జరుపుకోవాలని అనుకున్నాం. భోజనాలకు ఆర్డర్ ఇచ్చాం. ఎలిజబెత్ ఆ ముందు రోజే తెప్పించి ఉంచిన పండ్లు, స్వీట్లు, ఒక పెద్ద కేకు, ఆ కేకుతో పాటు వచ్చిన కొన్ని అందమైన కొవ్వొత్తులు అన్నీ బర్త్‌డే సెలబ్రేషన్ కోసం సిద్ధంగా ఉన్నాయి.

ఏప్రిల్ 6 వచ్చింది. ఆర్డర్ ఇచ్చిన భోజనాలు తయారై వచ్చాయి. ఇంట్లో అందరం హోమ్‌కి వెళ్లేందుకు రెడీ అయ్యాం. ఆఖరి నిమిషంలో అనిల్ కనిపించలేదు!

"అన్నయ్యేడి అజిత్?" అన్నాను.

"అవును, అనిల్ ఎక్కడ?" అని ఎలిజబెత్.

వెంటనే అనిల్‌కి ఫోన్ చేసి, "నాట్ ఆన్సరింగ్ నాన్నా.." అన్నాడు అజిత్.

అనిల్ గానీ, అజిత్ గానీ ఇంట్లో చెప్పకుండా ఎక్కడికీ వెళ్లరు. మరి అనిల్ ఎక్కడికి వెళ్లినట్లు! నా ఫోన్‌లోంచి అనిల్‌కి కాల్ చేయబోయాను.

"నాన్నా! అడుగో అన్నయ్య.." అని పెద్దగా అరిచాడు అజిత్.. టీవీ వైపు చూస్తూ!



టీవీలో బ్రేకింగ్ న్యూస్! అనిల్ ఆంటోనీ బీజేపీలో చేరాడని!!

కుప్పకూలిపోయాన్నేను. వాడు పార్టీని వదలి వెళ్లినట్లు లేదు. తండ్రి మీద కోపంతో ఇల్లొదిలి వెళ్లినట్లుగా ఉంది.

"బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో అనిల్ ఆంటోనీ బీజేపీలో చేరడం శుభసూచకం.." అంటూ పీయూష్ గోయెల్, మురళీధరన్! వారి పక్కనే.. చిరునవ్వులు చిందిస్తూ.. అనిల్!

ఏప్రిల్ 6 అంటే ఇప్పటివరకు నాకు నా చిన్నకొడుకు అజిత్ పుట్టినరోజు మాత్రమే. ఇకనుంచీ ఎవరిదో ఒక పార్టీ ఆవిర్భవించిన రోజు అని కూడా జ్ఞప్తికి వస్తుందేమో!

ఆవేదనగా ఎలిజబెత్ వైపు చూశాను. "అనిల్ ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడు ఎలీజా..?" అన్నాను. ఆ ప్రశ్నకు సమాధానం నాకు టీవీలోంచి వినిపిస్తోంది.

"అంతా కలిసి ఒక కుటుంబం కోసం పని చేసే పార్టీలో ఉండటం కంటే, ఒక దేశం కోసం అంతా ఒక కుటుంబంలా పనిచేసే పార్టీలో చేరడం గౌరవం అనిపించింది. అందుకే బీజేపీలో చేరాను.." అంటున్నాడు అనిల్!!

ఆ రాత్రి నేను భోజనం చేయలేదు. అజిత్, ఎలిజబెత్‌లను కూడా 'భోజనం చేశారా?' అని అడగలేదు. హోమ్‌లోని వాళ్లకు భోజనం అందిందని తెలుసుకున్నాక, నేరుగా హాల్లోకి వెళ్లి.. ఒక్కడినే చీకట్లో కూర్చున్నాను.

'నీ కొడుకు అన్నమాటలు విన్నావా ఆంటోనీ? మీరంతా దేశం కోసం కాకుండా, మా కుటుంబం కోసం పని చేస్తున్నారట!'.. అంటూ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ వచ్చి నా చుట్టూ వలయంలా తిరుగుతూ నన్ను ప్రశ్నిస్తున్నట్లుగా ఉంది.

చప్పున లేచి గదిలో లైట్ వేయబోయి, సాధ్యం కాక ఆగిపోయాను.

ఎవరో వచ్చిన అలికిడైంది. అనిల్! ఢిల్లీ నుంచి వచ్చినట్లున్నాడు. వచ్చి, నా ముందర మోకాళ్లపై కూర్చున్నాడు. వాడి తల నిమిరాను.

"కుటుంబం అంటే నువ్వు, నేను, మమ్మీ, అజిత్ మాత్రమే కాదు అనిల్! నెహ్రూ, రాహుల్ కూడా! ఇన్ని తరాల కుటుంబాన్ని కాదనుకుని నువ్వు వెళ్లిపోయావ్!" అన్నాను.

"కానీ నాన్నా.. మిమ్మల్ని ఒక మాట అడిగేదా?" అన్నాడు. "ఊ.." అన్నాను.

"కుటుంబం అంటే అందరి పేర్లూ అందరికీ తెలిసుండాలి కదా నాన్నా? నెహ్రూ నుంచి రాహుల్ వరకు అందరి పేర్లూ మాకు తెలుసు. మరి మా పేర్లేమిటో రాహుల్‌కి తెలుసా? అనిల్, అజిత్ ఏకే ఆంటోనీ కొడుకులని తెలుసా? అనిల్ పెద్దవాడని, అజిత్ చిన్నవాడనీ తెలుసా?" అని అడిగాడు!

"ఒక ఫ్యామిలీలో ఉన్నప్పుడు తెలియకుండా ఎలా ఉంటుంది అనిల్?!" అన్నాను.

"ఫ్యామిలీలోంచి వెళ్లిపోయినప్పుడు తెలియడం కాదు నాన్నా.. ఫ్యామిలీలో ఉన్నప్పుడే తెలిసి ఉండాలి కదా.." అన్నాడు అనిల్!!

చూడు బాబూ... ఇవిగో ఇళ్లు

▶ మొదటి పేజీ తరువాయి

మీ 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలా అందరికీ నీడ కల్పిస్తే బాగుంటుందనే ఆలోచన కూడా రాలేదెందుకు? 30.25 లక్షల కుటుంబాలకు ఇళ్ల పట్టాలివ్వటమే కాక... అందులో 21.25 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాలకు అనుమతిచ్చి ఆరంభించటం చరిత్ర ఎరుగని వాస్తవం కాదా? స్థలాలిచ్చి రెండున్నరేళ్లు కూడా తిరక్కుండానే... ఈ నెలాఖరుకల్లా 5 లక్షల మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేస్తున్నారంటే... ఆ గృహ యజమానులంతా మీకెన్ని సెల్ఫీ ఛాలెంజ్‌లు విసరాలి? మీ 14 ఏళ్ల పాలనలో కట్టని ఇళ్లు ఈ రెండున్నరేళ్లలోనే పూర్తయ్యాయంటే... మీకు ఇంకా ఈ దౌర్భాగ్యపు రాజకీయాలు అవసరమా?

30.25 లక్షల మందికి ఇళ్ల స్థలాలు. వీటికోసం 17,005 వైఎస్సార్, జగనన్న కాలనీల రూపం ఏకంగా ఊళ్లే రూపుదిద్దుకుంటున్నాయి. ఒక్కో ప్లాటూ కనీసం రూ.2.50 లక్షలనుకున్నా ఏకంగా రూ.75 వేల కోట్లు. పైపెచ్చు ఇంటికి రూ.1.8 లక్షల సాయం. ఉచిత ఇసుక, సబ్సిడీ సిమెంటు, మెటీరియల్స్ రూపంలో మరో రూ.55వేలు అదనం. స్థలం కాకుండా ప్రతి ఇంటికోసం చేస్తున్న సాయం రూ.2.35 లక్షలు. అంటే రూ.70వేల కోట్లకు పైనే. ఇవికాక ఈ కాలనీల మౌలిక సదుపాయాల కోసం దశలవారీగా పెడుతున్న ఖర్చు ఏకంగా రూ.36వేల కోట్లు. మొత్తంగా ఈ గృహ యజ్ఞం కోసం చేస్తున్న ఖర్చు రూ.1.78 లక్షల కోట్లు. ఇంతటి బృహత్తర బాధ్యతను భుజానికెత్తుకోవాలంటే... అందరికీ నిలువ నీడ కల్పించాలన్న ఆశయం ఎంత బలంగా ఉండాలి? వాస్తవరూపం దాలుస్తున్న ఆ ఆశయ బలం ముందు మీ జిత్తులమారి రాజకీయాలు సరితూగుతాయనే అనుకుంటున్నారా?



విజయవాడ రూరల్ మండలంలో జక్కంపూడినే తీసుకుందాం. అక్కడ పూరి గుడిసెల్లో తల దాచుకుంటున్న గిరిజన కుటుంబాలు... వర్షం పడితే కొండ మీద నుంచి గుడిసెల్లోకి పారే వరద నీరు... దోమలు, కీటకాలు, తేళ్లు, పాముల సంచారంతో బిక్కు బిక్కుమంటూ గడిపే కుటుంబాలు... ఇవన్నీ చంద్రబాబు నాయుడి పాలనలో అక్కడి వారందరికీ అనుభవం. అసలు అలాంటి ప్రాంతమొకటి ఉన్నదని, అక్కడి గిరిజన కుటుంబాలు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నాయనే విషయమే నారా వారి దృష్టికి వచ్చి ఉండకపోవచ్చు. కానీ ఇప్పుడు అక్కడో ఊరు రూపుదిద్దుకుంటోంది. ఎందుకంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే... ఇళ్ల నిర్మాణానికి అనుగుణంగా ఆ ప్రాంతాన్ని చదును చేసి, వరద ముప్పు లేకుండా తీర్చిదిద్దింది. ఎన్నో ఏళ్లుగా అక్కడ ఉంటున్నవారికి స్థలాలు ఇవ్వడంతో పాటు ఒక్క రూపాయి కూడా భారం మోపకుండా ప్రభుత్వమే పూర్తిగా ఇళ్లను నిర్మించి ఇచ్చింది. తమ బతుకు చిత్రాన్ని ముఖ్యమంత్రి జగన్ మార్చేశారని చెబుతున్న రోజు కూలీ తలుపుల కవితలాంటి స్థానికుల భావోద్వేగం ముందు బాబు సెల్ఫీలు ఎన్ని సరితూగుతాయి?

షమీ కుటుంబంలో సంబరం

షేక్ షమీ భర్త రసూల్ కూలి పనులు చేస్తాడు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నివసిస్తున్న ఈ కుటుంబం ఇంటద్దె కోసం నెలకు రూ.3 వేలు చెల్లిస్తోంది. రసూల్ సంపాదన ఇంటద్దె, ముగ్గురు పిల్లల పోషణకు చాలక నానా అవస్థలూ తప్పడం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పసుమర్రు వద్ద వైఎస్సార్ జగనన్న కాలనీలో ఇంటి స్థలం మంజూరైంది. సొంతంగా ఇల్లు కట్టుకోవాలంటే రసూల్ కూలి పనులు మానాలి. అందుకని ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇచ్చే ఆప్షన్‌ను ఎంచుకున్నారు. ప్రస్తుతం స్లాబ్ దశ పూర్తయింది. త్వరలో ఆ కుటుంబం సొంతింట్లోకి మారనుంది. ఎలాంటి ప్రయాస లేకుండా తమకు స్థలం, ఇల్లు వచ్చిందని చెబుతున్న షమీ సంతోషం ముందు... చంద్రబాబు రాజకీయాలు ఎన్నయినా దిగదుడుపే కదా? లేఅవుట్‌కు వెళ్లి సొంతింటిని చూసుకున్నప్పుడు ఒక్కోసారి ఇదంతా కలేమో అనిపిస్తుందని భావోద్వేగంతో చెబుతుంది షమీ.

వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ

కర్నూలు జిల్లా నందవరం మండలం కొత్త కైరవాడి గ్రామానికి చెందిన కురువ సరోజమ్మ చాలా ఏళ్లుగా గుడిసెలోనే జీవిస్తోంది. వ్యవసాయ కూలీ పనులకు వెళ్లే సరోజమ్మ గతంలో చాలా సార్లు దరఖాస్తు చేసుకున్నా సొంతింటి కల నెరవేరలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఉచితంగా స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు అందించింది. ఇటీవలే సొంతింట్లోకి మారారు. 'అద్దె కట్టుకునే స్థోమత లేక చాలా ఏళ్లు గుడిసెలోనే ఉన్నాం. వర్షాలకు తడుస్తూ, చలికి వణుకుతూ ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపాం. భగవంతుడు మా మొర ఆలకించాడు. అందుకే సీఎం జగన్ ఇళ్ల పథకం ప్రవేశపెట్టారు. ఈరోజు దర్జాగా సొంతింట్లో ఉంటున్నాం' అంటున్న సరోజమ్మ ఆనందాన్ని మాటల్లో చెప్పడం సాధ్యం కాదేమో!!.

స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 'నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు' పథకం కింద ఏకంగా 30.25 లక్షల మంది పేద మహిళలకు 71,811.49 ఎకరాల్లో ఇళ్ల స్థలాల పంపిణీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవంతంగా పూర్తి చేశారు. అసలింతటి విలువైన స్థలాన్ని ప్రజలకు అందించటమే ఓ చరిత్ర. వేరెవరైనా అయితే అంతమందికి స్థలాలిచ్చామని ఘనంగా ప్రచారం చేసుకోవటంతో పాటు... అక్కడితో వదిలిపెట్టేసేవారు. కానీ వైఎస్ జగన్ ఓ అడుగు ముందుకేశారు. స్థలాలివ్వటంతో సరిపెట్టకుండా వెనువెంటనే దశలవారీగా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. ప్రస్తుతం 21.25 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. సొంతింటి ద్వారా ఒకో పేదింటి అక్క చెల్లెమ్మల చేతికి రూ.7.50 లక్షల నుంచి రూ.10 లక్షల విలువ చేసే స్థిరాస్తి అందుతోంది. తద్వారా రూ.2.5 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల మేర సంపద సృష్టి జరుగుతోంది.

ఇటు ఇళ్ల నిర్మాణం.. అటు సదుపాయాలు

రెండు దశల్లో 21.25 లక్షలకుపైగా (టిడ్కో ఇళ్లతో కలిపి) గృహ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిచ్చింది. 20.28 లక్షల ఇళ్ల నిర్మాణాలు (95 శాతం) వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే 3,37,631 గృహ నిర్మాణాలు పూర్తయి గృహ ప్రవేశాలు జరిగాయి. మరో 1.27 లక్షల ఇళ్లు పైకప్పు, ఆపై దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వీటి నిర్మాణం ఈ నెలాఖర్లోగా పూర్తయి... వారూ గృహ ప్రవేశాలకు సిద్ధమవుతున్నారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 28,377, విజయనగరంలో 27,895, శ్రీకాకుళంలో 23,611 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 2020 డిసెంబర్లో ఇళ్ల స్థలాలను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరుసటి ఏడాది నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. రెండున్నరేళ్ల వ్యవధిలో ఐదు లక్షల వరకూ ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతున్నాయి. ఒకవైపు ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతూనే మరోవైపు కనీస సదుపాయాల కల్పన పనులను ప్రభుత్వం కొనసాగిస్తోంది. నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లకు చకచకా కరెంట్, నీటి సరఫరా కనెక్షన్లను సమకూరుస్తోంది.

ప్రభుత్వమే నిర్మించి ఇస్తోంది

ప్రభుత్వం ఉచితంగా స్థలాన్ని అందించడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు, తక్కువ ధరలకు నిర్మాణ సామగ్రి సమకూరుస్తుండగా కొందరు నిరుపేద లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి సంకోచించారు. దీంతో వీరి కోసం ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇచ్చే ఆప్షన్–3ని ప్రవేశపెట్టారు. 3.27 లక్షల మంది లబ్ధిదారులు ఈ ఆప్షన్–3 ఎంచుకున్నారు. లబ్ధిదారులను గ్రూపులుగా చేసి, వారికి లాభాపేక్ష లేని నిర్మాణ సంస్థలను ఎంపిక చేసి అనుసంధానించడం ద్వారా ఆప్షన్–3 ఇళ్లను నిర్మిస్తున్నారు. 3.03 లక్షల ఇళ్లు పునాది, ఆపై దశలో నిర్మాణంలో ఉన్నాయి. 1,923 ఇళ్లు లింటెల్ లెవెల్, 12,252 ఇళ్లు స్లాబ్ దశలో నిర్మాణంలో ఉన్నాయి.

షీర్ వాల్ టెక్నాలజీతో చకచకా

నా భర్త హోల్‌సేల్ మెడికల్ షాపులో సేల్స్‌మెన్‌గా చేస్తారు. చాలా ఏళ్లుగా అద్దె ఇంట్లోనే ఉంటున్నాం. గతంలో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక వెంటనే స్థలం మంజూరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చారు. నా భర్త పనిచేసే చోట పెద్దగా సెలవులివ్వరు. నేను ఇంటి వద్ద చిన్న వ్యాపారం చేస్తుంటా. మాకున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరాం. షీర్‌వాల్ టెక్నాలజీ విధానంలో మా ఇంటిని నిర్మిస్తున్నారు. స్లాబ్ అయిపోయింది. వేగంగా ఇంటి నిర్మాణం పూర్తవుతోంది. ఈ జన్మకు సొంతిల్లు అనేది ఉంటుందో ఉండదోనని ఆవేదన చెందేవాళ్లం. ముఖ్యమంత్రి జగన్ మా కలను నెరవేర్చారు. నా బిడ్డ చదువు కోసం అమ్మ ఒడి కింద సాయం కూడా అందిస్తున్నారు. ఇంకా పలు రకాలుగా ప్రభుత్వం మాకు అండగా నిలుస్తోంది.

– జి.శోభారాణి, ఆప్షన్–3 లబ్ధిదారురాలు, అమలాపురం, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

వివక్ష లేకుండా మంజూరు

గత ఏడాది డిసెంబర్ 15న ప్రభుత్వం ఇచ్చిన సొంతింటికి మారాం. కరెంట్, నీటి కనెక్షన్.. ఇలా అన్ని వసతులనూ కల్పించారు. వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన నేను గత ప్రభుత్వంలో ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నా టీడీపీ సానుభూతిపరులకే ఇచ్చారు తప్ప రాజకీయాలతో సంబంధం లేని మాకెవ్వరికీ ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కులం, మతం, పార్టీలు చూడకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్థలం మంజూరు చేసింది. ఇంటిని కూడా నిర్మిస్తున్నారు.

– ఎం.హరిత, ఆరూరు ఎస్టీ కాలనీ, నింద్ర మండలం, చిత్తూరు జిల్లా

అంతా కలలా.. ఆర్నెల్లలోనే

నాకు 11 ఏళ్ల క్రితం పెళ్లయింది. అద్దె ఇంట్లో ఉండేవాళ్లం. వడ్రంగి పని చేసే నా భర్త సంపాదనతో కుటుంబ పోషణే భారంగా ఉండేది. గత ప్రభుత్వ హయాంలో తహశీల్దార్ ఆఫీస్ చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఇంటి స్థలం రాలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి దరఖాస్తు తీసుకున్నారు. కొద్ది రోజులకే స్థలం మంజూరైంది. ఆర్నెల్లలో సొంతిల్లు కట్టుకున్నాం. అంతా కలలా ఉంది. సొంతింట్లో ఉంటున్నామంటే నాకే నమ్మకం కలగటం లేదు.

– నాగేశ్వరమ్మ, శనివారపుపేట జగనన్నకాలనీ ఏలూరు

రూ.9 లక్షల విలువైన స్థలం ఇచ్చారు

మా గ్రామం జాతీయ రహదారి 26ని అనుకుని ఉండటంతో సెంట్ స్థలం రూ.8 లక్షల నుంచి రూ.9 లక్షలు పలుకుతోంది. అంత విలువైన స్థలాన్ని ప్రభుత్వం మాకు ఉచితంగా ఇచ్చింది. నిర్మాణం పూర్తవడంతో గత ఫిబ్రవరిలో గృహ ప్రవేశం చేసి సొంతింట్లో ఉంటున్నాం.

– బోడసింగి సీత, బోడసింగి పేట గ్రామం, బొండపల్లి మండలం, విజయనగరం జిల్లా

జగనన్న కాలనీల్లో శాశ్వత సదుపాయాల కల్పన వ్యయం రూ.కోట్లలో


నీటి సరఫరా	4,128
విద్యుత్, ఇంటర్నెట్	7,989
డ్రైనేజీ, సీవరేజ్	7,227
రోడ్లు, ఆర్చ్‌లు	10,251
పట్టణ ప్రాంత లేఅవుట్‌లలో వసతుల కల్పన	3,314

ఇళ్ల నిర్మాణ పురోగతి ఇలా


బేస్మెంట్ లెవెల్ లోపు	9,56,725
బేస్మెంట్ లెవెల్	3,44,512
రూఫ్ లెవెల్	78,366
రూఫ్ కాస్ట్	48,792
నిర్మాణం పూర్తయినవి	3,37,631

● ఈ నాలుగేళ్లలో..









అప్పుడు కాదు.. ఇప్పుడు లక్షల ఇళ్లు

టిడ్కో ఇళ్లపై చంద్రబాబు అడ్డగోలుగా దుష్ప్రచారం.. ఒక్క చోట సెల్ఫీ దిగి.. అన్నీ మేమే కట్టించామంటూ అబద్ధాలు

- అప్పట్లో కమీషన్లు దండుకోవడానికి భారీగా నిర్మాణ ఖర్చు
- ఒక్క చోటా ఒక్క రోడ్డు వేయని వైనం
- నీళ్లు లేవు.. విద్యుత్ లేదు.. ఏ సౌకర్యం కల్పించలేదు
- పైగా ఒక్కో లబ్ధిదారుడిపై చంద్రబాబు రూ.7.5 లక్షలు భారం
- వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ ద్వారా తగ్గింపు
- కేవలం రూ.1తో అక్కచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్
- నెల్లూరులో నాడు ఏడు చోట్లకు గాను ఒక్క చోటే అదీ అసంపూర్తిగా నిర్మాణం
- 2019 ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి లబ్ధి పొందే వ్యూహం
- మిగతా ఆరు చోట్ల పూర్తి స్థాయిలో ఇళ్లు నిర్మించిన ప్రస్తుత ప్రభుత్వం

రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఏ ఒక్క చోట చంద్రబాబు హయాంలో ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదు. విద్యుత్ సౌకర్యం కల్పించడం కోసం స్తంభాలు కూడా పాతలేదు. మంచి నీటి కుళాయిల ఊసే లేదు. చాలా వాటికి దారి కూడా సరిగా లేదు. సగం ఇళ్లకు పునాదులు కూడా వేయలేదు. అయినా అన్నీ పూర్తయిపోయాయని ఎలా చెబుతున్నారు? అలాంటి చోట మనుషులనే వారు ఎలా నివశిస్తారు చంద్రబాబూ? ఇవన్నీ విస్మరించి తగుదునమ్మా అంటూ.. ఇప్పుడు ఈ ప్రభుత్వం పూర్తి చేసిన ఇళ్ల వద్ద నిస్సిగ్గుగా సెల్ఫీ దిగడం మీకే చెల్లింది.

సాక్షి, అమరావతి: నిజాలు చెప్పాలన్నా, చూపించాలన్నా ఆధారాలు కావాలి.. అయితే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు మాత్రం అవేవీ అక్కర్లేదు. చీమ దూరేంత సందు ఉంటే చాలు.. అందులోంచి ఏనుగు వెళ్లిందని జనాన్ని నమ్మించడానికి ఏమాత్రం వెనుకాడరు. ఇందుకు టిడ్కో ఇళ్ల నిర్మాణమే ప్రత్యక్ష ఉదాహరణ. జనం ఏమనుకుంటారోనన్న ఆలోచన ఇసుమంతైనా లేకుండా కళ్లార్పకుండా అబద్ధం చెప్పేస్తుండటం ఆయనకే చెల్లింది. ప్రజలకు అన్ని విధాలా మంచి చేస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వంపై నిత్యం బురద చల్లుతూ రాగం తీస్తే.. దానికి ఎల్లో మీడియా తాళం వేస్తుంది. పట్టణ పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లపై తాజాగా సోషల్ మీడియా వేదికగా విష ప్రచారానికి తెరతీశారు. వాస్తవానికి అప్పట్లో కమీషన్లు దండుకోవడమే లక్ష్యంగా బాబు అడుగులు ముందుకు వేశారు. ఇందులో నిజానిజాలు ఇలా ఉన్నాయి.

బాబు ఆరోపణ

టిడ్కో ఇళ్లన్నీ మా హయాంలో కట్టినవే

వాస్తవం: టిడ్కో ఇళ్ల పేరుతో చంద్రబాబు హయాంలోని అప్పటి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3,13,832 ఇళ్ల నిర్మాణం తలపెట్టింది. 2019 మే నాటికి 1,22,888 ఇళ్లను పునాదుల్లో, మరో 38,416 యూనిట్లు సగం శాతం కంటే తక్కువ పనులు చేసి వదిలేసింది. చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి రూ.3,232 కోట్లు ఖరారు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ ద్వారా దానిని రూ.2,840 కోట్లకు తగ్గించింది. అంటే రూ.392 కోట్ల ప్రజాధనం ఆదా చేసింది. దీనికి తోడు 1,33,480 యూనిట్లను నూరు శాతం పూర్తి చేయడంతో పాటు ఇప్పటికే 48,416 ఇళ్లను లబ్ధిదారులకు అందజేసింది. మరో 40 వేల టిడ్కో ఇళ్లను రెండు నెలల్లో ఇచ్చేందుకు సిద్ధం చేస్తోంది.

బాబు ఆరోపణ

అంతటా అవినీతే

వాస్తవం: పట్టణ పేదలు 300 చ.అ. ఇల్లు పొందాలంటే చంద్రబాబు ప్రభుత్వం రూ.7.5 లక్షలు భారం మోపింది. అదీ 20 ఏళ్లపాటు వాయిదాలు కట్టేలా షరతు పెట్టింది. కానీ, వైఎస్ జగన్ ప్రభుత్వం అదే పేదలకు 1.43 లక్షల టిడ్కో ఇళ్లను రూ.1కే ఇస్తోంది. పైగా ఇళ్లను అక్క చెల్లెమ్మల పేరిట ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తోంది. 365 చదరపు అడుగుల్లో నిర్మించే 44,304 యూనిట్లకు, 430 చదరపు అడుగుల్లో నిర్మించే 74,312 యూనిట్లకు గత ప్రభుత్వం లబ్ధిదారుల వాటా కొంత మొత్తం చెల్లించాలని చెప్పింది. అయితే, ఆ వాటాను ప్రస్తుత ప్రభుత్వం 50 శాతానికి తగ్గించింది.

బాబు ఆరోపణ

నెల్లూరులో మేమే అన్ని ఇళ్లు నిర్మించాం

వాస్తవం: చంద్రబాబు హయాంలో నెల్లూరులో మొత్తం ఏడు ప్రాంతాల్లో టిడ్కో గృహాలను నిర్మించాలని భావించారు. అలిపురంలో 11,376 ఇళ్లు, అక్కచెరువుపాడులో 3,696, కల్లూరుపల్లిలో 2,496, కొండలపూడి ఫేజ్ –1, 2లో 2,496, వెంకటేశ్వరపురం ఫేజ్–1లో 4,800, వెంకటేశ్వరపురం ఫేజ్–2లో 3,024, ఇరుకులమ్మ టెంపుల్ ఫేజ్–2లో 48 ఇళ్లు నిర్మించాలని తలపెట్టారు. ఇందులో కేవలం వెంకటేశ్వరపురం ఫేజ్–1లో చేపట్టిన ఇళ్లలో కొన్ని మాత్రమే చంద్రబాబు హయాంలో నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. మిగిలిన ఆరు ప్రాంతాల్లోనూ పనులు పూర్తిగా వదిలేశారు. ఎన్నికలకు రెండు నెలల ముందు టీడీపీ 'షో'లో భాగంగా వెంకటేశ్వరపురం ఫేజ్–1 నివాస సముదాయాలను ప్రారంభించారు. వాటికి తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండానే హడావుడిగా ప్రారంభోత్సవం చేశారు. అందువల్లే ఒక్క కుటుంబం కూడా అక్కడ దిగలేదు. ఇప్పుడు వాటన్నింటినీ దాచిపెట్టి చంద్రబాబు సెల్ఫీతో రాజకీయం చేస్తున్నారు. ఒక్క చోట ఫొటో దిగి..ం 'మొత్తం నేనే కట్టేశా'నని చెప్పుకోవడం చూసి నెల్లూరు వాసులు ఇదేం రాజకీయం అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఏడు ప్రాంతాల్లోని టిడ్కో ఇళ్ల కోసం ప్రస్తుత ప్రభుత్వం రూ.628.5 కోట్లు ఖర్చు చేసింది. పైగా ఇక్కడ చంద్రబాబు ప్రభుత్వం చెల్లించని రూ.90 కోట్ల బకాయిలను కూడా ప్రస్తుత ప్రభుత్వమే చెల్లించింది.

దోనులో 2019కి ముందు..



దోనులో 2019 తరువాత..



విశాఖపట్నం అచ్చంనాయుడు లోవలో ఇళ్ల పరిస్థితి..



నాడు



నేడు

క్లుప్తంగా...

శ్రీపద్మావతి అమ్మవారి సేవలో ప్రముఖులు



ధ్వజ స్తంభానికి మొక్కుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం స్వాగతం పలికారు. అలాగే అమ్మవారిని యాంటీ టెర్రరిజం ఫ్రంట్ ఛైర్మన్ మణిందర్ సింగ్ బిట్టా దర్శించుకున్నారు. అనంతరం వీరికి వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీశైలంలో పోటెత్తిన భక్తులు

మూడు రోజుల పాటు ఆర్జిత అభిషేకాలు తాత్కాలికంగా నిలుపుదల



భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలైన్


శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం వచ్చిన భక్తులతో శ్రీశైలక్షేత్రంలోని పుర వీధులు, ఆలయ క్యూలైన్లు శనివారం కిక్కిరిశాయి. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలను మూడు రోజుల పాటు తాత్కాలికంగా రద్దు చేశారు. వేకువ జామునే పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలాచరించడానికి తరలి రావడంతో పాతాళగంగ స్నాన ఘట్టాలు కిటకిటలాడా యి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తదితర రాష్ట్రాల నుంచి భక్తులు శ్రీశైలం చేరుకున్నారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

శ్రీవారి దర్శనం కోసం 40 గంటలు



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం ఔటర్ రింగ్ రోడ్డు, శిలాతోరణం వరకు క్యూలు కిక్కిరిసిపోయాయి. వరుస సెలవులకు వారాంతపు రద్దీ తోడవడంతో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, తిరుమలలోని అన్నప్రసాద కౌంటర్లు, నారాయణగిరి ఉద్యానవనాలలో భక్తుల రద్దీనెలకొంది. రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఆహారం, పాలు, తాగు నీరు అందించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలోనే మధ్యాహ్నానికి దాదాపు 79 వేల మందికి పైగా అన్న ప్రసాదం అందించగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ క్యూలైన్లలో 80 వేల మందికి అన్నప్రసాదాలు (ఇందులో ఉప్మా, పొంగల్ ఉన్నాయి) పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 50 వేల మంది యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల అధిక రద్దీ కారణంగా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు, ఎస్ఎస్‌డీ టోకెన్లు, దివ్య దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమలకు రావాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. కాగా, తిరుమల శ్రీవారిని శుక్రవారం 71,782 మంది దర్శించుకున్నారు. హుండీలో రూ.3.28 కోట్లు వేశారు. శ్రీవారి దర్శనానికి 40 గంటల సమయం పడుతోంది.



ఏడాది తర్వాత దాపరికాలు బహిర్గతమవుతాయి. వారి అలవాట్లు బయటపడతాయి. ప్రేమికులు వాస్తవ ప్రపంచంలోకి వస్తారు. తమ పాత అలవాట్లు వెల్లడవుతాయి. దాంతో వారు ఇంతకు ముందు సహించిన విషయాలతో విభేదించడం ప్రారంభిస్తారు. ప్రేమలో ఉన్నప్పుడు వ్యక్తి ఎంత నిజాయితీగా ఉన్నారో తెలుసుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఒకటీ రెండు పుట్టిన రోజుల తర్వాత తన పట్ల ఉదారంగా లేరని గ్రహించి ప్రేమికులు బ్రేకప్‌లు చెప్పుకొంటున్నారు..

– డేవిడ్ మెక్‌క్యాండ్‌లెస్, సామాజిక శాస్త్రవేత్త

అంతా బిల్డప్.. అందుకే బ్రేకప్!

మొదటి ఏడాదిలోనే విడిపోతున్న 70 శాతం జంటలు	తొలినాళ్లలో ఎదుటి వారికి నచ్చేట్టుగా ప్రవర్తన	ఆ తర్వాత అసలు మనిషి బయటకు..

అమెరికా, యూరోప్‌లో మానసిక, సామాజిక శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడి

సాక్షి, అమరావతి: రోజ్– జాక్ ప్రేమించుకున్నారు. ఒకరికోసం ఒకరు అన్నట్టుగా ఉండేవారు. కాలేజీలో, బయట ఆ జంట గురించే చర్చ. ప్రేమికులంటే అలా ఉండాలని అందరూ చెప్పుకొనేవారు. ఏడాది గడిచింది. అదే జాక్–రోజ్.. జాక్ ఎదురుపడితే రోజ్ మొహం తిప్పుకొంటోంది. అతడూ తక్కువేం కాదు. ఆమెను చూడగానే గుడ్లురిమి చూస్తున్నాడు. ఒకరి కోసం ఒకరుగా ఉన్న జంట.. ఇప్పుడు ఉప్పు–నిప్పులా మారిపోయింది. ఎందుకిలా జరిగిందని అడిగితే 'నిజం తెలిసింది' అన్నది ఇద్దరి సమాధానం. యూఎస్, యూరప్ దేశాల్లోని ప్రేమ జంటల్లో 75 శాతం మొదటి సంవత్సరంలోనే విడిపోతున్నాయి. 20–25 శాతం మంది మాత్రం తమ ప్రేమను నాలుగైదేళ్ల పాటు కాపాడుకుంటున్నారు. పదేళ్ల పాటు కలిసున్న జంటలు చాలా అరుదు అని సామాజిక, మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎంతో గాఢంగా ప్రేమించుకున్నవారు ఒకటి లేదా రెండేళ్లలోనే ఎందుకు విడిపోతున్నారు? కారణాలేంటి? అన్న అంశాలపై స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సోషియాలజిస్ట్ మైఖేల్ రోసెన్‌ఫెల్డ్, మానసిక చికిత్స నిపుణుడు డాక్టర్ బార్టన్ గ్లాడ్‌స్మిత్‌లు వేర్వేరుగా సుదీర్ఘకాలం అధ్యయనం చేశారు. వీరు 2009 నుంచి 2022 వరకు దాదాపు 3000 జంటలపై చేసిన పరిశోధనల్లో విడిపోయేందుకు కీలకంగా మారిన అంశాలను గుర్తించారు.



5 నుంచి 10 శాతం జంటలే పెళ్లివరకూ..

ప్రేమపై భారతీయ యువతీ యువకుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు సోషల్ నెట్‌వర్క్ యాప్ 'బంబుల్' సర్వే చేపట్టింది. దీనిప్రకారం వయసు, విద్య, సామాజిక నేపథ్యం, సాంస్కృతిక వ్యత్యాసాలు, ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలకు యువత అధిక ప్రాధాన్యం ఇచ్చిందని వెల్లడించింది. వీటిని దాటుకుని ముందుకు సాగడం తమవల్ల కాదని 35 శాతం మంది యువకులు గర్ల్‌ఫ్రెండ్ అనే మాటకు దూరంగా ఉన్నారు. దాదాపు 50–55 శాతం మంది 'జస్ట్ ఫ్రెండ్స్'గానే ఉన్నామని వెల్లడించారు. ప్రేమించుకున్న జంటల్లో కేవలం 5 నుంచి 10 శాతం మాత్రమే పెళ్లి వరకూ వెళుతున్నట్టు వెల్లడైంది.

మొదట్లో భాగస్వామి కోరుకున్నట్టుగా..

ప్రేమలో పడినప్పుడు తమ వ్యక్తిత్వాన్ని ఉన్నది ఉన్నట్టుగా ఎవరూ చూపరు. తన భాగస్వామి ఏం చూడాలనుకుంటున్నారో దాన్ని మాత్రమే చూపిస్తారు. ఒక విధంగా ఇది 'నటన'తో కూడి ఉంటుందని మైఖేల్ పేర్కొన్నారు. 'ప్రేమ భావాలు మెదడులోని క్లిష్టమైన ఆలోచనలను నియంత్రిస్తాయి కాబట్టి.. మనం ఒక వ్యక్తితో సన్నిహితంగా ఉన్నప్పుడు వారి ప్రవర్తన లేదా వ్యక్తిత్వాన్ని లోతుగా అంచనా వేయాల్సిన అవసరం లేదన్నట్టుగా ప్రేమికుల మెదడు నిర్ణయిస్తుంది. అందువల్ల తొలినాళ్లల్లో ప్రేమికుల వ్యక్తిత్వం వాస్తవానికి భిన్నంగా ఉంటుందంటున్నారు. ఏడాది గడిచాక దాచిపెట్టిన వ్యక్తిత్వం బయటపడుతుంది.. ఆ సమయంలోనే విడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రేమికుల రోజు, వసంతకాలం, ఏప్రిల్ ఫూల్స్ డే, వేసవి సెలవులు, క్రిస్మస్, క్రిస్మస్ రోజుకు రెండు వారాల ముందు, సోమవారాల్లో బ్రేకప్‌లు తరచుగా జరుగుతున్నాయని మరో సామాజిక శాస్త్రవేత్త డేవిడ్ మెక్‌క్యాండ్‌లెస్ తేల్చారు.

దాచాలన్నా దాగవులే..

ప్రేమించిన తొలినాళ్లల్లో తమలో ఉన్న చెడు ప్రవర్తనలు దాచిపెట్టి ఎదుటి వారు కోరుకున్నట్టు ఉన్న వ్యక్తులు.. ఏడాది లోపే బయటపడిపోతున్నారట. పాత ప్రవర్తనలు ధూమపానం, మద్యపానం, పొగాకు నమలడం వంటివి ఎదుటి వారికి ఇబ్బందిగా మారడం.. వాటిని మానుకోమని చెప్పడంతో మొదలయ్యే ఘర్షణ బ్రేకప్‌కు దారితీస్తుందని గుర్తించారు. ముఖ్యంగా చెడు ప్రవర్తనతో పాటు, మోసం, అధిక కోపం, ఎదుటి వారికి అవసరంలో అండగా ఉండకపోవడం, చెడు సావాసాలు, భాగస్వామి పట్ల నిర్లక్ష్యం, అబద్ధాలు చెప్పడం, కష్టంలో ఉన్నప్పుడు, బయటకు వెళ్లినప్పుడు వదిలేసి పోవడం, ఏదైనా విషయాన్ని సరిగా చెప్పకపోవడం వంటివి జంటల మధ్య బీటలుగా మారుతున్నాయని తేల్చారు. వీటిలో ఏ ఒక్క లక్షణం ఉన్నా జంటల మధ్య మంట తప్పదని స్పష్టం చేశారు.

ముగిసిన ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట: వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట ఏకశిలా నగరిలో కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. తొమ్మిదో రోజు శనివారం రాత్రి రుత్వికులు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు పూజా సామగ్రిని సమర్పించారు. కంకణదారు రాజేష్ భట్టార్ ఆధ్వర్యంలో యాగశాలలో హోమాలు నిర్వహించారు. మహాపూర్ణాహుతి, కుంభజల ప్రోక్షణ జరిగాయి. ధ్వజ స్తంభంపై నుంచి గరుడ పతాకాన్ని కిందకు దించారు. కలశాలను కోదండ రామయ్యకు సమర్పించారు. తొలుత ఉదయం బ్రహ్మోత్సవాల ముగింపు దశలో కీలకమైన చక్రస్నానాన్ని కనుల పండువగా నిర్వహించారు. కాగా, ఆదివారం సాయంత్రం 6 నుంచి పుష్పయాగం జరగనుంది.



శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం చేస్తున్న పండితులు

ఉద్యోగాల పేరిట కానిస్టేబుల్ మోసం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట టోకరా • బాధితుల్లో ముగ్గురు కానిస్టేబుళ్లు

బొమ్మలసత్రం: దొంగలు, నేరగాళ్లను పట్టుకోవాల్సిన ఓ పోలీస్ కానిస్టేబుల్ మోసగాడి అవతారమెత్తాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ స్నేహితులు, బంధువులను బురిడీ కొట్టించి భారీ ఎత్తున నగదు తీసుకుని బురిడీ కొట్టించాడు. నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కుమ్మరి శివయ్య మోసాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటంతో ఉన్నతాధికారులు సైతం నివ్వెరపోతున్నారు. బాధితుల్లో ముగ్గురు కానిస్టేబుళ్లు కూడా ఉండటం విశేషం. అతడికి రూ.లక్షలు ముట్టజెప్పినా సాఫ్ట్‌వేర్ కొలువులు రాకపోవడంతో బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దాదాపు ఏడాదిగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట కానిస్టేబుల్ శివయ్య పలువుర్ని మోసగించి రూ.కోట్లు గుంజినట్టు తెలుస్తోంది.

సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుని..

మోసానికి పాల్పడిన కానిస్టేబుల్ శివయ్య తన కుటుంబ సభ్యుల్లో ఒకరికి గత ఏడాది రూ.1.40 కోట్ల ప్యాకేజీతో బెంగళూరులోని ఓ ప్రధాన కంపెనీలో ఉద్యోగం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నాడు. దీనిని నమ్మిన కొందరు నిరుద్యోగులు కానిస్టేబుల్ వద్దకు వెళ్లి తమ పిల్లలకు మంచి ప్యాకేజీతో ఉద్యోగం కావాలని అడిగారు. రూ.4 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పిన కానిస్టేబుల్ వసూళ్లకు పాల్పడినట్టు తెలుస్తోంది. నంద్యాల పట్టణంలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లు తమ పిల్లల భవిష్యత్ కోసం కానిస్టేబుల్ శివయ్యను ఆశ్రయించారు. వారినుంచి కూడా రూ.6 లక్షల వరకు వసూలు చేసిన కానిస్టేబుల్ ఉద్యోగం వస్తుందని నమ్మించాడు. ఎన్ని రోజులైనా కంపెనీ నుంచి కాల్ లెటర్ రాకపోవడంతో ముగ్గురు కానిస్టేబుళ్లు నిలదీశారు. విషయం బయటకు పొక్కుతుందని భావించిన కానిస్టేబుల్ వారికి మాత్రం విడతల వారీగా డబ్బు తిరిగి ఇచ్చినట్టు సమాచారం.



నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

ఫేక్ ఐడీ, వాట్సాప్ నంబర్లతో..

డబ్బులిచ్చిన నిరుద్యోగులకు ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ ఆఫర్ లెటర్లను ఫేక్ మెయిల్ ఐడీ, వాట్సాప్ నంబర్లతో పంపించేవాడు. వాటిలో పేర్కొన్న బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లోని చిరునామాలకు వెళ్లి చూస్తే అక్కడ కంపెనీలు కనిపించేవి కావు. కొందరు ధైర్యం చేసి కానిస్టేబుల్‌ను నిలదీస్తే వారికి ఎంతో కొంత ముట్టజెప్పి ఫిర్యాదు చేయకుండా ఆపినట్టు తెలుస్తోంది. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియడంతో కానిస్టేబుల్ శివయ్యను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్టు తెలిసింది. ఎంతమంది బాధితులు ఉన్నారు? ఎంత వసూలు చేశాడనే వివరాలు ఆరా తీస్తున్నారు. బాధితులను స్టేషన్‌కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో కొందరిని కానిస్టేబుల్ మోసం చేసినట్టు తెలిసింది. కానిస్టేబుల్‌ను పిలిచి విచారిస్తున్నాం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. – రఘువీర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ, నంద్యాల

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు 'ఎస్‌బీసీసీ'

- ప్రతి జిల్లాలోనూ సామాజిక, ప్రవర్తన మార్పు సమాచార కేంద్రం
- అన్ని రాష్ట్రాల కంటే ఏపీ ముందడుగు
- గతేడాది నీతి ఆయోగ్ ప్రశంసలు
- ఈ ఏడాది మూడు నెలల్లోనే 9,194 అవగాహన కార్యక్రమాలు

సాక్షి, అమరావతి: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన సామాజిక, ప్రవర్తన మార్పు సమాచార కేంద్రాలు (ఎస్‌బీసీసీ) మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి నెలాఖరు వరకు మూడు నెలల కాలంలో మొత్తం 9,194 అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన ఎస్‌బీసీసీలు సామాజిక చైతన్య వీచికలుగా కీలకపాత్ర పోషిస్తున్నాయి. కోవిడ్ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మానవాభివృద్ధి కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు సామాజిక సంస్థలు, సామాజిక పరిశోధకులు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించారు. ఈ క్రమంలో ఎస్‌బీసీసీలకు శ్రీకారం చుట్టారు. ఐక్యరాజ్యసమితికి చెందిన యూనిసెఫ్ సహకారంతో ఆ లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. లక్ష్యాల సాధనకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి జిల్లాలో సామాజిక, ప్రవర్తన మార్పు సమాచార కేంద్రం ఏర్పాటు చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఆధ్వర్యంలోని ఈ విభాగం కో–ఆర్డినేటర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఎస్‌బీసీసీలో జిల్లా వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, మహిళా అభివృద్ధి–శిశు సంక్షేమ, డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతోపాటు ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, ఎస్‌బీసీసీ జిల్లా కో ఆర్డినేటర్‌లు సభ్యులుగా ఉన్నారు. వీరు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రజలకు పలు కీలక అంశాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

నీతి ఆయోగ్ ప్రశంసలు..

దేశంలో తొలుత ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో ఎస్‌బీసీసీలను 2021లో ప్రారంభించారు. ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అంత పటిష్టంగా అమలు చేయలేకపోయినా మన రాష్ట్రంలో మాత్రం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేస్తూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ విషయమై నీతి ఆయోగ్ గతేడాది జూలై 13న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ నివేదిక కూడా పంపడం విశేషం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం నవరత్నాలతో మిళితం చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించింది. ఇందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ అద్భుతంగా దోహదం చేస్తోందని పేర్కొంది. 2030 నాటికి ఆకలి లేని సమాజం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, లింగ వివక్ష నిర్మూలన వంటి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది.

గత మూడు నెలల్లో ఎస్‌బీసీసీల అవగాహన కార్యక్రమాలు ఇలా..

నెల	రక్తహీనత	చేతుల శుభ్రత	బాల్య వివాహాల నిర్మూలన	కిశోర బాలికల గ్రూపుల ఏర్పాటు
జనవరి	1,376	1,318	1,311	1,148
ఫిబ్రవరి	776	719	745	529
మార్చి	1,019	951	979	686
మొత్తం	3,171	2,988	3,035	2,363

గ్రామీణ ఆవిష్కరణలే రక్ష

సాక్షి సాగుబడి, హైదరాబాద్: గ్రామీణ ఆవిష్కరణలే మానవ మనుగడకు రక్ష అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జి–20 చర్చాగోష్టుల్లో భాగంగా సివిల్ 20–లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ వర్కింగ్ గ్రూప్ 'గ్రామీణ ఆవిష్కరణలు–జీవన విధానం' అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థల సదస్సు శనివారం ముగిసింది.

కుడుముల ఆట.. తన్నుల సేవ

విభిన్నం.. విశిష్టం..
కర్నూలు జిల్లా చిన్నహోత్తూరు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

- భక్తులను ఆకట్టుకున్న ఆటలు
- ఆనందోత్సాహాల మధ్య వసంతోత్సవం

ఆస్పరి (కర్నూలు): ఒకరిపై ఒకరు కుడుములు విసురుకోవడం, బుక్కాను ఒకరిపై ఒకరు జిమ్ముకోవడం, తన్నించుకోవడానికి ఎగబడటం, నంది కోలు, వసంతోత్సవం.. ఇలా కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిన్నహోత్తూరు గ్రామంలో వెలసిన సిద్ధరామేశ్వరస్వామి ఉత్సవాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. శనివారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా కుడుముల ఆట, నంది కోలు, తన్నులసేవ, వసంతోత్సవాలను వైభవంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వరులను ఒక్కటి చేసేందుకు గ్రామస్తులు సంప్రదాయంగా ఆడే ఈ ఆటలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారు, అయ్యవారు తరపు ఇరు వర్గాలకు చెందిన పెద్దలు మహిళ వేషంలో ఉన్న వ్యక్తిని శాంతింపజేస్తూ.. అటు ఇటు తిప్పుతూ బుక్కాను ఒకరిపై ఒకరు జల్లుకున్నారు. ఆ తర్వాత ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు కుడుములు విసురుకున్నారు. ఆ తర్వాత పెళ్లి ఒప్పందం చేసుకున్నారు. అనంతరం పార్వతీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు. పెళ్లి సమయంలో అలిగిన పార్వతీ దేవిని శాంతింపజేయడానికి పరమేశ్వరునిపై కుడుములు వేసి అవమానించారని గ్రామ పెద్దలు చెబుతారు. అందుకే కుడుముల ఆట ఆడతారు. ఆ తర్వాత దేవాలయం దగ్గర వీరభద్రస్వామి అవతారంలో వున్న పూజారి కుమారస్వామి తలపై తట్ట పెట్టుకుని, త్రిశూలం చేతబూని కేకలు వేస్తూ భక్తులను తన్నుతూ తిరగడం ఆకట్టుకుంది. ఆయన తన్నుల కోసం భక్తులు ఎగబడ్డారు. ఆయనతో తన్నులు తింటే కోరిన కోర్కెలు వీరభద్రస్వామి తీరుస్తాడని భక్తులు నమ్ముతారు. అనంతరం ఉగ్రుడైన వీరభద్రస్వామి అవతారంలో ఉన్న పూజారిని గ్రామస్తులు మిరపకాయల పొగబెట్టి శాంతింపజేశారు. పార్వతీపరమేశ్వరుల పెళ్లి చేసే విషయంలో విఫలమయ్యారని వీరభద్రస్వామి ఉగ్రుడై ఇలా గ్రామ పెద్దలను తంతాడని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇదే ఆచారాన్ని ఇప్పటికీ పాటిస్తున్నారు.



పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు



భక్తులను తంతున్న వీరభద్ర స్వామి అవతారంలో ఉన్న పూజారి

గులాబీమయమైన గ్రామం

వివిధ ఉత్సవాల సందర్భంగా ప్రతి గ్రామంలో వసంతోత్సవాల్లో అనేక రకాల రంగులను వాడతారు. అయితే చిన్నహోత్తూరులో మాత్రం కులమతాలకతీతంగా ఒకే గులాబీ రంగు (ఎర్ర రంగు అని వాడుకలో ఉంది)ను వినియోగిస్తారు. గ్రామంలో అన్ని వర్గాల వారికి సంబంధించి ఐదు పెద్ద రంగుల గుంతలు ఉన్నాయి. గుంతకో రంగుల కడవను ఆలయానికి తీసుకెళ్లి సిద్ధరామేశ్వర స్వామికి పూజలు చేశారు. ఆ తర్వాత ఒకటి తర్వాత ఒకటి గుంతల్లో ఉన్న రంగును జల్లుకుంటూ గ్రామస్తులు గ్రామమంతా కలియదిరిగారు. పార్వతీ, పరమేశ్వరుల పల్లకీ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయం చేరాక వసంతోత్సవాన్ని ముగించారు. కార్యక్రమంలో సర్పంచ్ హరికృష్ణ, గ్రామ పెద్దలు మంజునాథ్‌గౌడ్, వీరభద్రగౌడ్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

వీసా దరఖాస్తు ఫీజులు పెంచిన అమెరికా

న్యూఢిల్లీ: అమెరికాకు వచ్చే వారి టూరిస్ట్, స్టూడెంట్ వీసా దరఖాస్తుల ఫీజును పెంచుతున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. విజిటర్ వీసాలు, నాన్ పిటిషన్ బేస్డ్ నాన్ ఇమిగ్రాంట్ వీసాల ఫీజును ప్రస్తుతమున్న 160 డాలర్ల నుంచి 185 డాలర్లకు పెంచుతున్నట్లు పేర్కొంది. అదేవిధంగా, తాత్కాలిక వృత్తిదారులు(టెంపరరీ వర్కర్స్)కిచ్చే కొన్ని రకాల నాన్ ఇమిగ్రాంట్ వీసాల ఫీజు ప్రస్తుతం ఉన్న 190 డాలర్ల నుంచి 205 డాలర్లకు పెరుగుతుందని తెలిపింది. ప్రత్యేక వృత్తినిపుణు(స్పెషలిజం ఆక్యుపేషన్)లకు ఫీజును 315 డాలర్లకు పెంచుతున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం మే 30వ తేదీ నుంచి అమల్లోకి రానుందని ప్రకటించింది. కాన్సులర్ సేవల ఫీజుల్లో ఎటువంటి మార్పులు లేవని స్పష్టం చేసింది.

గాల్లో విమానంలో అనూహ్య ఘటన

బెంగళూరు: మద్యం మత్తులో విమానం అత్యవసర ద్వారం తెరిచేందుకు యత్నించిన ఓ ప్రయాణికుడిని సీఐఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ నుంచి బెంగళూరు వస్తున్న ఇండిగో విమానంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. యూపీలోని కాన్పూర్‌కు చెందిన ప్రతీక్(30) ఇండిగోకు చెందిన 6ఈ308 ఢిల్లీ–బెంగళూరు విమానం 18ఎఫ్ సీట్లో కూర్చున్నాడు. విమానం బయలుదేరిన కొద్దిసేపటికి మత్తులో ఉన్న ప్రతీక్ తోటి ప్రయాణికుల పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించాడు. అంతటితో ఆగక అత్యవసర ద్వారం తెరిచేందుకు రాగా సిబ్బంది అతడిని వారించారు. వినిపించుకోకపోవడంతో అతడ్ని బలవంతంగా కూర్చోబెట్టారు. విమానం బెంగళూరుకు చేరుకున్నాక పైలట్ అతడిని సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అప్పగించారని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతీక్‌పై ఐపీసీ సెక్షన్లు 290, 336లతోపాటు ఎయిర్‌క్రాఫ్ట్ చట్టంలోని 11(ఏ) కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

మరో 6,155 కేసులు

న్యూఢిల్లీ: దేశంలో 24 గంటల వ్యవధిలో మరో 6,155 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా, యాక్టివ్ కేసులు 31,194కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది. తాజా కేసులతో కలిపి మొత్తం కేసులు 4,47,51,259కు చేరాయి. అదే సమయంలో మరో 11 మంది బాధితులు చనిపోవడంతో మొత్తం మరణాలు 5,30,954కు పెరిగినట్లు వెల్లడించింది. మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసులు 0.07% కాగా, రికవరీ రేటు 98.74%గా ఉంది. రోజువారీ పాజిటివిటీ రేటు 5.63గా నమోదైనట్లు ఆరోగ్య శాఖ వివరించింది.

పాత మైసూరు.. కొత్త పోరు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఇప్పటివరకు సంపూర్ణ మెజార్టీ సాధించలేదు. ఎన్నికలకు ముందు, తర్వాత పెట్టుకొన్న పొత్తులు, స్వతంత్రులపై వల, ఇతర పార్టీల నుంచి ఫిరాయింపుల్ని ప్రోత్సహించడం వంటి వాటితో ప్రభుత్వాలు నడిపింది. దీనికి ప్రధాన కారణం వొక్కలిగ ప్రాబల్య ప్రాంతమైన పాత మైసూరులో పాగా వెయ్యలేకపోవడమే.ఈ సారి ఎన్నికల్లోనైనా పాత మైసూరులో పట్టు బిగించి సంపూర్ణ మెజార్టీ సాధించాలన్న లక్ష్యంతో బీజేపీ విపక్షాలతో అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధపడడంతో ఈ ప్రాంతం కొత్త పోరాటాలకు వేదికగా మారింది.

- కన్నడ ఆత్మగౌరవ నినాదంతో పట్టునిలుపుకునే వ్యూహంలో జేడీ(ఎస్)
- వొక్కలిగ నేతల్ని ఆకర్షించి బలం పెంచుకుంటున్న బీజేపీ
- శివకుమార్, సిద్దరామయ్యలపైనే కాంగ్రెస్ ఆశలు
- కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పాత మైసూర్‌పైనే అందరి దృష్టి


పాత మైసూర్

రామనగరం, మాండ్య, మైసూరు, చామరాజ్‌నగర్, కొడగు, కోలార్, తుమకూరు, బెంగళూరు రూరల్, హసన్, కోలార్, చిక్కబళ్లాపూర్
ప్రాబల్య కులం: వొక్కలిగ (రాష్ట్ర జనాభాలో 15%)
అసెంబ్లీ సీట్లు – 66

కాంగ్రెస్‌కు కలిసొస్తుందా..?

ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండే పాత మైసూరు ప్రాంతం జేడీ (ఎస్) వచ్చాక క్రమంగా పట్టు కోల్పోతూ వస్తోంది. ఈ ప్రాంత రాజకీయాలను శాసిస్తున్న వొక్కలిగ సామాజిక వర్గీయులు మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడను తమకు తండ్రిలా భావిస్తారు. గత ఎన్నికల్లో కూడా ఓల్డ్ మైసూర్ ప్రాంతంలో 66 స్థానాలకు గాను 30 సీట్లు చేజిక్కించుకొని జేడీ(ఎస్) ముందు వరసలో ఉంది. తక్కువ సీట్లు వచ్చినప్పటికీ కింగ్ మేకర్‌గా ఒక పార్టీ చక్రం తిప్పి అధికార అందలాన్ని అందుకుంటుందని పాత మైసూర్‌లో వొక్కలిగలు తమ పొలిటికల్ పవర్ చూపించారు. 224 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో పాత మైసూరు, బెంగళూరు అర్బన్ కలిపి 89 స్థానాలు ఉన్నాయి. 1983 సంవత్సరం వరకు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభ వెలిగిపోయింది. జనతా పార్టీ మూలస్తంభాల్లో ఒకరైన మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ వొక్కలిగ సామాజిక వర్గానికి చెందినవారు. తొలిసారిగా రాష్ట్రంలో కాంగ్రెస్‌యేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత సాధించారు. 1999లో దేవెగౌడ జనతా పార్టీ నుంచి బయటకి వచ్చి జేడీ(సెక్యులర్–ఎస్) స్థాపించిన తర్వాత పోటీ పడలేక క్రమక్రమంగా కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతూ వస్తోంది. వొక్కలిగ సామాజిక వర్గీయులు రాజకీయ ప్రయోగాల్ని కూడా ఇష్టపడరు. 2005 సంవత్సరంలో అప్పట్లో జేడీ(ఎస్) నాయకుడిగా ఉన్న కురుబ వర్గానికి చెందిన నాయకుడు సిద్దరామయ్య మైనార్టీలు, వెనుకబడిన వర్గాలు, దళితులతో ''అహిందా'' అనే కొత్త సామాజిక సమీకరణకు తెరతీశారు. వొక్కలిగ ఓట్లను దూరం చేసుకోవడం ఇష్టం లేని జేడీ(ఎస్) ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తే కాంగ్రెస్‌లో చేరారు. 2018లో సిద్దరామయ్య తన సొంత నియోజకవర్గమైన చాముండేశ్వరిలో వొక్కలిగ ఓట్లు పడకపోవడంతో ఓటమి పాలయ్యారు. 66 స్థానాలున్న పాత మైసూరు ప్రాంతంలో 2013 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 26 సీట్లు వస్తే 2018 నాటికి ఆరు స్థానాలు కోల్పోయి 20 స్థానాలకు పరిమితమైంది. దీంతో వ్యూహాలు మార్చుకొని వొక్కలిగ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు డి.కె. శివకుమార్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగించింది. జేడీ(ఎస్) నుంచి ఎస్. శ్రీనివాస్, శ్రీనివాస గౌడ, శివలింగ గౌడ గత నెలలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో ప్రధాన నాయకులు శివకుమార్, సిద్దరామయ్యలు ఈ ప్రాంతానికి చెందినవారే కావడం పార్టీకి కలిసొచ్చేఅంశం.

2018 ఎన్నికలు		2013 ఎన్నికలు	
జేడీ(ఎస్)	30	జేడీ (ఎస్)	26
కాంగ్రెస్	20	కాంగ్రెస్	26
బీజేపీ	15	బీజేపీ	8
బీఎస్పీ	1	ఇతరులు	6



మైసూరు ప్రాంతంలో పట్టు సాధించాలంటే వొక్కలిగల మనసు గెలుచుకోవడం మినహా మార్గం లేదు. రాష్ట్రంలో లింగాయత్‌ల తర్వాత అత్యధికంగా 15%జనాభా ఉన్న వొక్కలిగ ఓట్లు ఇప్పటివరకు జేడీ(ఎస్), కాంగ్రెస్ పంచుకుంటూ ఉన్నాయి.1906 సంవత్సరంలో

వొక్కలిగ సంఘ్

మొట్టమొదటి సారిగా వొక్కలిగ సంఘ్‌ను ఏర్పాటు చేశారు. మాండ్యలో ఉన్న ఒకే ఒక్క వొక్కలిగ మఠం (ఆదిచుంచనగిరి మఠ్) సామాజిక వర్గాన్ని ఒకటి చేసింది. బాగా చదువుకోవడం మొదలు పెట్టిన వారు క్రమక్రమంగా కర్ణాటకలో రాజకీయంగా బలమైన శక్తిగా ఎదిగారు. అసెంబ్లీలో నాలుగో వంతు మంది ప్రజాప్రతినిధులు వొక్కలిగ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఉప ఎన్నికల గెలుపుతో పెరుగుతున్న బీజేపీ పట్టు

పాత మైసూరు ప్రాంతానికి చెందిన బలమైన నాయకుల్ని ఆపరేషన్ కమల్ పేరుతో తమ వైపు లాక్కొని బీజేపీ పట్టు పెంచుకుంటోంది. డి. సుధాకర్, కె.సి.నారాయణ గౌడ, హెచ్‌టీ సోమశేఖర్, బైరతి బసవరాజ్, వి. గోపాలయ్య వంటి వారు బసవరాజ్ బొమ్మై కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. యడ్డియూరప్ప నేతృత్వంలో పార్టీ ఫిరాయించిన 15 మంది నాయకుల్లో 12 మంది బీజేపీ టికెట్‌పై ఉప ఎన్నికల్లో నెగ్గారు. ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఆత్మవిశ్వాసంతో ఎలాగైనా వొక్కలిగ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి బీజేపీ వ్యూహరచన మొదలు పెట్టింది. అందులో భాగంగానే ముస్లింలకున్న నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేసి వొక్కలిగ, లింగాయత్‌లకు రెండేసి శాతం చొప్పున కట్టబెట్టింది. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు ఈ ప్రాంతంలోనే అధికంగా ర్యాలీలు నిర్వహిస్తూ కాంగ్రెస్, జేడీ(ఎస్) కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయాన్నే ప్రస్తావిస్తున్నారు. వొక్కలిగ ఆత్మనినాదం పేరుతో ఆ సామాజిక వర్గం నాయకుడు కెంపె గౌడ కంచు విగ్రహాన్ని బెంగుళూరు విమానాశ్రయం సమీపంలో మోదీ ఆవిష్కరించారు. ముస్లిం పాలకుడు టిప్పు సుల్తాన్‌ను చంపిన వొక్కలిగ సైనికులైన ఉరిగౌడ, నంజెగౌడలను హీరోలుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో వొక్కలిగల మద్దతు లభించే అవకాశాలున్నాయి.

పట్టు నిలుపుకునే వ్యూహంలో జేడీ (ఎస్)

రెండు దశాబ్దాలుగా పాత మైసూరులో పట్టు కొనసాగిస్తూ వస్తున్న జేడీ(ఎస్) దానిని నిలుపుకోవడానికి వ్యూహాలు రచిస్తోంది. వొక్కలిగలు తమకు పెద్ద దిక్కుగా భావించే దేవగౌడ వృద్ధాప్యంతో, అనారోగ్య సమస్యలతో ప్రచారానికి రాలేకపోతున్నారు. దేవెగౌడ కుమారుడు కుమారస్వామి అంతా తానై పార్టీ భారాన్ని మోస్తున్నప్పటికీ కుటుంబ పార్టీ ముద్ర, వలసలు ఊపిరాడనివ్వకుండా చేస్తున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తుమకూరు స్థానం నుంచి స్వయంగా ఓటమిపాలైన దేవెగౌడ ఇంటికే పరిమితమయ్యారు. కులపరమైన సెంటిమెంట్‌లను రెచ్చగొట్టి ఎన్నికల్లో తమకి అనుకూలంగా మార్చుకోవడంలో తలపండిన దేవెగౌడ పార్టీ ఎన్నికల ప్రచారం పంచరత్న సభకి వీల్‌చైర్‌లో రావడంతో జనం పోటెత్తారు. వొక్కలిగలో వివిధ ఉపకులాల్లో కూడా దేవెగౌడకు ఆదరణ ఎక్కువగా ఉంది. కన్నడ ఆత్మగౌరవ నినాదంతో జాతీయ పార్టీలను అక్కున చేర్చుకోవద్దంటూ ప్రచారం చేస్తున్న జేడీ(ఎస్) ఈ సారి ఎన్నికల్లో కూడా పాత మైసూరులో 25 నుంచి 35 స్థానాలు గెలుచుకొని సత్తా చాటుతుందని ఎన్నికల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఫైటర్ జెట్‌లో రాష్ట్రపతి ముర్ము ప్రయాణం

తేజ్‌పూర్(అస్సాం): భారత రాష్ట్రపతి, రక్షణ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము మొట్టమొదటిసారిగా శనివారం యుద్ధ విమానంలో ప్రయాణించారు. అస్సాంలోని తేజ్‌పూర్ భారత వైమానిక దళ స్థావరం నుంచి సుఖోయ్–30ఎంకేఐ రకం విమానంలో ఆమె ప్రయాణం అరగంటసేపు సాగింది. 106వ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ నవీన్ కుమార్ తివారీ ఆ విమానాన్ని నడిపారు. ఫ్లయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి విమానం ఎక్కబోయే ముందుగా హంగార్ వద్ద వేచి ఉన్న జర్నలిస్టుల వైపు చేతులు ఊపారు. కాక్‌పిట్‌లో కూర్చున్న రాష్ట్రపతికి మహిళా అధికారి ఒకరు హెల్మెట్ తొడిగి, అవసరమైన సాంకేతికపరమైన ఇతర జాగ్రత్తలు పూర్తి చేశారు. విమానం సముద్రమట్టానికి 2 కిలోమీటర్ల ఎత్తులో గంటకు 800 కిలోమీటర్ల వేగంతో బ్రహ్మపుత్ర లోయమీదుగా ప్రయాణించింది. ప్రయాణం చాలా మంచిగా సాగిందని అనంతరం ఆమె మీడియాతో అన్నారు. విమానం వద్ద పైలట్, ఇతర అధికారులతో ఫొటోలు దిగారు. రాష్ట్రపతి ప్రస్తుతం అస్సాంలో పర్యటిస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్ తమదేనంటూ చైనా వివాదం సృష్టిస్తున్న సమయంలో సరిహద్దు రాష్ట్రం అస్సాంలో ఆమె పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ముర్ము ఈ ఏడాది మార్చిలో దేశయంగా తయారైన విమానవాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్‌ను సందర్శించారని రాష్ట్రపతి భవన్ గుర్తు చేసింది.

సేవ చేయండి.. పేరొస్తుందని చూడకండి

సంఘ్ కార్యకర్తలతో భగవత్

జైపూర్: సమాజంలో పేరు రావాలనే ఉద్దేశం లేకుండా ఎలాంటివి ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేయండని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సూచించారు. రాజస్తాన్‌లోని జామ్డోలీలో జరుగుతున్న సేవా సంఘ్‌లో 'రాష్ట్రీయ సేవా భారతి' ప్రతినిధులు, సంఘ్ కార్యకర్తలను ఉద్దేశిస్తూ భగవత్ ఉపన్యసించారు. ' వ్యవస్థీకృతమైన శక్తులు ఎల్లప్పుడూ ఘన విజయాలను సొంతం చేసుకుంటాయి. విశ్వమానవాళి శ్రేయస్సు కోసం నిశ్శబ్దంగా సేవచేసే కార్యకర్తలం మనం. నిస్వార్థ సేవ అలవాటు చేసుకోండి. మనల్ని ఇంకెవరో పొగడాల్సిన అవసరం లేదు. పేరు ప్రఖ్యాతలపైకి దృష్టిని పోనివ్వకండి. సామాజిక సేవ చేస్తే పేరు అదే వస్తుంది. అంతమాత్రానికే దానిపై ధ్యాస పెట్టొద్దు. అహం మీకు అవరోధంగా మారొద్దు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసేటపుడు హుందాగా ఉండాలి. మనమేం గొప్ప పని చేయడంలేదు. సమాజం కోసం మన బాధ్యత మనం నిర్వర్తిస్తున్నాం' అని అన్నారు.

బీజేపీలోకి సి.రాజగోపాలచారి ముని మనవడు



న్యూఢిల్లీ: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ చిట్టచివరి గవర్నర్ జనరల్ అయిన సి.రాజగోపాలాచారి ముని మనవడు సీఆర్ కేశవన్ శనివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దక్షిణభారతంలో మరింతగా పుంజుకునేందుకు కృషిచేస్తున్న పార్టీలోకి నేతలు చేరుతుండటం బీజేపీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. కేంద్ర మంత్రి వీకే సింగ్, బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి అనిల్ బలూనీల నేతృత్వంలో ఆయన బీజేపీలో చేరారు. ' ప్రజామోదంతో పాలిస్తూ అవినీతిరహిత, సమ్మిళిత ప్రభుత్వాన్ని ముందుండి నడిపిస్తున్న ప్రధాని మోదీపై గౌరవంతో పార్టీలో చేరాను' అని బీజేపీలోకి వచ్చిన సందర్భంగా కేశవన్ వ్యాఖ్యానించాను. తమిళనాడుకు చెందిన కేశవన్ తొలినాళ్లలో కాంగ్రెస్‌లో కొనసాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ను వీకేసింగ్ పరోక్షంగా విమర్శించారు. ' సి.రాజగోపాలాచారి దేశం కోసం అవిశ్రాంతంగా పోరాడారు. కానీ స్వాతంత్ర్యం వచ్చాక ఆయన చేసిన త్యాగాలు మరుగునపడేలా, చరిత్ర గర్భంలో కలిసిపోయేలా కొందరు కుట్ర పన్నారు. దేశం కోసం తాము మాత్రమే కష్టపడ్డామని కేవలం 'ఒక్క కుటుంబం' మాత్రం ప్రకటించుకుంది' అంటూ గాంధీల కుటుంబాన్ని పరోక్షంగా విమర్శించారు. తమిళనాడులో కేశవన్ బీజేపీ వాణిని గట్టిగా వినిపిస్తారన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీలో చేరుతున్న నేతల సంఖ్య పెరుగుతోందని చెప్పారు.

చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో మరో కొత్త టర్మినల్

- రూ.1,260 కోట్ల టర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- చెన్నై– కోయంబత్తూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం షురూ



నూతన టెర్మినల్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో తమిళనాడు గవర్నర్ రవి, ముఖ్యమంత్రి స్టాలిన్ తదితరులు

చెన్నై: చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.1,260 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ భవంతి(ఫేజ్–1)ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా అద్భుత రీతిలో ఈ టర్మినల్‌కు తుదిరూపునిచ్చారు. ' సంవత్సరానికి 2.3 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యమున్న ఎయిర్‌పోర్ట్ నూతన టర్మినల్ ఏర్పాటుతో ఇక మీదట ప్రతి సంవత్సరం మూడు కోట్ల మంది ప్రయాణికుల రాకపోకల సామర్థ్యాన్ని సంతరించుకుంటుంది' అని ప్రభుత్వం పేర్కొంది. తమిళనాడు సంప్రదాయాల్లో ఒకటైన కొల్లం(రంగోళీ), విశేష ప్రాచుర్యం పొందిన పురాతన ఆలయాలు, భరతనాట్యం, రాష్ట్రంలోని ప్రకృతి సోయగాలు, వారసత్వంగా వస్తున్న స్థానిక చీరలు ఇలా తమిళనాడుకే ప్రత్యేకమైన విశిష్టతల మేళవింపుగా భిన్న డిజైన్లతో నూతన టర్మినల్‌ను సర్వాంగ సుందరంగా నిర్మించారు. నూతన టర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీతోపాటు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు. దీంతోపాటు ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో చెన్నై–కోయంబత్తూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. 'అద్భుత నగరాలకు అనుసంధానించిన వందేభారత్‌కు కృతజ్ఞతలు' అని ఈ సందర్భంగా మోదీ ట్వీట్‌చేశారు. కొత్త రైలురాకతో రెండు నగరాల మధ్య ప్రయాణకాలం గంటకుపైగా తగ్గనుంది. రాష్ట్ర రాజధాని, పారిశ్రామిక పట్టణం మధ్య ప్రయాణించే అత్యంత వేగవంతమైన రైలు ఇదే కావడం విశేషం. సేలం, ఈరోడ్, తిరుపూర్‌లలోనూ ఈ రైలు ఆగుతుంది. బుధవారం మినహా అన్ని వారాల్లో ఈ రైలు రాకపోకలు కొనసాగుతాయి.

వివేకానంద హౌజ్‌ను సందర్శించిన మోదీ

చెన్నై పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ నగరంలోని వివేకానంద హౌజ్‌ను దర్శించారు. 1897లో స్వామి వివేకానంద ఈ భవంతిలోనే తొమ్మిదిరోజులు బస చేశారు. రామకృష్ణ మఠ్ 125వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో మోదీ మాట్లాడారు. ' రామకృష్ణమఠ్ అంటే నాకెంతో గౌరవం. నా జీవితంలో ఈ మఠం అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించింది. పాశ్చాత్య దేశాలకు పయనంకాకముందు వివేకానందుడు బసచేసిన ఈ భవంతిని దర్శించడం నాకు దక్కిన ఒక మంచి అవకాశం. ఇక్కడ ధ్యానం చేయడం ప్రత్యేకమైన అనుభవం. ఇది నాకెంతో ప్రేరణను, కొండంత బలాన్ని ఇస్తోంది. ఆధునిక సాంకేతికత సాయంతో పురాతనమైన నాటి గొప్ప ఆలోచనలు నేడు ముందు తరాలకు అందుతుండటం చాలా సంతోషదాయకం' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి మోదీ ఘన నివాళులర్పించారు.

దళిత మహిళపై రేప్.. సజీవదహనం

జైపూర్: రాజస్తాన్‌లో ఘోరం జరిగింది. ఓ దుర్మార్గుడు దళిత మహిళపై అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమెకు నిప్పంటించాడు. తీవ్ర గాయాలపాలైన బాధితురాలు ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. బార్మెర్ జిల్లాకు చెందిన దళిత మహిళ(30) ఈ నెల 6న రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన షకూర్‌ఖాన్ అనే వ్యక్తి బలవంతంగా లోపలికి ప్రవేశించాడు. ఆమెపై లైంగికదాడికి పాల్పడిన అనంతరం యాసిడ్ వంటి ద్రావకాన్ని ఒంటిపై పోసి, నిప్పంటించి పరారయ్యాడు. 50 శాతం గాయాలపాలైన బాధితురాలు జోధ్‌పూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి చనిపోయారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు నిందితుడు ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

చెత్త బట్టల్లో శూర్పణఖల్లా ఉంటారు

మహిళల వస్త్రధారణపై నోరు పారేసుకున్న బీజేపీ నేత కైలాష్ విజయ్‌వర్గియా



ఇండోర్: అమ్మాయిల వస్త్రధారణపై బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గియా నోరు పారేసుకున్నారు. చెత్తగా బట్టలు వేసుకునే వారంతా శూర్పణఖల్లా ఉంటారని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన చేసిన ఈ వాఖ్యలపై మహిళా సంఘాలు, విపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. దేశంలోని ప్రతీ మహిళని కైలాస్ అవమానించాడని విరుచుకుపడుతున్నాయి. 'నేను రాత్రి పూట ఇంటికి వెళుతున్నప్పుడు చూస్తాను. యువతులు పరమ చెత్త బట్టల్లో కనిపిస్తున్నారు. అప్పుడే కారు దిగి అయిదారు సార్లు వారిని ఎడాపెడా కొట్టి హుందాగా ఉండండని చెప్పాలనిపిస్తుంది. మన దేశంలో మహిళల్ని దేవతలుగా కొలుస్తాం. వారు ఇప్పుడు శూర్పణఖల్లా కనిపిస్తున్నారు. దేవుడు మీకు అందమైన శరీరాన్ని ఇచ్చాడు. దానికి తగ్గట్టుగా వస్త్రధారణ ఉండాలి. కనీసం మీ పిల్లలకైనా మన సంస్కృతి, సంప్రదాయాలు నేర్పండి' అని కైలాష్ అన్న వీడియో సామాజిక మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'మహిళలు ఎలాంటి బట్టలు వేసుకోవాలి, ఏం తినాలి, ఎవరిని కలవాలి వంటివన్నీ చెప్పడానికి మనం తాలిబన్ల పాలనలో ఉన్నామా?' అని అఖిల భారత మహిళా కాంగ్రెస్ చీఫ్ నెట్టా డిసౌజా ప్రశ్నించారు.

తైవాన్‌పై మళ్లీ చైనా ఆగ్రహజ్వాల

యుద్ధనౌకలు, విమానాలను మోహరించిన డ్రాగన్



తైవాన్ జలాలపై చైనా యుద్ధవిమానాలు

బీజింగ్: తైవాన్ అధ్యక్షురాలు త్సాయి ఇంగ్ వెన్ అమెరికాలో పర్యటించడాన్ని సహించని చైనా ఆగ్రహంతో రగిలిపోతోంది. ఎనిమిది యుద్ధనౌకలు, 71 యుద్ధవిమానాలను మోహరించి తైవాన్ సముద్రజల్లాల్లో ఉద్రిక్తత ను మరింత పెంచింది. తమ అధ్యక్షురాలు అమెరికాలో పర్యటించడంతో అక్కసుతో చైనా ఇలాంటి బెదిరింపు చర్యలకు దిగుతోందని తైవాన్ ప్రభుత్వం వ్యాఖ్యానించింది. 45 యుద్ధవిమానాలు 'మిడిల్‌లైన్'ను దాటి మరీ తమ ప్రాదేశిక జలాలపై చక్కర్లు కొడుతున్నాయని తైవాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. 'యుద్ధ సన్నద్ధత గస్తీ' మాటున మూడ్రోజులపాటు నౌకాదళ సంపత్తిని చైనా రంగంలోకి దించింది. అమెరికా పర్యటనలో భాగంగా తైవాన్ అధ్యక్షురాలు త్సాయి గురువారం కాలిఫోర్నియాలో అమెరికా పార్లమెంట్ ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీతో భేటీ అయ్యారు. దీంతో కోపం తెచ్చుకున్న చైనా పలు అమెరికన్ సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది.

ఉత్తరకొరియా మళ్లీ అణ్వస్త్ర డ్రోన్ పరీక్ష

సియోల్: అణుధార్మిక సునామీని సృష్టించగల అండర్‌వాటర్ డ్రోన్‌ను మరోసారి విజయవంతంగా పరీక్షించినట్లు ఉత్తరకొరియా తెలిపింది. ఈ కొత్త రకం డ్రోన్ హెయిల్–2ను శుక్రవారం తీర నగరం టంచోన్ వద్ద సముద్ర జలాల్లో ప్రయోగించినట్లు వెల్లడించింది. నీటి అడుగున ఇది 71 గంటలకు పైగా ప్రయాణించి నిర్దేశిత లక్ష్యాన్ని ఛేదించిందని తెలిపింది. వెయ్యి కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను హెయిల్–2 తుత్తునియలు చేయగలదని అధికార వార్తా సంస్థ కేసీఎన్‌ఏ పేర్కొంది.

కర్ణాటకలో ఎన్నికల వేళ తనిఖీలు.. రూ.4.75 కోట్ల నగదు పట్టివేత


బొమ్మనహళ్లి: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో విస్తృతంగా సాగుతున్న తనిఖీల్లో ఒకేసారి భారీఎత్తున నగదు పట్టుబడింది. బెంగళూరు నగర జిల్లా పరిధిలోని ఆనేకల్ నియోజకవర్గం వీరసంద్ర చెక్‌పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం ఎన్నికల స్క్వాడ్ తనిఖీలలో రూ.4 కోట్ల 75 లక్షల నగదు లభించింది. ప్రైవేటు కంపెనీలకు చెందిన మూడు వాహనాలను తనిఖీ చేయగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. నగదును తరలిస్తున్నవారి వద్ద ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఐటీ అధికారులకు సమాచారమిచ్చామన్నారు. దావణగెరె తాలూకా హెబ్బాల చెక్‌పోస్టు వద్ద ఎన్నికల సిబ్బంది తనిఖీల్లో బీఎండబ్ల్యూ కారులో తరలిస్తున్న రూ.39 లక్షల విలువైన 66 కేజీల వెండి పాత్రలు లభించాయి. చెన్నై నుంచి ముంబైకి వీటిని తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ కారు దివంగత ప్రముఖ నటి శ్రీదేవి భర్త, బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్‌కి చెందినదిగా భావిస్తున్నారు. కారును, వస్తువులను సీజ్ చేసి విచారణ చేపట్టారు.



స్వాధీనం చేసుకున్న నగదు

జేపీసీ కంటే కోర్టు కమిటీ అత్యుత్తమం

హిండెన్‌బర్గ్– అదానీ ఉదంతంపై శరద్ పవార్ వ్యాఖ్య



ముంబై: కుబేరుడు గౌతమ్ అదానీ షేర్ల కొనుగోలు వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) వేయాలంటూ కొద్దిరోజులుగా విపక్ష పార్టీలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్న వేళ ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ భిన్నమైన వాదన చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ముంబైలో మీడియాతో మాట్లాడారు. 'విపక్షాల జేపీసీ డిమాండ్‌తో నేను పూర్తిగా విభేదించడం లేదు. కానీ జేపీసీ కంటే సర్వోన్నత న్యాయస్థానం కమిటీ ఈ వివాదాన్ని మరింత అర్థవంతంగా, ప్రభావవంతంగా పరిష్కరించగలదని భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. 'గతంలో కొన్ని జేపీసీలకు అధ్యక్షత వహించిన అనుభవం నాకుంది. అదానీ–హిండెన్‌బర్గ్ ఉదంతంలో ఒకవేళ జేపీసీ వేస్తే అందులో 21 మంది సభ్యులుంటారు. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా 15 సభ్యత్వాలు అధికార పార్టీకే దక్కుతాయి. ఇక మిగిలిన ఆరుగురే విపక్షాలకు చెందిన వారు ఉంటారు. ఇది ప్యానెల్ పనితీరుపై అనుమానాలు రేకెత్తించే అవకాశం ఉంది. జేపీసీ ఏర్పాటును పూర్తిగా వ్యతిరేకించట్లేను. దాని కంటే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తుల ప్యానెల్ ప్రభావవంతంగా పనిచేయగలదు. నిర్ణీత కాలావధిలో నివేదించగలదు' అని పవార్ అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఒక జాతీయ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదానీ సంస్థకు పవార్ మద్దతిస్తూ హిండెన్‌బర్గ్‌ను విమర్శించడం గమనార్హం. 'అదానీ గ్రూప్‌పై అమెరికా కేంద్రంగా పనిచేసే చరిత్రలేని ఏదో సంస్థ మాట్లాడితే దానికి ఎంత విలువ ఇవ్వాలో మనం నిర్ణయించుకోవాలి. ఇలాంటి ప్రకటనలు, నివేదికలు గతంలోనూ పలు సందర్భాల్లో వచ్చాయి. ఇలాంటి వాటి కారణంగా తాజాగా పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. దీనికి అనవసర ప్రాధాన్యం ఇచ్చాం. నిరుద్యోగం, పెరిగిన ధరలు, రైతు సమస్యలు ఇలా దేశంలో ఎన్నో సమస్యలున్నాయి. వాటిని వదిలేసి ఇలా అప్రధాన అంశాలను పట్టించుకుంటే ఇవి దేశ ఆర్థికవ్యవస్థపైనా ప్రభావం చూపుతున్నాయి. వీటిని చూస్తుంటే కావాలనే ఏదో లక్ష్యంగా చేసుకుని ఈ తరహా అంశాలను లేవనెత్తుతున్నారు అనిపిస్తోంది ' అని పవార్ వ్యాఖ్యానించారు. జేపీసీ పట్ల పవార్ విముఖత వ్యక్తంచేయడంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ స్పందించారు. ' ఈ అంశంలో 19 భావసారూప్య పార్టీలు ఒకే డిమాండ్‌తో ముందుకెళ్తున్నాయి. అయితే ఎన్సీపీకి సొంత అభిప్రాయాలు ఉండొచ్చు' అని అన్నారు. పవార్ అభిప్రాయం మహారాష్ట్రలో, దేశంలో విపక్షాల ఐక్యతకు బీటలు పడేలా చేయలేదని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ స్పష్టంచేశారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 9 । ఏప్రిల్ । 2023



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి శనివారం విశాఖపట్నానికి చెందిన పి.రాధాకృష్ణ కుటుంబం రూ.1,00,011 విరాళంగా ఇచ్చారు.



కార్తికేయుని సన్నిధిలో హైకోర్టు జడ్జి

మోపిదేవి: కృష్ణా జిల్లా మోపిదేవిలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డి దంపతులు శనివారం దర్శించుకున్నారు.



సీహెచ్‌సీ ప్రారంభం

గూడూరు: గూడూరులో నాబార్డు నిధులతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రి జోగి రమేష్ శనివారం ప్రారంభించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆది)	సహరి (సోమ)
విజయవాడ	6.22	4.43
మచిలీపట్నం	6.25	4.36
జగ్గయ్యపేట	6.29	4.37

న్యూస్‌రీల్

'108'లో ఈఎంటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గన్నవరం/కంకిపాడు: జిల్లాలోని '108' అంబులెన్స్‌ల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 108 సర్వీస్‌ల జిల్లా మేనేజర్ సురేష్, కార్యాలయ ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ బయాలజీ, బీజెడ్‌సీ, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బీ ఫార్మసీ పూర్తిచేసిన అభ్యర్థులు ఈఎంటీ పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లను ఈ నెల 12వ తేదీ లోపు 79012 40703, 89191 97050 సెల్ నంబర్లకు వాట్సాప్ చేయాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులను గన్నవరం, ఉంగుటూరు, హనుమాన్‌జంక్షన్, బంటుమిల్లి, కృత్తివెన్ను, గుడ్లవల్లేరు, గుడివాడ, పెదపారుపూడి, నందివాడ, పెనమలూరు, కంకిపాడు, కోడూరు 108 అంబులెన్స్‌ల్లో ఈఎంటీలుగా నియమిస్తారని వివరించారు.

ఐఎఫ్‌టీయూ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఆలిండియా 7వ మహాసభలను ఈ నెల 16,17,18 తేదీల్లో తిరుపతిలో నిర్వహిస్తున్నామని సమాఖ్య ఏపీ ప్రధాన కార్యదర్శి కె.పోలారి చెప్పారు. సున్నంబట్టీల సెంటర్‌లోని రామనర్సయ్య భవన్‌లో శనివారం మహాసభల పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. పోలారి మాట్లాడుతూ ఈ నెల 16న తిరుపతి తిరుచానూరు రోడ్డులోని లక్ష్మీపురం సర్కిల్ నుంచి పద్మావతి పార్కు వరకు కార్మికుల ప్రదర్శన, 17, 18 తేదీల్లో తిరుపతిలోని ఎస్ఎస్‌బీ కల్యాణ మండపంలో సమాఖ్య ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. సమాఖ్య నాయకులు ముని శంకర్, డి.శ్రీనివాసరావు, పెద్దిరాజు, శ్రీధర్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐసీఏ హోం పరిశీలన



మచిలీపట్నంటౌన్: పట్టణంలో సుకర్లాబాద్‌లోని ది ఇండియన్ క్రిస్టియన్ అసెంబ్లీస్ (ఐసీఏ) హోంను ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్ శనివారం సందర్శించారు. హోంలో చిన్నారులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. హోంను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే మంచి అలవాట్లు అలవర్చుకుంటే పెద్దయ్యాక సమాజంలో పేరు ప్రఖ్యాతలు వస్తాయని వివరించారు. బాగా చదివి వృద్ధిలోకి వచ్చి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. చిన్నారులకు అవసరమైన వసతులు అమర్చాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రవిభార్గవ్, రాజ్‌కుమార్, జాన్సన్, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జాన్సన్, హోం నిర్వాహకులు వంశీకృష్ణ, గ్లాడీబాబు, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

అమేయం.. గోమయం..

గోఆధారిత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. రసాయనాలు, సైడ్ ఎఫెక్టులు లేకపోవడంతో వీటిని ఉపయోగించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీనికి తోడు పురాణాల్లో గోవుకు విశేషమైన స్థానం ఉండటం, మన సంస్కృతి, సంప్రదాయాలను అనుసరించి గోమాతను పూజించడంతో, వాటి నుంచి వచ్చే ఉత్పత్తులకూ డిమాండ్ పెరిగింది. దీన్ని గమనించిన ఓ యువకుడు తాను చేస్తున్న ఐటీ ఉద్యోగాన్ని సైతం పక్కన పెట్టారు. ఈ ఉత్పత్తులకు విశేష ఆదరణ కల్పించడానికి నడుం బిగించారు. మొదట్లో లక్షలతో ప్రారంభమైన వ్యాపారం, దినదినాభివృద్ధి చెందుతూ కోట్లలోకి టర్నోవర్ చేరుకుంది. విదేశాల్లో విస్తృత ప్రచారం చేస్తూ, ఈ ఉత్పత్తులను వారికి సైతం అందజేస్తున్నారు. ఆయనతో పాటు మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్న 'కృషి'ని మనమంతా ప్రోత్సహించాలి.



గో ఆధారిత ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

- గో ఆధారిత ఉత్పత్తులతో ఆరోగ్యం
- పంచగవ్యాల వినియోగంతో 90 రకాల ఉత్పత్తులు
- లక్షల్లో పెట్టుబడి.. కోట్లలో టర్నోవర్..
- విదేశాల్లో విశేష ఆదరణ
- గో సేవలో అమోఘమైన కృషి చేస్తున్న మచిలీపట్నం వాసి



మచిలీపట్నంలోని గో సేవ షాపు



సబ్బులు ప్యాకింగ్ చేస్తున్న కార్మికులు

కృష్ణాడెస్క్: గోవు ఆర్థిక వ్యవస్థకు మూలం అనేవారు మన పూర్వీకులు. ఆవులను ఆధ్యాత్మిక కేంద్ర బిందువుగా చూడటమే కాకుండా.. అణువణువునా ఔషధ విలువలున్నాయని ప్రామాణికంగా ఆనాడే గుర్తించారు. దేశవాళీ ఆవులతో ఆర్థిక వనరులు ఉన్నాయని తెలుసుకున్నారు. పూర్వీకుల మాదిరే గోమయం, గో పంచకం, పంచగవ్యం, పాలు, నెయ్యి ఇవన్నీ అత్యున్నత విలువలు గలవని గ్రహించారు కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన వడ్డి కృషి. పర్యావరణ, రసాయన రహితమైన పంచగవ్యాలను ఉపయోగించి ప్రజారోగ్యాన్ని కాపాడే ఉత్పత్తులు తయారు చేయాలని సంకల్పించారు. స్వయంగా గో ఆధారిత ఉత్పత్తుల కేంద్రాన్ని స్థాపించారు. మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు. కోట్లాది రూపాయల టర్నోవర్ పొందడంతో పాటు దేశ విదేశాల్లో కూడా ఉత్పత్తులకు ఆదరణ వచ్చేలా తయారు చేయడం విశేషం.

90 రకాల ఉత్పత్తులు

వినియోగదారులు వాడే రోజువారీ వస్తువులతో పాటు సౌందర్య సాధనాలు, ఔషధాలు, 90 రకాల ఉత్పత్తులను ఈ కేంద్రం ద్వారా తయారు చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఆవుపేడతో ప్రమిదలు, పిడకలు, సబ్బులు, ధూప్‌స్టిక్స్, సేంద్రియ ఎరువుల తయారీ, విగ్రహాలు, అలంకరణ సామగ్రి, అగరుబత్తులు వంటివి ఎన్నో తయారవుతున్నాయి. ఒట్టిపోయిన ఆవుల ద్వారా కూడా గోమూత్రం, గోమయంతో 30 రకాల ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఈ ఉత్పత్తుల్లో పంచగవ్య నాజల్ డ్రాప్. దీని ద్వారా తలనొప్పి, మైగ్రేన్, మెదడులో ఉన్న రక్తం గడ్డలను ఛిద్రం చేసే ఔషధానికి, ప్రాచీన పద్ధతుల్లో నెయ్యితో తయారు చేసిన కాటుకకు మంచి ఆదరణ లభిస్తోంది. రసాయనం లేకుండా డిష్ వాష్ పౌడర్‌ను ఈ ఉత్పత్తుల్లో తయారు చేయడం విశేషం.



ఆదాయపరంగానూ..

తొమ్మిదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ గోశాలలో గో ఆధారిత ఉత్పత్తుల వ్యాపారం ప్రారంభ సంవత్సరంలో రూ. 20 లక్షలు టర్నోవర్ ఉండేది. అంచెలంచెలుగా ఉత్పత్తుల ఆదరణ లభించటంతో ప్రస్తుతం రూ.1.5కోట్ల టర్నోవర్ జరుగుతోంది. ఇది కాక సింగపూర్, అమెరికాల్లో ఉత్పత్తులకు ఆదరణ పెరగడంతో ఆ ప్రాంతాలకు విశాఖపట్నం షిప్‌యార్డు కేంద్రంగా కంటైనర్ల ద్వారా ఉత్పత్తులు పంపి అక్కడి ప్రజలకు అందజేస్తున్నారు.

గోసారంతో నివారించదగిన వ్యాధులు

గాయాలు, క్యాన్సర్, మధుమేహం, రోగ నిరోధక శక్తి, మూల వ్యాధులు, చర్మ సంరక్షణ, నులి పురుగుల నివారణ జరుగుతుంది.

కరోనా సమయంలోనూ మంచి ఆదరణ



గో ఆధారిత వస్తువులకు కరోనా సమయంలో కూడా మంచి ఆదరణ లభించింది. కరోనా విపత్కర పరిస్థితుల్లో మంచి ఆరోగ్యం పొందేందుకు ప్రజలు గో ఆధారిత ఉత్పత్తులను వినియోగించారు. మామూలుగా కంటే 20 శాతం అధికంగా అమ్మకాలు జరిగాయి.

– వడ్డి కృషి, గో ఆధారిత ఉత్పత్తుల కేంద్రం యజమాని

త్వరలో భోజనశాల

ఈ గోశాల ద్వారా మచిలీపట్నంలో ఉత్పత్తులతో షాపును ఏర్పాటు చేయటంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి త్వరలో భోజనశాల ఏర్పాటు చేయబోతున్నారు. దేశీయ బియ్యంతో అన్నం, కూరలతో పాటు రాగిసంగటి, చద్దెన్నం, దిబ్బరొట్టె జొన్న రొట్టె వంటి రకాలను ప్రజలకు పరిచయం చేయబోతున్నట్టు కృషి తెలిపారు.

రేపు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అప్రెంటిస్ మేళా

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో ఈ నెల 10వ తేదీ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నామని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.కనకారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు మేళాలో పాల్గొని వారి పరిశ్రమల్లో అప్రెంటిస్ చేయడానికి యువతకు అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో అన్ని ట్రేడ్‌ల్లో ఐటీఐ పూర్తి చేసిన వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఒక సెట్ జిరాక్స్ ప్రతులు, పాస్‌పోర్ట్ ఫొటోతో సోమవారం ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రమేష్ ఆస్పత్రి రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో జరిగే మేళాకు నేరుగా హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 0866–2475575, 83094 42698, 77804 29468లో సంప్రదించాలని సూచించారు.

చదరంగంలో గుర్తింపు తేవాలి



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): చదరంగం పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. ఈనెల 20 నుంచి 23వరకు పోరంకి గ్రీన్ స్కూల్‌లో నిర్వహించనున్న వీరమాచనేని విజయలక్ష్మి మెమోరియల్ అండర్ 17 బాలికల ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ వాల్‌పోస్టర్‌ను ఢిల్లీరావు ఆవిష్కరించారు. శనివారం చెస్ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఢిల్లీరావును కలిసి టోర్నమెంట్ వివరాలు తెలియజేశారు. పోస్టర్ ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాలికల రేటింగ్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల రేటింగ్ టోర్నమెంట్ మొట్టమొదటి సారిగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం. ఫణికుమార్, ట్రెజరర్ ఎస్ఏ గఫూర్, పీఆర్వో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులోకి ఈత కొలను

- ఈడుపుగల్లు స్విమ్మింగ్‌పూల్ లీజుకు..
- క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షణ
- నిబంధనలు పాటించాలని స్పష్టీకరణ



ఈడుపుగల్లులో స్విమ్మింగ్ పూల్ ముఖద్వారం

కంకిపాడు: ఈడుపుగల్లు స్విమ్మింగ్ పూల్‌ను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకివ్వడం.. క్రీడా ప్రాధికార సంస్థ పూర్తిగా పర్యవేక్షించనుండటంతో స్విమ్మర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోటీల్లో సత్తా చాటేందుకు తమలోని నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈడుపుగల్లు జెడ్పీ పాఠశాల ప్రాంగణంలోని కొంత స్థలాన్ని సేకరించి 2017లో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుచేశారు. 2018 నుంచి ఉమ్మడి జిల్లాలలో సుమారు 120 మందికిపైగా స్విమ్మర్లు శిక్షణ పొంది జిల్లా, అంతర్రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రవేశం పొంది అనేక పతకాలు దక్కించుకున్నారు. వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభిస్తే ఉమ్మడి కృష్ణాతో పాటు గుంటూరు, ఏలూరు ప్రాంతాల నుంచి అన్ని వయస్సుల వారు వచ్చి ఈతలో శిక్షణ పొందిన పరిస్థితి ఇక్కడ ఉంది..

కోచ్ బదిలీతో...

జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ ఆధ్వర్యాన అంతర్గత బదిలీల నేపథ్యంలో ఇక్కడ కోచ్‌ను వేరే పూల్‌కు బదిలీ చేశారు. ఇక్కడ ఎవరినీ నియమించలేదు. దీంతో రెండు నెలలు పైగా పూల్ పూర్తి స్థాయిలో అందుబాటులో లేదు. నిర్వహణ పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు వ్యక్తులకు పూల్‌ను లీజుకు ఇచ్చారు. వారు ప్రభుత్వానికి రూ 1.16 లక్షలు చెల్లించే ప్రాతిపదికన లీజు ఒప్పందం కుదరటంతో తాజాగా రెండు రోజులు నుంచి పూల్ పూర్తి స్థాయిలో స్విమ్మర్లకు అందుబాటులోకి వచ్చింది.

క్రీడాభివృద్ధే లక్ష్యం

క్రీడాభివృద్ధి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. పూల్ లీజుకు ఇచ్చినా నిబంధనలు పాటించాల్సిందే. ప్రభుత్వం కోచ్‌ను నియమిస్తే ఉదయం 2 గంటలు, సాయంత్రం 2 గంటలు చొప్పున పూల్‌లో రెండు లైన్లు అప్పగించాల్సిందే. ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఆ లైన్‌లో అవసరమైన శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటాం.

–ఝాన్సీలక్ష్మి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, కృష్ణా

పర్యవేక్షణ క్రీడా ప్రాధికార సంస్థదే..

పేరుకు లీజు అయినప్పటికీ పర్యవేక్షణ అంతా క్రీడా ప్రాధికారసంస్థదే. లీజు పొందిన వారు నిపుణుడైన కోచ్‌ను నియమించే విషయాన్ని క్రీడా ప్రాధికారసంస్థ అనుమతితోనే నియమించాల్సి ఉంది. పూల్‌ను ఎప్పటికప్పుడు సమర్థంగా నిర్వహించాలి. ఫిర్యాదులు వస్తే ఆ సంస్థ చర్యలు చేపడుతుంది. శిక్షణకు వస్తున్న వారిలో పది శాతం మందికి పూర్తి రాయితీపై క్రీడాకారులకు అవసరమైన సమర్థ శిక్షణ ఇవ్వాల్సి ఉంది.

ఇంద్రకీలాద్రిపై భక్తజన సందడి



దుర్గగుడి ప్రాంగణంలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): వరుస సెలవులు రావడంతో ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. రెండో శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ ఉండటంతో ఘాట్ రోడ్డు పైకి కార్లు, ఇతర వాహనాలను అనుమతించలేదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ వాహనాలను హెడ్‌వాటర్ వర్క్స్, వీఎంసీ కార్యాలయం, కెనాల్ రోడ్డు, సీతమ్మ వారి పాదాలు, ఇరిగేషన్ స్థలంలో నిలుపుకుని దేవస్థాన బస్సుల్లో కొండపైకి చేరుకున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొండపై ఎక్కువ రద్దీ కనిపించింది. భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థాన అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయగా, భక్తుల దాహార్తిని తీర్చడానికి మినరల్ వాటర్‌తో పాటు మజ్జిగను పంపిణీ చేశారు. ఆలయ ఈవో భ్రమరాంబ క్యూలైన్లను పర్యవేక్షించగా, అన్ని శాఖల ముఖ్య అధికారులకు ఆలయ ప్రాంగణంలో విధులను కేటాయించారు. ఆర్జిత సేవల్లోనూ పెద్ద ఎత్తున ఉభయదాతలు పాల్గొన్నారు. ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, చండీహోమం, శాంతి కల్యాణంతో పాటు సాయంత్రం పంచహారతుల సేవలోనూ పెద్ద ఎత్తున ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

ధార్మిక చింతన పెరగాలి



అనుగ్రహభాషణం చేస్తున్న శంకరవిజయేంద్రసరస్వతి

విజయవాడ కల్చరల్: సమాజంలో ధార్మిక చింతన పెరగాలని, యువత నియమబద్ధ జీవితం గడపాలని కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. పీబీ సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యాన శనివారం మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో స్వామి అనుగ్రహభాషణం చేశారు. భారతీయ ఏకాత్మకత ధర్మవిచక్షణతోనే ఇది సాధ్యమన్నారు. విద్యతోపాటు, వినయం, చిత్తశుద్ధి, ఏకాగ్రతతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చెప్పారు.అందరికీ విద్య అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. మోక్ష మార్గంపై అవగాహన పెంచుకోవాలని భక్తి మార్గాన్ని ఎన్నుకొని జీవిత మార్గాన్ని మార్చుకోవాలని పేర్కొన్నారు. పురాణాలు, ఇతిహాసాలు సనాతన సంప్రదాయాలను తెలుసుకోవాలన్నారు. సిద్ధార్థ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కళాపీఠం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు నాగభూషణరావు, కళాపీఠం కార్యదర్శి బీవీఎస్ ప్రకాష్ పాల్గొన్నారు. వేదపండితులు శంకర విజయేంద్ర స్వామికి స్వాగతం పలికారు. భక్తుల సందేహాలకు స్వామి సమాధాన మిచ్చారు. సిద్ధార్థ విద్యాసంస్థల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మ.. హరికథ

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



కోట సచ్చిదానంద శాస్త్రిని సత్కరిస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ కల్చరల్: తెలుగువారి ఆత్మ.. హరికథ అని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. డాక్టర్ దమ్మాలపాటి రామారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్న హరికథా కళాకారుడు కోట సచ్చిదానంద శాస్త్రికి విజయవాడ సత్యనారాయణపురంలోని సీతారామ కల్యాణ మండపంలో శనివారం రాత్రి సత్కార కార్యక్రమం నిర్వహించారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ కవులు కళాకారులను గుర్తించి ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని చెప్పారు. హరికథకు ప్రాధాన్యమివ్వాలన్నారు. శాతవాహన కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రమాసత్యనారాయణ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించాలన్నారు. తెలుగు సంస్కృత అకాడమీ సభ్యులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ మాట్లాడుతూ హరికథా పితామహుడిగా ఆదిభట్ల నారాయణదాసును భావిస్తారని ఇటీవల కాలంలో హరికథకు పునరుజ్జీవం తీసుకువచ్చిన కథకులు కోట సచ్చిదానంద శాస్త్రి అని తెలిపారు. సంగీత సాహిత్యాల మేలి కలయిక కోట వారి హరికథాగానమని చెప్పారు. మాజీ మేయర్ జంధ్యాల శంకర్ మాట్లాడుతూ కోటవారి హరికథను అనేక సార్లు వినే అవకాశం కలిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దమ్మాలపాటి రామారావు మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు దమ్మాలపాటి చంద్రశేఖర్, డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ వీఎస్‌డీఎస్ మూర్తి, హరికథా భాగవతార్ బుర్రా పద్మనాభశాస్త్రి పాల్గొన్నారు.

డ్రెయిన్‌లోకి దూసుకెళ్లిన ప్రైవేటు స్కూల్ బస్సు



కోదూరు: ప్రైవేటు స్కూల్ బస్సు అదుపుతప్పి డ్రెయిన్‌లోకి దూసుకెళ్లిన ఘటన శనివారం మండలంలోని వికొత్తపాలెం సమీపంలో చోటుచేసుకుంది. ఎదురుగా వెళ్తున్న ఆటోను ఓవర్‌టేక్ చేసేందుకు బస్సు డ్రైవర్ ప్రయత్నించడంతో ఈ ప్రమాదం జరిగింది. అవనిగడ్డకు చెందిన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బస్సు డ్రైవర్ శనివారం ఉదయం పిల్లలను ఎక్కించుకొని బయలుదేరాడు. మితిమీరిన వేగంతో బస్సు నడపటంతో డ్రెయిన్‌లోకి బస్సు దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది విద్యార్థులు ఉన్నారు. ఎవ్వరికీ ఏ విధమైన ప్రమాదం జరగలేదు. కానీ ఒక్కసారిగా బస్సు కుదుపునకు గురికావడంతో అందులోని విద్యార్థులంతా ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విద్యార్థులను పట్టించుకోకుండా బస్సులోనే ఉంచి డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. సమీపంలోని వారు గమనించి విద్యార్థులను బస్సులో నుంచి బయటకు తీశారు. ఘటన ప్రదేశంలో 33 కేవీ విద్యుత్ లైన్ ఉంది. పెద్ద ప్రమాదమే తప్పింది.

గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

మంత్రి జోగి రమేష్, ఎంపీ బాలశౌరి



సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రి జోగి రమేష్

గూడూరు: రాష్ట్రంలో కార్పొరేట్ సంస్థలకు ధీటుగా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గూడూరులో నాబార్డు నిధులు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రి జోగి రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ గతంలో ఆసుపత్రుల్లో కనీస వసతులు లేక ప్రాథమిక వైద్య చికిత్సలు కూడా లభించని పరిస్థితి ఉండేదన్నారు. ఫలితంగా అత్యవసర వైద్య సేవల కోసం మచిలీపట్నం గానీ, విజయవాడ గానీ పరిగెత్తాల్సి వచ్చేదన్నారు. కానీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. బందరు పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మచిలీపట్నంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య పరికరాలు సమకూర్చడానికి రూ.10 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. దీంతో గూడూరు ఆసుపత్రిలో రూ.50 లక్షలతో అత్యాధునిక బ్లడ్ ఎనలైజర్లు, అత్యవసర వైద్య సేవలు అందించే క్యాజువాలిటీ వంటి వసతులు ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గొరిపర్తి రవికుమార్, బూరగడ్డ రమేష్ నాయుడు, తలుపుల వెంకట కృష్ణారావు, కారుమంచి కామేశ్వరరావు, లింగం సులోచనారాణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తిన త్రినాథ్, ఎం.ఎ.సలీమ్, వైద్యాధికారిణి కె.జ్ఞానరత్న తదితరులు పాల్గొన్నారు.

నలుగురు గంజాయి విక్రేతలు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మహబూబ్ బాషా

చల్లపల్లి: గంజాయి విక్రయాలు అరికట్టేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు అవనిగడ్డ డీఎస్పీ మహమ్మద్ మహబూబ్ బాషా తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చల్లపల్లి, నాగాయలంకలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న నలుగురిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మొవ్వ మండలం వేములమడ శివారు కుంపటిగూడెంకు చెందిన కొండపల్లి నాని, మల్లవోలుకు చెందిన పరసా జయదుర్గ, పూల రాంబాబు పాడేరు నుంచి గంజాయి తెచ్చి చల్లపల్లి, మొవ్వ, ఘంటసాల పరిసర గ్రామాల్లో విక్రయిస్తున్నారు. ఇక్కడి వారిని గంజాయికి బానిసలుగా మార్చుతున్నట్లు గుర్తించి, వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. వీరిలో కొండపల్లి నాని, పరసా జయదుర్గ జాతీయ రహదారి -216పై చల్లపల్లి మండలం పాతమాజేరు వద్ద ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 2,200 గ్రాముల గంజాయి, రూ.350 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్‌గా పని చేస్తూ పాడేరు నుంచి వీరికి గంజాయి చేరవేస్తున్న పూల రాంబాబును పట్టుకోవాల్సి ఉందన్నారు. నాగాయలంక బస్టాండ్ వెనుక కరకట్ట వద్ద బాపట్ల జిల్లా పిరాటిలంకకు చెందిన కొక్కిలిగడ్డ కోటేశ్వరరావు, అవనిగడ్డ గ్రామానికి చెందిన తుమ్మా లంకయ్య గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి 1,160 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిని గంజాయి నియంత్రణ చట్టం కింద అరెస్ట్ చేసి కోర్టుకు తరలించనున్నట్లు పేర్కొన్నారు. గంజాయి విక్రేతలను పట్టుకున్న చల్లపల్లి, అవనిగడ్డ సీఐలు బి.భీమేశ్వర రవికుమార్, జి.శ్రీనివాసు, చల్లపల్లి, నాగాయలంక ఎస్‌ఐలు సీహెచ్.చిన బాబు, ఎం.సుబ్రహ్మణ్యంలకు జిల్లా ఎస్పీ రివార్డు అందించనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ఇబ్రహీంపట్నం: ఫెర్రీ వద్ద కృష్ణానదిలో గుర్తు తెలియని యువకుడి మృత దేహాన్ని పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. నదిలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. మృతుడికి సుమారు 33 ఏళ్ల వయస్సు, 5.8 అడుగుల ఎత్తు ఉన్నట్లు గుర్తించారు. మెడ వెనుక భాగంలో పుట్టుమచ్చ ఉంది. చామనచాయి రంగులో బ్లాక్ కలర్ జీన్స్‌ప్యాంటు, గ్రే కలర్ టీషర్ట్ ధరించి ఉన్నాడు. వీపుపై గాయాలు ఉన్నాయి. ఆచూకీ తెలిసిన వారు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ శ్రీను కోరారు.

ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతం

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో శనివారం పదో తరగతి ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 143 కేంద్రాల్లో 20,039 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 19,803 మంది పరీక్ష రాశారు. 236 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డీఈవో తాహెరాసుల్తానా ఏడు పరీక్షా కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద సభ్యులు 34 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

సాగరతీరంలో యువకుడు గల్లంతు



గల్లంతైన యువకుడు హర్షవర్ధన్



హర్షవర్ధన్‌తో కలిసి బీచ్‌కు వచ్చిన స్నేహితులు

కోడూరు: స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు హంసలదీవి సాగరతీరానికి వచ్చిన యువకుడు ప్రమాదవశాత్తు సంగమం ప్రాంతంలో గల్లంతయ్యాడు. ఎస్‌ఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పెనమలూరు మండలానికి చెందిన ఏడుగురు స్నేహితులు హర్షవర్ధన్ (20), కె.హిమసుందర్, ఎ.ఉమామహేశ్వరరావు, ఎల్.సుధీర్‌కుమార్, జి.రాజు, సాయి మణికంఠ, ఎం.రవికుమార్ మూడు ద్విచక్ర వాహనాలపై శనివారం పాలకాయతిప్ప బీచ్ వద్దకు వచ్చారు. సాయంత్రం అక్కడ నుంచి సాగర సంగమం వద్దకు వెళ్లారు. హర్షవర్ధన్ నడుపుతున్న ద్విచక్రవాహనం ఇసుకలో కూరుకుపోయింది. దీంతో వాహనాన్ని అక్కడే వదిలేసి చేతులు, కాళ్లు కడుక్కునేందుకు సాగర సంగమంలో దిగాడు. లోతు ఉంటుందని గమనించని హర్షవర్ధన్ కొద్దిగా నీటిలో ముందుకు వెళ్లి గల్లంతయ్యాడు. తోటి స్నేహితులు చూస్తుండగానే నీటిలో మునిగిపోయాడు. ఒడ్డున ఉన్న వారంతా కేకలు వేశారు. విషయం తెలుసుకున్న పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు హర్షవర్ధన్ కోసం వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో కోడూరు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్‌ఐ రాజేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మత్స్యకారుల సహాయంతో మూడు బృందాలుగా విడిపోయి గాలింపు చేపట్టామని చెప్పారు. గల్లంతైన యువకుడు పెనమలూరులో బోరు పనులు చేసుకుంటాడని, తండ్రి తాపీమేస్త్రీగా పని చేస్తాడని ఎస్‌ఐ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గోనె సంచిలో మూటకట్టిన మృతదేహం గుర్తింపు

జయంతిపురం(జగ్గయ్యపేట): గోనె సంచిలో మూట కట్టిన మృతదేహాన్ని శనివారం చిల్లకల్లు పోలీసులు గుర్తించారు. గ్రామంలోని కెమికల్ కర్మాగారానికి వెళ్లే రహదారి పక్కన దుర్వాసన వస్తుందంటూ చిల్లకల్లు ఎస్‌ఐ దుర్గాప్రసాద్‌కు ఉపాధి హామీ పథకం కూలీలు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు వచ్చిన ఎస్‌ఐ ఆ ప్రాంతంలో మట్టిలో పూడుకుపోయి ఉన్న గోనె సంచిని గుర్తించారు. అందులో సుమారు 35 ఏళ్ల వయసున్న వ్యక్తికి చేతులు, కాళ్లకు తాడుతో కట్టి ఉండటాన్ని గమనించారు. హత్య చేసి ఇక్కడ పాతపెట్టారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు తవ్వటంతో మృతదేహం వెలికి వచ్చి దుర్వాసన వస్తుండటంతో గుర్తించామని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రంథాలయ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

పటమట(విజయవాడతూర్పు): గ్రంథాలయ శాస్త్రంలో సర్టిఫికెట్ కోర్సు (సీఎల్‌ఎస్‌సీ)కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ రావి శారద శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హతతో 18 ఏళ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఐదు నెలలపాటు జరిగే ఈ శిక్షణ తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో ఉంటుందని చెప్పారు. ఇంటర్మీడియెట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్లు పాటిస్తూ సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. ఇది రెగ్యులర్ కోర్సని, శిక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సర్టిఫికెట్లను అభ్యర్థులకు అందిస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్‌ఏపీఎల్‌ఏడాట్‌కోడాట్‌ఇన్ వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతోపాటు అభ్యర్థుల విద్యార్హత జిరాక్స్ కాపీలను జతచేసి బెంజిసర్కిల్ వద్ద ఉన్న సర్వోత్తమ గ్రంథాలయంకు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించాలన్నారు. వివరాలకు 7995313148, 9290670671 నంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నిమ్మకూరు (పామర్రు): ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం, 6, 7, 8 తరగతుల్లో మిగిలిన ఖాళీల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్, నిమ్మకూరు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రదీప్‌కుమార్ శనివారం తెలిపారు. నిమ్మకూరులో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మే 20వ తేదీన ఉదయం 10–12 గంటల వరకు ప్రవేశపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత జిల్లా కేంద్రాల్లో కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు హెచ్‌టీటీపీఎస్://ఏపీఆర్‌ఎస్.ఐఎన్‌లో ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

నలందలో ప్రాంగణ ఎంపికలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): నలంద డిగ్రీ కళాశాలలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు శనివారం ప్రాంగణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఐసీఐ ఇంటర్వ్యూలకు 70 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 8 మంది ఉద్యోగార్హత సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. నివాబూపా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఇంటర్వ్యూలకు 60 మంది హాజరు కాగా, వారిలో 30 మంది ఎంపికయ్యారన్నారు. వారికి కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.చంద్రగిరి, కమ్యూనికేషన్ స్కిల్స్ హెచ్ఓడీ బి.రజనీప్రదీప పర్యవేక్షించారు.

ఎస్ఐ శ్రీనివాస్ ఔదార్యం



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఎస్ఐ సేనాపతి శ్రీనివాస్ ఔదార్యం చూపారు. పాయకాపురం చెరువులో ఇటీవల ప్రమాదవశాత్తు పడి మృతిచెందిన బాలుడి కుటుంబ సభ్యులను నున్న ఎస్ఐ శనివారం పరామర్శించారు. నిరుపేద కుటుంబం కావడంతో వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యం, ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎస్ఐ అందించారు. ఎస్ఐ సేనాపతి శ్రీనివాస్‌ను నార్త్‌జోన్ ఏసీపీ రవికాంత్, నున్న సీఐ కె.శ్రీనివాస్ అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

కంకిపాడు: పట్టణంలోని ప్రధాన సెంటరులో చెన్నకేశవస్వామి దేవస్థానం భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలయ ఆచార్యులు హరిబాబు, స్థానిక ప్రతినిధులు శేగు నరసింహారావు, మారం వెంకట అయోధ్యరామారావు, గ్రంధి సత్యనారాయణ, గ్రంధి రామకృష్ణ, చెక్కా ఆనంద్, నంది కేశవరావు, విస్సంశెట్టి మురళీకృష్ణ, మానేపల్లి సాయి పాల్గొన్నారు.

రక్తహీనతను నివారించండి

పెనమలూరు: రక్తహీనతను నివారించాలని, వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా అమలు చేయాలని ఆరోగ్య విద్య విస్తరణ అధికారి బోళ్ల శివసాంబిరెడ్డి అన్నారు. ఎనీమియా ముక్తి భారత్, జాతీయ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం క్షేత్ర స్థాయిలో అమలు జరుగుతున్న తీరుపై ఆయన శనివారం పెనమలూరు, కానూరు సచివాలయాల పరిధిలో పరిశీలించి వివరాలు సేకరించారు. రక్తహీనత నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఐరన్ మాత్రలు, సిరప్ సక్రమంగా పంపిణీ చేసి గర్భిణులు, తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు కూడా అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో సక్రమంగా వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్లు పురుషోత్తమరాజు, జి.రామ్‌కుమార్, కెవి.రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

ఉయ్యూరు: రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని 8వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ అన్వర్ బేగ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 500 మంది ముస్లిం మహిళలకు రంజాన్ జకాత్‌ను శనివారం పంపిణీ చేశారు. కౌన్సిలర్ బేగ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది రంజాన్ మాసంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ఈ ఏడాది రూ.3 లక్షలు విలువైన జకాత్(తోఫా) పంపిణీ చేపట్టామన్నారు. దళిత ఐక్యవేదిక వ్యవస్థాపకుడు పినమాల నాగకుమార్ మాట్లాడుతూ పేద మహిళలకు చీరలు, దుప్పట్లు, పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. బేగ్ సతీమణి సుల్తానా రజియా బేగం, నాయకులు కొక్కిలిగడ్డ ప్రదీప్, తిరుమలరావు పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు

కంకిపాడు: డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం వృద్ధులకు ఆలంబనగా నిలుస్తుందని ఉప్పలూరు పీహెచ్‌సీ ఆప్తాలమిక్ ఆఫీసర్ వీవీ రాజేష్‌కుమార్ అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు సబ్ సెంటరులో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం శనివారం నిర్వహించారు. 60 ఏళ్లు నిండిన 75 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, మందులు అందించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది వై.ఝాన్సీకుమారి, జి.అనిత, ఐఎస్‌బిఎస్ కుమారి, కె.స్వరూప పాల్గొన్నారు.

మిద్దె తోటల పెంపకంపై శ్రద్ధ చూపాలి

కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



కలెక్టర్ ఢిల్లీరావుకు పుస్తకం అందజేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ ఈస్ట్ కార్యదర్శి నాగభూషణం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నగరంలో మిద్దె తోటల పెంపకంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. మిద్దె తోటల పెంపకం ద్వారా పండ్లు, ఆకు కూరలను స్వయంగా పండించి వినియోగించడం ద్వారా పూర్తి పౌష్టికాహారాన్ని పొందగలుగుతారన్నారు. మిద్దె తోటల పెంపకంపట్ల ప్రజలు మరింత ఆసక్తి చూపాలని కలెక్టర్ కోరారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ కార్యదర్శి సుంకర నాగభూషణం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును ఆయన కార్యాలయంలో శనివారం కలిసి తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన మిద్దె తోట పెంపకం పుస్తకాన్ని బహూకరించారు.

రసాయన ఎరువుల వినియోగంతో అనారోగ్యం..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు దైనందిన జీవితంలో రకరకాల ఒత్తిళ్లు, ఉద్యోగ, వ్యాపార, కుటుంబ బాధ్యతల కారణంగా తాము తీసుకునే ఆహార పదార్థాలపై శ్రద్ధ చూపడం లేదన్నారు. జంక్ ఫుడ్స్, కల్తీ ఆహార పదార్థాలను తీసుకోవడంతో పాటు అధిక మోతాదులో రసాయన ఎరువులను ఉపయోగించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను తీసుకోవడం వలన అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పారు. నగర వాసులు వ్యాపార ప్రదేశాలు, బాల్కనీలు, టెర్రస్‌లపై ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు పండించేందుకు ముందుకు రావాలన్నారు. గ్రామాల్లో పెరటి తోటల మాదిరిగా పట్టణాల్లో మిద్దె తోటల పెంపకంపై ప్రజలు ఆసక్తి చూపాలన్నారు. ఇటీవల నగరంలో సుమారు 150 మంది మిద్దె తోటల ద్వారా పండ్లు, కూరగాయలు ఆకుకూరలను పండిస్తున్నారన్నారు. ఎవరికి వారు కనీసం వారి కుటుంబ అవసరాలకు సరిపడా కూరగాయలు ఆకుకూరలను స్వయంగా పండించి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. రఘోత్తమరెడ్డి రాసిన మిద్దె తోట పెంపకం పుస్తకం ఔత్సాహికులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

వైఎస్సార్ సీపీకి పెరుగుతున్న ఆదరణ

5వ డివిజన్‌లో ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం



వృద్ధురాలి సమస్యను తెలుసుకుంటున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడతూర్పు): ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజా క్షేత్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 5వ డివిజన్ పరిధిలోని గుణదల గంగిరెద్దుల దిబ్బ కొండ ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సఫలీకృతమయ్యారన్నారు. సీఎం రూపొందించి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిస్తాయని అభిప్రాయపడ్డారు.

తూర్పులో జెండా ఎగురవేస్తాం..

సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలుస్తారని అవినాష్ చెప్పారు. 2024లో జరిగే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఉన్నా లేనట్లే వ్యవహరించారని ఎద్దేవా చేశారు. దీనికి తోడు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తామే చేస్తున్నట్లుగా గద్దె షో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ఈ సారి తూర్పులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని స్పష్టం చేశా రు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేద్కర్, డివిజన్ అధ్యక్షుడు మట్టా ప్రసాద్, లామ్ కిరణ్, రామస్వామి పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయుడి సస్పెన్షన్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పదో తరగతి పరీక్ష విధులకు హాజరు కాకుండా, అధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ డీఈఓ సీవీ రేణుక ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని ఎంఏఎంసీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో గణితం స్కూల్ అసిస్టెంట్‌గా ఎస్‌కే రియాజుద్దీన్ పనిచేస్తున్నాడు. ఆయనను పదో తరగతి పరీక్షలకు సత్యనారాయణపురంలోని భాష్యం ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం డిపార్ట్‌మెంటల్ అధికారిగా నియమించారు. షెడ్యూల్ ప్రకారం శనివారం పదో తరగతి ఇంగ్లిషు సబ్జెక్ట్ పరీక్ష నిర్వహించారు. రియాజుద్దీన్ శనివారం సెలవుగా భావించి పరీక్ష విధులకు హాజరు కాలేదు. ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ముందస్తు అనుమతి తీసుకోలేదు. పైగా అధికారులకు పదో తరగతి పరీక్ష లేదని సమాధానం ఇచ్చాడు. దీంతో పరీక్ష కేంద్రం వద్ద కొంత గందరగోళం జరిగింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు రియాజుద్దీన్‌ను సస్పెండ్ చేశారు.

ముందస్తు పన్ను చెల్లింపులపై 5 శాతం రాయితీ

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థకు 2023–24 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై ముందస్తు చెల్లింపులపై 5 శాతం రాయితీ ఇస్తున్నట్లు వీఎంసీ డెప్యూటీ కమిషనర్(రెవెన్యూ) డి.వెంకటలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ నెల 30వ తేదీలోపు ముందస్తు పన్ను చెల్లిస్తే రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోని నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

సాహితీ కళారంగాల వేదిక విజయవాడ



మాట్లాడుతున్న శంకరరావు, వేదికపై ఆచార్య ఎస్వీ సత్యనారాయణ తదితరులు

విజయవాడకల్చరల్: సాహితీ కళా రంగాల వేదిక విజయవాడ అని హనుమంతరాయ గ్రంథాలయం అధ్యక్షుడు డోగిపర్తి శంకరరావు అన్నారు. గాంధీనగర్‌లో ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన హనుమంతరాయ గ్రంథాలయ కళావేదిక ప్రారంభోత్సవానికి ఆయన శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ హనుమంతరాయ గ్రంథాలయాన్ని ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. రూ.30 లక్షలతో ఆడిటోరియాన్ని ఆధునీకరించామని, కళాకారులకు కళాసంస్థలకు అందుబాటులోకి తీసువచ్చామని, గ్రంథాలయానికి, కళావేదికకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. కళావేదికను ఆచార్య ఎస్వీ సత్యనారాయణ ప్రారంభించారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. విలువతో కూడిన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రంథాలయ ఆధునిక భవనాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావి శారద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పరిశోధకులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, వంశీరామరాజు, డాక్టర్ కె.ధర్మారావు, నల్లూరి వెంకటేశ్వర్లు, రంగస్థల నటుడు సంజీవి పాల్గొన్నారు. అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

17న వాహనాల బహిరంగ వేలం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 17వ తేదీ ఉదయం 9 గంటలకు సీతారామపురంలోని విజయవాడ వెస్ట్ ఎస్ఈబీ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ ఈ.స్వరాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 4 వాహనాలకు వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగా ఉన్నవారు ఈ నెల 17వ తేదీ నిర్వహించే వేలంలో పాల్గొవాలన్నారు. వేలంలో పాడుకున్న నగదుకు అదనంగా 18 శాతం జీఎస్టీ చెల్లించాలని చెప్పారు. ఈఎండీ కింద టూవీలర్స్‌కు రూ.5 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. ఆ మొత్తాన్ని పాట అనంతరం తిరిగి చెల్లిస్తామన్నారు. పూర్తి వివరాలకు 94409 02455, 99595 10446 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

తమ్మిన పోతరాజు సేవలు అపూర్వం



నివాళులర్పిస్తున్న నగరాల సంఘం నాయకులు

వన్‌టౌన్(విజయవాడ): మాజీ శాసన సభ్యుడు, కార్మిక నేత తమ్మిన పోతరాజు విజయవాడ నగరానికి అందించిన సేవలు అపూర్వమని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో తమ్మిన పోతరాజు 41వ వర్ధంతి కార్యక్రమాన్ని కేటీ రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. పోతరాజు జీవితం నేటి తరం నాయకులకు ఆదర్శం కావాలన్నారు. పార్టీ నగర కమిటీ సభ్యుడు సింగరాజు సాంబశివరావు అధ్యక్షత వహించగా, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి శంకర్, నాయకులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, తాడి పైడియ్య, ఎం.సాంబశివరావు, పి.దుర్గాంబ, డీవీ రమణబాబు, కొట్టు రమణారావు, పేరయ్య, వీరయ్య, భబూరతి, సీతారామయ్య పాల్గొన్నారు. పోతరాజు వర్ధంతి కార్యక్రమాన్ని నగరాల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్, నగరాల సాధకర సమితి ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా నిర్వహించాయి. నగరాల కుల పెద్దలు, యువజన సంఘం నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, తొలుత కామ్రేడ్ తమ్మిన పోతరాజుకు నివాళులర్పించారు. పోతరాజు సేవలను కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ కొనియాడారు. కార్యక్రమంలో పోతిన మహేష్, తమ్మిన హేమంత్ కుమార్, మరుపిళ్ల తిరుమలేష్, రాంపిళ్ల శ్రీనివాసరావు, రాళ్లపూడి మాధవ్, మజ్జి శ్రీనివాసరావు, అద్దూరి శ్రీరామ్, గుజ్జారి అమర్ పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అదనపు కట్నం కోసం వివాహితను వేధింపులకు గురి చేస్తున్న అత్తింటి వారిపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట ఆంజనేయ వాగు ప్రాంతానికి చెందిన బంకా అలేఖ్యకు 2020లో వెంకట నాగ సంపత్‌కుమార్‌కు ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు. వివాహ సమయంలో కట్నం, ఇతర లాంఛనాలు ఇచ్చారు. అయితే కొంతకాలం తర్వాత ఆడపిల్ల పుట్టడంతో అత్తింటి వారు వేధింపులకు అధికమయ్యాయి. పుట్టింటికి వెళ్లి అదనంగా డబ్బులు తీసుకురావాలని ఇబ్బందులకు గురి చేయడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మహిళపై దాడి ఘటనలో కేసు నమోదు

పెనమలూరు: పోరంకిలో మహిళపై ఆమెతో కలిసి ఉండే వ్యక్తి దాడి చేయటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ ఎం.కిషోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం పోరంకి బీజేఆర్‌నగర్‌లో బి.సౌజన్య తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. ఆమె గత 15 సంవత్సరాలుగా ఫణికుమార్ అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉంది. వీరికి బాబు ఉన్నాడు. అయితే ఫణికుమార్ మరో వివాహం చేసుకుని సౌజన్యకు దూరంగా తాడిగడపలో ఉంటున్నాడు. ఈ నెల 4వ తేదీన సౌజన్య తాడిగడపలో ఉన్న ఫణికుమార్ వద్దకు వెళ్లగా గొడవ జరిగింది. కాగా శుక్రవారం చర్చికి వెళ్లి ఇంటికి వచ్చి పడుకున్న సమయంలో సౌజన్యపై ఫణికుమార్ బీరు సీసాతో దాడి చేశాడు. ఈ ఘటనలో సౌజన్యకు గాయాలు అవ్వటంతో ఆమెను విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న స్టేట్‌ట్యాక్స్ డెప్యూటీ కమిషనర్ నటాషు, ప్రిన్సిపాల్ పద్మజ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిరంతరం ధైర్యం కోల్పోకుండా నెరవేరే వరకూ శ్రమించాలని స్టేట్ ట్యాక్స్(జీఎస్టీ) డెప్యూటీ కమిషనర్ టీఎస్‌బీ నటాషు అన్నారు. పిన్నమనేని పాలిక్లినిక్‌రోడ్డులోని నలంద విద్యానికేతన్ సెకండరీ విభాగంలో కౌన్ ది టాలెంట్ 2022–23 కార్యక్రమం శనివారం ఉత్సాహ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నటాషు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో పాటు, అన్ని రంగాల్లో రాణించి విశేషమైన ప్రతిభ చూపాలన్నారు. క్రమశిక్షణ, పుస్తక పఠనం అనేవి విద్యార్థి పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ.. విద్యార్థిగా ఉన్న సమయం చాలా విలువైనదని, గడిచిన కాలాన్ని, విద్యార్థి జీవితాన్ని తిరిగి పొందలేమన్నారు. ఉపాధ్యాయులు సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. పలు పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, బెస్ట్ హౌస్, బెస్ట్ క్లాస్ వివిధ కేటగిరిల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా



కంచికచర్ల మసీద్ కమిటీకి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో మసీదుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. కంచికచర్లలోని మసీద్ కమిటీ పెద్దలు శనివారం ఎమ్మెల్సీ రుహుల్లాను సింగ్‌నగర్‌లోని తన కార్యాలయంలో కలిశారు. రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని ఆయనకు ప్రత్యేకంగా ఆహ్వానాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్సీ ఎండీ కరీమున్నీసా పేరు మీద మసీద్ అభివృద్ధి పనుల కోసం ఆయన రూ.50 వేలను కమిటీ పెద్దలకు అందించారు. మసీదులు, దర్గాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి జగనన్న అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని ఎమ్మెల్సీ రుహుల్లా తెలిపారు.

యూపీహెచ్‌సీకి వెలంపల్లి ఫౌండేషన్ ఏసీల వితరణ



యూపీహెచ్‌సీకి ఏసీలను అందజేస్తున్న వెలంపల్లి సాయి అశ్విత

భవానీపురం(విజయవాడపశ్చిమ): చిట్టినగర్ 47వ డివిజన్ పరిధిలో వీఎంసీ సర్కిల్–1 కార్యాలయం వెనుక నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి(యూపీహెచ్‌సీ) వెలంపల్లి ఫౌండేషన్ రెండు ఎయిర్ కండిషనర్లను వితరణ చేసింది. ఈ యూపీహెచ్‌సీ ప్రారంభోత్సవానికి ఇటీవల విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావును రెండు ఎయిర్ కండిషనర్లు కావాలని కోరారు. ఈ నేపథ్యంలో శనివారం వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వెలంపల్లి సాయి అశ్విత రెండు ఏసీలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసినికి అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి అశ్విత మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నాలుగు యూపీహెచ్‌సీలను విశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిందన్నారు. తన తండ్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సేవా స్ఫూర్తితో పేదల కోసం సేవలు అందించేందుకు తమ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వెలంపల్లి రాఘవ నరసింహారావు, కొనకళ్ల విద్యాధరరావు, కార్పొరేటర్లు గోదావరి గంగ, బాపతి కోటిరెడ్డి, నాయకులు గోదావరి బాబు, వెన్నం రజని, కూరాకుల నాగ, కామశ్ల జోజి, కె.కాశేశ్వరరాజు, చిచా బ్రదర్స్, కట్టా ఆంజనేయులు, దేవత్ మురళి నాయక్, గాలి దుర్గాప్రసాద్, యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

• నేత్రపర్వం.. నాట్య వేదం







విజయవాడ కల్చరల్: జేఎంఎస్ నాట్యవేద అకాడమీ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వేంకటేశ్వరరావు సంగీత కళాశాలలో చిన్నారుల కూచిపూడి నాట్య సంప్రదాయంలో ప్రదర్శించిన అంశాలు నేత్రపర్వంగా సాగాయి. జగం మనీషా చక్రవర్తి, శిరీషా చక్రవర్తి నృత్య దర్శకత్వంలో పూర్వరంగంతో ప్రారంభించి, నర్తన గణపతి, శివాష్టకం, బ్రహ్మాంజలి, వినాయక కౌతం, దశావతారాలు, మండూక శబ్దం, పంతములాడెదమా, సువీ సువ్వీ,సందెకాడ పుట్టినట్లు, ఛాయల పంట అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమాలను ప్రారంభించిన విశ్రాంత తెలుగు అధ్యాపకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ సంగీత, నృత్యాలతోనే ఇహపరాలు సాధ్యమన్నారు. నిరంతరం సాధనతో లలిత కళా ప్రదర్శనలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చెప్పారు. గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ జంగం సోదరీమణులు పంచకవ్యాలకు నృత్య దర్శకత్వం వహించారన్నారు. విశ్రాంత అధ్యాపకుడు వెన్నా వల్లభరావు ప్రతీ నెల నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. జేఎంఎస్ యోగభారతి, నిర్వాహకులు జంగం విజయకుమార్, శ్రీనివాస చక్రవర్తి నిర్వహించారు.

క్లుప్తంగా...

● తెలంగాణ

కలెక్టర్‌ను తనిఖీ చేసిన కానిస్టేబుల్!



కలెక్టర్ గౌతమ్‌ను తనిఖీ చేస్తున్న కానిస్టేబుల్

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా ఖమ్మం జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. అధికారులు, ఇన్విజిలేటర్లతో సహా ఎవరినీ సెల్‌ఫోన్లతో పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించడం లేదు. శనివారం ఖమ్మంలోని నారాయణ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసేందుకు కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను సైతం ఓ కానిస్టేబుల్ క్షుణ్ణంగా పరిశీలించాకే లోపలికి అనుమతించారు.

భద్రగిరికి పోటెత్తిన భక్తులు

- నిత్యకల్యాణంలో 276 జంటలు
- భద్రాద్రి ఆలయ చరిత్రలోనే రికార్డు



భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులుదీరారు. ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. కాగా, ప్రతిరోజూ బేడా మండపంలో నిర్వహించే స్వామివారి నిత్యకల్యాణ వేడుకలో ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయిలో 276 జంటలు పాల్గొనడం విశేషం. తద్వారా ఆలయానికి ఒక్కరోజే రూ.5 లక్షల ఆదాయం సమకూరింది.

కులవాదులకు బుద్ధి చెప్పడం ఖాయం

923వ రోజు రిలే దీక్షలో బహుజన నేతల హెచ్చరిక



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: బహుజనులను అణగదొక్కి అన్ని విధాలా ఇబ్బందులు పెట్టాలని చూస్తున్న కులవాదులకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 923వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. సీఆర్డీఏ చట్టంలో పొందుపరచిన విధంగానే రాజధాని ప్రాంతంలో 5 శాతం భూమిని పేదలకు కేటాయించేందుకు ప్రభుత్వం పక్కాగా చట్టసభల్లో నిర్ణయం తీసుకుందన్నారు. గెజిట్ ద్వారా అవసరమైన పనులు ప్రారంభిస్తే అడ్డుకునేందుకు బాబు అండ్‌కో కోర్టుల్లో తప్పుడు కేసులు వేయడం పేదలను అణగదొక్కడం కాదా అని ప్రశ్నించారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేస్తానని రైతులకు నమ్మబలికి.. గ్రాఫిక్స్‌తో మభ్యపెట్టి రూ.3.50 లక్షల కోట్లు అవినీతి చేసిన బాబు ఈ ప్రాంతంలో రైతులను నట్టేట ముంచాడన్నారు. ప్రజా రాజధాని అని చెబుతున్న చంద్రబాబు ఈ ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలిచ్చేందుకు ఎందుకు అడ్డుపడుతున్నాడో బహుజనులకు తెలియజేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే చంద్రబాబు నైజమని మండిపడ్డారు. నేడు సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బహుజనులకు 36 లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా ఇళ్లను నిర్మించి జీవన భద్రత కల్పిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

అవినీతి, కుటుంబ పాలన!



పరేడ్ గ్రౌండ్స్‌లోని బహిరంగ సభా వేదిక నుంచి వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి

▶ మొదటి పేజీ తరువాయి

వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు జాతికి అంకితంచేసి ప్రసంగించారు. ఎక్కడా నేరుగా బీఆర్ఎస్ సర్కార్, సీఎం కేసీఆర్ పేర్లను ప్రస్తావించకుండా.. పరోక్షంగా ఘాటు విమర్శలు చేశారు. ప్రధాని మోదీ ప్రసంగం ఆయన మాటల్లోనే.. తెలంగాణ అందరి అభివృద్ధి బాటలో నడవాలి. ఆజాదీకా అమృత్‌కాల్‌లో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి తెలంగాణ త్వరితగతిన అభివృద్ధి చెందడం చాలా ముఖ్యం. కుటుంబ పాలన, బంధుప్రీతి ఉన్నప్పుడు అవినీతి వృద్ధి చెందడం మొదలవుతుంది. తండ్రి, కొడుకు, కూతురు అధికారంలో ఉంటారు. ప్రతి ప్రాజెక్టు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిలో వారికి కుటుంబ స్వార్థమే ధ్యేయం. అన్నీ తమ నియంత్రణలోనే ఉంచుకోవాలని భావిస్తుంటారు. ఇలాంటి అక్రమాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలా వద్దా? మేం చేస్తున్న అవినీతి వ్యతిరేక పోరాటానికి తెలంగాణ ప్రజలు సహకరించాలి.

తిరుపతికి వందేభారత్ రైలు..

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని పెంచే అవకాశం నాకు వచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలు చెప్తున్నాను. రైల్వేలు, రోడ్డు కనెక్టివిటీ, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి రూ.11,300 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను చేపట్టాం. హైదరాబాద్‌ను తిరుపతితో కలిపే వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించాం. కొత్త ఎంఎంటీఎస్ సర్వీసులతో హైదరాబాద్, సికింద్రాబాద్, సమీప జిల్లాల్లోని లక్షలమంది పౌరులకు ప్రయోజనం చేకూర్చడంతోపాటు కొత్త వ్యాపార కేంద్రాలు, పెట్టుబడులకు ఊతమిచ్చేలా తెలంగాణకు రూ.600 కోట్లు కేటాయించాం. ఇక తెలంగాణలో పరిశ్రమలు, వ్యవసాయం రెండింటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. నేడు శంకుస్థాపన చేసిన/ప్రారంభించిన ప్రాజెక్టులు సులభ ప్రయాణం (ఈజ్ ఆఫ్ ట్రావెల్), సులభ జీవనం (ఈజ్ ఆఫ్ లివింగ్), సులభ వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను పెంచుతాయి. అలాగే, గత తొమ్మిదేళ్లలో తెలంగాణకు రైల్వే బడ్జెట్ పదిహేడు రెట్లు పెరిగింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రంలో హైవే నెట్‌వర్క్‌ను కూడా శరవేగంగా అభివృద్ధి చేస్తున్నాం. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు జాతీయ రహదారులు 2,500 కిలోమీటర్లలోపే ఉంటే.. ఇప్పుడు 5వేలకు పెరిగింది. ఇందుకోసం కేంద్రం రూ.35వేల కోట్లు ఖర్చుచేసింది.

● తెలంగాణ

కరెంట్‌కు 'సెంట్రల్' ఆంక్షలు!

రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ బకాయిలు కలిగి ఉండొద్దు

- గ్రీన్ ఎనర్జీపై పన్నులు, సెస్‌లు విధించరాదు
- అంతర్‌రాష్ట్ర క్రయవిక్రయాలకు అడ్డంకిగా మారరాదు
- నష్టాలు మిగలకుండా ఎప్పటికప్పుడు చార్జీలు పెంచాలి
- లేకుంటే సెంట్రల్ పూల్ నుంచి కేంద్రం కరెంట్ ఇవ్వదు
- కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ అధీనంలోని 'సెంట్రల్ పూల్'నుంచి కరెంట్‌ను రాష్ట్రాలకు కేటాయించే విషయంలో కేంద్ర విద్యుత్ శాఖ కొత్త ఆంక్షలు తెచ్చింది. విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లకు సబ్సిడీ బకాయిలను చెల్లించకపోయినా, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై పన్నులు విధించినా, అంతర్రాష్ట్ర విద్యుత్ క్రయవిక్రయాలకు అడ్డంకిగా మారినా ఆయా రాష్ట్రాలకు 'సెంట్రల్ పూల్'నుంచి కరెంట్ కేటాయించబోమని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ గత నెల 31న ఉత్తర్వులు జారీ చేసింది. రెగ్యులేటరీ ఆస్తులు కలిగిన రాష్ట్రాలకు సైతం సెంట్రల్ పూల్ నుంచి కరెంట్ కేటాయించబోమని తేల్చి చెప్పింది. ఓ ఆర్థిక సంవత్సరంలో వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అయ్యే మొత్తం వ్యయాన్ని వారి నుంచి బిల్లుల రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుగా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్లు టారిఫ్‌ను నిర్ణయించాల్సి ఉంటుంది. దీనికి విరుద్ధంగా ఈఆర్సీలు తక్కువ టారిఫ్‌ను నిర్ణయిస్తే డిస్కంలకు మిగిలే నష్టాలను విద్యుత్ రంగ పరిభాషలో రెగ్యులేటరీ అసెట్స్‌గా పేర్కొంటారు. ఏటేటా రెగ్యులేటరీ అసెట్స్ రూపంలో డిస్కంల నష్టాలు రూ.వేల కోట్లకు పేరుకుపోతుండటంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను తీసుకొచ్చింది. డిస్కంలకు నష్టాలు మిగలకుండా పెరిగే వ్యయానికి తగ్గట్టు ఏటేటా విద్యుత్ చార్జీలను పెంచాలని ఈ నిబంధన ద్వారా కేంద్రం స్పష్టం చేస్తోంది. జల, సౌర విద్యుత్ వంటి గ్రీన్‌ఎనర్జీ, అంతర్‌రాష్ట్ర క్రయవిక్రయాలపై పన్నులు, సెస్‌లను విధించే రాష్ట్రాలకు సెంట్రల్ పూల్ నుంచి కరెంట్‌ను కేంద్రం కేటాయించదు.

ఇకపై షరతులు పాటిస్తేనే కరెంట్

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్టీపీసీ, ఇతర కంపెనీలు ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం మేర దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ద్వారా రాష్ట్రాలకు కేంద్రం విక్రయిస్తోంది. మిగిలిన 20 శాతాన్ని ఎవరికీ కేటాయించని విద్యుత్ పేరుతో 'సెంట్రల్ పూల్'కింద తమ వద్దే ఉంచుకుంటుంది. ఉదాహరణకి రామగుండంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన విద్యుత్‌లో రాష్ట్రానికి 1,280 మెగావాట్ల(80 శాతం) విద్యుత్‌ను మాత్రమే రాష్ట్రానికి కేంద్రం కేటాయించింది. మిగిలిన 320 మెగావాట్ల(20 శాతం) విద్యుత్‌ను సెంట్రల్ పూల్ కింద తన వద్దే ఉంచుకుంది. రాష్ట్రాల నుంచి విజ్ఞప్తుల ఆధారంగా ఈ విద్యుత్‌ను తాత్కాలిక కేటాయింపులు చేస్తుంది. ఇకపై ఏదైనా రాష్ట్రం సెంట్రల్ పూల్ నుంచి విద్యుత్ కావాలని విజ్ఞప్తి చేస్తే ఆ రాష్ట్రం సంబంధిత అంశాలను పాటిస్తుందా? లేదా ? అని కేంద్రం పరిశీలిస్తుంది. ఒక వేళ పాటించడం లేదని గుర్తిస్తే సెంట్రల్ పూల్ నుంచి ఆయా రాష్ట్రాలకు విద్యుత్ కేటాయింపులు జరపదు.

రూ.కోట్లు కొల్లగొట్టిన ఐపీజీ రెంట్!

- రెట్టింపు సొమ్ము పేరుతో నల్లగొండ జిల్లాలో దోపిడీ
- మునుగోడు మండలం పలివెలలో మోసపోయిన ప్రజలు
- మొదట్లో తక్కువ మొత్తం పెట్టిన కొందరికి రెట్టింపుతో తిరిగి చెల్లింపు
- పెట్టుబడి పెట్టే వారి సంఖ్య వందలకు చేరడంతో కుచ్చుటోపీ

సాక్షి ప్రతినిధి, నల్లగొండ/మునుగోడు: సైబర్ మోసగాళ్లు ఐపీజీ రెంట్ యాప్ పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. పెట్టిన పెట్టుబడికి వారం రోజుల్లోనే రెట్టింపు వడ్డీ వస్తుందని ఆశ చూపించడంతో డబ్బులు పెట్టిన వందల మంది మోసపోయారు. హైదరాబాద్‌తోపాటు నల్లగొండ జిల్లాలోని పలివెలలో ఈ యాప్‌లో పెట్టుబడి పెట్టి డబ్బులు కోల్పోయిన బాధితులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. మొదట్లో ఒకరిద్దరుగా ఉన్నప్పుడు రెట్టింపు డబ్బులను తిరిగి పంపించిన యాప్ నిర్వాహకులు.. పెట్టుబడి పెట్టిన వారి సంఖ్య వందలకు చేరుకోవడంతో ముఖం చాటేశారు. ఐపీజీరెంట్.కామ్ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌ను మూసేశారు. దీంతో బాధితులు ఇప్పుడు పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమయ్యారు.

పలివెలకు ఎలా పాకిందంటే..

పలివెల గ్రామానికి చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లోని తన స్నేహితుడు పంపిన లింక్ ద్వారా ఐపీజీ యాప్‌లో 20 రోజుల కిందట రిజిస్టర్ చేసుకున్నాడు. హైదరాబాద్‌లో చాలా మంది పెట్టుబడి పెట్టారని, మంచి లాభం వస్తోందని తన స్నేహితుడు చెప్పడంతో అతను పలివెలకు వచ్చి ఈ విషయాన్ని తన స్నేహితులకు తెలియజేశాడు. దీంతో 15 రోజుల కిందట 10 మంది చేరారు. కొందరు రూ. 2వేలు, మరికొందరు రూ.5 వేలు, ఇంకొందరు రూ.10 వేల చొప్పున పెట్టుబడి పెట్టారు. అలా పెట్టిన వారికి వారం కిందటి వరకు చెప్పిన ప్రకారం వడ్డీతో పాటు అసలు జమ చేశారు. ఈ విషయం తెలిసి ఆ గ్రామంలో పలువురు ఒకరి తరువాత మరొకరు 150 మందికి పైగా రిజిస్టర్ చేసుకొని డబ్బులు పెట్టారు. గత శని, ఆదివారాల్లో రూ.30 వేలు పెట్టుబడి పెట్టిన వారికి అదనంగా రూ.30 వేలు కలిపి ఇస్తామని, వారం రోజులకు వడ్డీ రూ.27 వేలు కలిపి మొత్తంగా రూ.87 వేలు ఇస్తామని ఆశ చూపారు. దీంతో రూ.50 వేల నుంచి రూ.90 వేల చొప్పున పెట్టుబడి పెట్టారు. అయితే, మోసగాళ్లు ఈ నెల 5వ తేదీ నుంచి ముఖం చాటేశారు. ఫోన్ చేస్తే సమాధానం రావడం లేదు. యాప్‌ను, వెబ్‌సైట్‌ను మూసేశారు. దీంతో డబ్బులు పెట్టిన వారంతా ఆందోళన చెందుతున్నారు

రూ.80 వేలు పెట్టి మోసపోయా:
ఆనగంటి కృష్ణ, పలివెల

ఐపీజీలో పెట్టుబడి పెడితే అధిక వడ్డీ వస్తుందని ఆశపడి పది రోజుల కిందట చేరా. మొదట రూ. 2 వేలు పెట్టాను. వాటికి వడ్డీ, అసలు జమచేశారు. తిరిగి రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున పెట్టా. అవీ వచ్చాయి. గత శనివారం రూ.30 వేలు, రూ. 50 వేలు పెడితే పెట్టిన నగదుకు డబుల్ వస్తాయని ఆశ చూపించారు. దీంతో రూ.80 వేలు పెట్టాను. ఆ తరువాత యాప్ ఓపెన్ కావడం లేదు.

రూ.లక్షకు పైగా పోయాయి :
రూపని బాలరాజు

మా గ్రామంలో చాలా మంది ఐపీజీలో చేరడంతో నేనూ వారం కిందట చేరాను. అందరిలాగే నేను మొదట్లో కొద్ది మొత్తం పెట్టాను. అవి రావడంతో రూ. 1 లక్షకు పైగా పెట్టాను. ఆ తరువాత మూడు రోజుల నుంచి యాప్ ఓపెన్ కావడం లేదు. ఐపీజీ ఏజెంట్ నంబరుకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తోంది.

జిల్లా వార్తలు

ప్రశాంతంగా పది పరీక్షలు

- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- విధులకు హాజరు కాని ఉపాధ్యాయుడి సస్పెన్షన్



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, డీఈవో రేణుక

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశాంత వాతావరణంలో సాగుతున్నాయి. మూడో పరీక్షగా శనివారం ఇంగ్లిష్ సబ్జెక్ట్ పరీక్ష జరిగింది. జిల్లాలో 154 కేంద్రాలలో నిర్వహించే ఇంగ్లిష్ పరీక్షకు 27396 మంది హాజరు కావాల్సి ఉండగా 27163 మంది విద్యార్థులు హాజరయ్యారు. 233 మంది గైర్హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు విజయవాడ నగరంలోని నిర్మల హైస్కూల్, కోనేరు బసవపున్నయ్య బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా రాత్రి వేళలో విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ అధికారులను ఆదేశించామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు.

మొబైల్ ఫోన్‌ను డిపాజిట్ చేసిన కలెక్టర్..

కేంద్రాలను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్, డీఈవో సీవీ రేణుకల మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు డిపాజిట్ చేసుకున్నారు. తొలుత నిర్మల హైస్కూల్ చేరుకున్న జిల్లా కలెక్టర్ వద్ద నుంచి బందోబస్తు నిర్వహిస్తున్న పటమట పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎం రామకృష్ణారావు మొబైల్ ఫోన్‌ను డిపాజిట్ చేసుకున్నారు. పడమట కోనేరు బసవపున్నయ్య బాలుర ఉన్నత పాఠశాలలో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎం.రంగనాథుడు జిల్లా కలెక్టర్ డీఈవో మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేయాలని కోరగా వెంటనే మొబైల్ ఫోను డిపాజిట్ చేసిన కలెక్టర్ పోలీస్ అధికారులను అభినందించారు. పరీక్ష కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోను అనుమతించరాదన్న ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించడం పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తున్నారనేదానికి నిదర్శనం అని కలెక్టర్ అన్నారు.

19 నుంచి స్పాట్ వాల్యుయేషన్

జిల్లాలో పదో తరగతి పరీక్షలు పూర్తయిన వెంటనే 19వ తేదీ నుంచి స్పాట్ వాల్యుయేషన్‌ను నిర్వహించనున్నట్లు డీఈవో సీవీ రేణుక తెలిపారు. నగరంలోని బిషప్ అజరయ్య పాఠశాలలో స్పాట్ వాల్యేయేషన్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

రసవత్తరంగా ఎడ్ల పోటీలు

మాచర్ల: పల్నాడు జిల్లా మాచర్లలో జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ల సందర్భంగా రెండవ రోజు శనివారం గుంటూరు రోడ్డులో ఆరుపల్ల విభాగంలో ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. 12 జతల ఎడ్లు ఈ బల ప్రదర్శనలో పోటీ పడ్డాయి.

ఎయిర్‌పోర్టు అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా పుట్టగుంట



హనుమాన్‌జంక్షన్‌రూరల్: విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా హనుమాన్‌జంక్షన్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట వెంకట సతీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డెప్యూటీ సెక్రటరీ నరేంద్ర సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ విమానాశ్రయం డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి ద్వారా పుట్టగుంటకు సమాచారం అందినట్లు తెలిపారు. ఆయనతో పాటు మరో ఇద్దరికి కూడా ఈ కమిటీలో చోటు దక్కింది. ఎయిర్‌పోర్టు అడ్వయిజరీ కమిటీ (ఏఏసీ) సభ్యుడిగా నియమితులైన పుట్టగుంటను పలువురు అభినందించారు.

మణిపాల్‌లో విజయవంతంగా లివర్ మార్పిడి శస్త్ర చికిత్సలు



మాట్లాడుతున్న డాక్టర్ టామ్ చెరియన్, పక్కన మణిపాల్ డైరెక్టర్ సుధాకర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ భాగస్వామ్యంతో మణిపాల్ ఆస్పత్రిలో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు మణిపాల్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని హోటల్ వివంతలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలేయ చికిత్సకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు, సీనియర్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడుతూ విజయవాడతో పాటు, పరిసర ప్రాంతాల వారికి వైద్య సేవలకు మణిపాల్ కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ప్రస్తుతం అత్యంత క్లిష్టతరమైన కాలేయ శస్త్ర చికిత్సలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మరణానంతర కాలేయ మార్పిడి, కాలేయ దాతల ద్వారా చేసే మార్పిడి, క్యాన్సర్లకు లివర్ రిసెక్షన్లు, పోర్టల్ వెయిన్ థ్రాంబోసిస్ కోసం మార్పిడి, చిన్న వయస్సు వారిలో కాలేయ మార్పిడి లాంటివి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మణిపాల్‌లో కాలేయ మార్పిడి చేసిన 12 మంది మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తాము ఆరోగ్యంగా జీవిస్తున్నట్లు తెలియచేశారు.

డీసీపీలు మేరీ ప్రశాంతి, శ్రీనివాసరావు బదిలీ



మేరీ ప్రశాంతి



శ్రీనివాసరావు

విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ మేరీ ప్రశాంతి, ట్రాఫిక్ డీసీపీ కె.శ్రీనివాసరావును బదిలీ చేస్తూ రాష్ట్ర హోం శాఖ శుక్రవారం రాత్రి ఉత్తర్వులిచ్చింది. మేరీ ప్రశాంతి ఏలూరు జిల్లా ఎస్పీగా, శ్రీనివాసరావు అనంతపురం జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్‌లో కమాండెంట్‌గా పని చేస్తున్న వి.అజితను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మేరీ ప్రశాంతి కమిషనరేట్ పరిధిలో అడ్మిన్, లా అండ్ ఆర్డర్, రూరల్ డీసీపీగా నాలుగేళ్లు పని చేశారు. కె.శ్రీనివాసరావు ఇటీవలే ట్రాఫిక్ డీసీపీగా విధుల్లో చేరారు.

ఫైనల్‌కు చేరిన సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నీ



31 పరుగులు, రెండు వికెట్లు తీసిన నలంద ఆల్‌రౌండర్ చక్రి



28 పరుగులు చేసిన నలంద బ్యాట్స్‌మన్ సాయికృష్ణ

విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ సెంట్రల్ జోన్ టీ–20 క్రికెట్ టోర్నీ ఫైనల్‌కు చేరింది. విజయవాడ ఆంధ్రా లయోల కాలేజీలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో వర్సిటీ ఈస్ట్, వెస్ట్ జోన్‌లలోని ఎనిమిది కళాశాలల జట్లు తలపడ్డాయి. శనివారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో నలంద డిగ్రీ కాలేజీ జట్టు తన ప్రత్యర్థి ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ జట్టుపై ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్ఆర్ఆర్ జట్టు 18 ఓవర్లకు 89 పరుగులు చేసి ఆలౌటయింది.
బ్యాట్స్‌మన్‌లు సందీప్ 28, సాయితేజరెడ్డి 16 రన్స్ చేశారు. నలంద బౌలర్లు ఖాజామొహిద్దీన్ మూడు వికెట్లు తీయగా చక్రి, సుశాంత్‌నాయుడు చెరో రెండు వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో నలంద జట్టు తన 90 పరుగులు విజయ లక్ష్యాన్ని రెండు వికెట్ల నష్టానికి 12.4వ ఓవర్ వద్ద ఛేదించింది. బ్యాట్స్‌మన్‌లు చక్రి 31, సాయికృష్ణ 28 రన్స్‌తో రాణించారు. నలంద డిగ్రీ కాలేజీ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కాలేజీ జట్ల మధ్య ఈ నెల 10వ తేదీ సోమవారం ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని టోర్నీ ఆర్గనైజర్ ఎం. అనురాధ తెలిపారు.

ముగిసిన పింఛన్ల పంపిణీ

చిలకలపూడి(మచిలీపట్నం): వైఎస్సార్ పింఛను కానుక ద్వారా కృష్ణా జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారంతో ముగిసింది. జిల్లాలో 2,36,703 పింఛన్లు ఉండగా 2,34,739 పింఛన్లు అందజేశారు. మొత్తం 99.17 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీలో గూడూరు, బంటుమిల్లి, నాగాయలంక మండలాలు జిల్లాలో మొదటి మూడుస్థానాలు సాధించాయి.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు గుంటూరు జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన జట్టుతో కోచ్‌లు, కార్యదర్శి గుమ్మడి పుల్లేశ్వరరావు

మంగళగిరి: విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఆవరణలో ఈనెల 22, 23 తేదీల్లో జరుగనున్న 10వ ఏపీ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్, మాస్టర్స్ బెంచి ప్రెస్‌మెన్ ఉమెన్ ఎక్యూప్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ –2023 పోటీలకు గుంటూరు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి గుమ్మడి పుల్లేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. జిల్లా నుంచి తెనాలి, గుంటూరు, పొన్నూరు, మంగళగిరి నుంచి జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో ఎనిమిది మంది ఎంపిక కాగా 12 మంది బాలురు ఎంపికై నట్లు తెలిపారు. ఎంపికైన జట్టులకు కోచ్‌లు షేక్ సంధానీ, ఎండీ ఖమ్రుద్దీన్, పి.భాస్కర్, జి.సాయి రేవతిలు అభినందించినట్లు తెలిపారు.

ఉత్సాహంగా రన్‌ఫర్ జీసస్



కాగడాలు వెలిగించి రన్ ప్రారంభిస్తున్న విజయవాడ దయాసిస్ ఆర్‌సీఎం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా-గోదావరి దయాసిస్ సీఎస్ఐ బిషప్ టి. జార్జి కొర్నేలియస్

పటమట(విజయవాడతూర్పు): మృత్యుంజయుడైన ఏసుక్రీస్తు బోధన ప్రేమ, శాంతి సందేశం కావాలని విజయవాడ కథోలిక పీఠం ఆర్‌సీఎం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా–గోదావరి దయాసిస్ సీఎస్ఐ బిషప్ టి. జార్జి కొర్నేలియస్ అన్నారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చ్‌స్, విజయవాడ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఈస్టర్ సందర్భంగా శనివారం రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ బెంజిసర్కిల్ వద్ద ఉన్న సెయింట్ పాల్స్ కథెడ్రల్ నుంచి ప్రారంభమైన ఈ రన్‌ను ప్రారంభించిన అనంతరం బిషప్ రాజారావు మాట్లాడారు. ఏసు క్రీస్తు ప్రేమను ప్రకటించటానికి నగరంలో కొన్నేళ్లుగా అన్ని క్రైస్తవ సంఘాలు ఏకతాటిపై వచ్చి రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నాయన్నారు. క్రీస్తు స్వచ్ఛమైన ప్రేమను చాటి చెప్పడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశమన్నారు. సీఎస్ఐ బిషప్ టి.జార్జి కొర్నేలియస్ మాట్లాడుతూ పునరుత్థానుడైన క్రీస్తు సందేశమించ్చిన శాంతి, ప్రేమ, కరుణ ఇతరులకు పంచాలని పిలుపునిచ్చారు. విజయవాడ కథోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు నామంతో రక్షణ కలుగుతుందని, క్రీస్తును స్మరించటం వల్ల సాతాను శక్తులను ఎదురించవచ్చని, ఈస్టర్ సందర్భంగా దేవుని అనుగ్రహాలు అందరిపై ఉంటాయన్నారు. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫాదర్ ఆలూరి విశ్వప్రసాద్, కార్యక్రమ కో–ఆర్డినేటర్ బండారు ఎబినైజర్, పాస్టర్ జయకుమార్‌బాబు, పాస్టర్ శీలం ప్రవీణ్, శివాజీరాజా తదితరులు మాట్లాడారు. సెయింట్ పాల్స్ కథెడ్రల్ నుంచి ప్రారంభమైన ఈ రన్ పిన్నమనేని పాలిక్లినిక్‌రోడ్డు, సిద్ధార్థ కళాశాల సెంటర్, శిఖామణి సెంటర్ నుంచి స్టేట్ గెస్ట్‌హౌస్ వద్ద ఉన్న సెయింట్ పాల్స్ బలిసికా సీఎస్ఐ చర్చి వరకు సాగింది. ఫాదర్ ఇందుపల్లి కరుణానిధి, వీఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సిరిపురపు గ్రిటన్, ఆర్‌సీఎం ప్రతినిధి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం మన్యం జిల్లా అరసాడలో సంక్షేమ పాలనపై వృద్ధురాలి అభిప్రాయం సేకరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు



శ్రీకాకుళం జిల్లా కొత్తూరు గ్రామంలో సీఎం స్టిక్కర్‌ను ముద్దు పెట్టుకుంటున్న వృద్ధురాలు కుమ్మరి చిన్నమ్మి. చిత్రంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు గ్రామంలో జగనన్న స్టిక్కర్ వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లిం కుటుంబం



విశాఖలోని సెబాస్టియన్ కాలనీలో ఓ ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి



ఎన్టీఆర్ జిల్లా వెలదికొత్తపాలెంలో ఇంటి గోడకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అంటిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



బాపట్ల జిల్లా గాజుల్లంకలో 'జగనన్నే మా భవిష్యత్తు' మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అంటిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



ప్రకాశం జిల్లా పామూరులో ప్రజలతో మాట్లాడుతున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొత్తూరులో ఓ ఇంటి గోడకు స్టిక్కరు అతికిస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



తిరుపతి జిల్లా వెండ్లూరుపాడు గ్రామంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

క్లుప్తంగా...

చరిత్ర హీనుడు చంద్రబాబు

- మంత్రి వేణుగోపాలకృష్ణ ధ్వజం



రామచంద్రపురం: ఆరు వందల హామీలుఇచ్చి, ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు చరిత్ర హీనుడని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ధ్వజమెత్తారు. 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేకే టీడీపీ నేతలు పిచ్చి కూతలు కూస్తుంటే.. పచ్చ మీడియా పిచ్చి రాతలు రాస్తోందని అన్నారు. ఆయన శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. హామీలు అమలు చేయని చంద్రబాబును ప్రశ్నిస్తానని చెప్పిన పవన్ ఆయనకు సహకరించారని దుయ్యబట్టారు. టీడీపీ బీసీ నేతలు నాడు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా చంద్రబాబుకు ఊడిగం చేశారే తప్ప ఏనాడైనా బీసీల గురించి గళం విప్పారా అని ప్రశ్నించారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం దేశంలోనే తొలిసారిగా వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టారని గుర్తు చేశారు.

జగనన్నే మా భవిష్యత్.. అని ప్రజలు చెప్పాలి

- బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు



ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్.. కార్యక్రమాలు సీఎం వైఎస్ జగన్ దురహంకార ధోరణికి నిదర్శనమని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. లాసన్స్ బే కాలనీలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా భవిష్యత్ జగనా.. కాదా.. అనేది ప్రజలు చెప్పాలన్నారు. సీఎం జగన్ తన తాతముత్తాతల ఆస్తులు అమ్మి ప్రజలకు ఏమైనా సేవలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరడం శుభపరిణామమని, ఆయన సూచనలతో రాష్ట్రంలో బీజేపీ బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న గంగానది పుష్కరాల్లో పాల్గొనే తెలుగు వారి కోసం బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారణాసి కలెక్టర్‌తో సమావేశమైన తెలుగు వారి కోసం ప్రత్యేక వలంటీర్లు, హెల్ప్ డెస్క్‌ల కోసం పలు సూచనలు చేసినట్టు తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులను కోరుతున్నట్లు తెలిపారు.

కప్పులో ముప్పు!



పేపర్ కప్పుల్లో లీక్ ప్రూఫ్ పొరగా 'మైక్రోప్లాస్టిక్'

వేడి పదార్థాలు పోస్తే 15 నిమిషాల్లో కరిగిపోతున్న వైనం

ప్లాస్టిక్ అయాన్లతో పాటు భార లోహాల విడుదల

తప్పనిసరైతే నిమిషాల వ్యవధిలో వాడుకోవడం మేలు

అయినా కొంత మేరకు హానికరమే అంటున్న నిపుణులు



సాక్షి, అమరావతి: 'పేపర్ కప్పుల్లో వేడి వేడి టీ, కాఫీ, సూప్‌లు తీసుకుంటే హానికరం' అని ఇటీవల సోషల్ మీడియాలో ఒక మెసేజ్ తెగ వైరల్ అవుతోంది. దీనిని కొందరు కొట్టిపారేస్తుంటే మరికొందరు గాజు, స్టీలు, పింగాణీ పాత్రలే ముద్దంటున్నారు. మన దేశంలో ఏటా 22 బిలియన్ (2,200 కోట్లు) పేపర్ కప్పులను వాడుతున్నారు. మరి ఈ ప్రచారంలో నిజానిజాల్లోకి వెళితే.. కాఫీలు, టీలు తాగేందుకు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఇటీవలి కాలంలో పేపర్ కప్పుల వాడకం ఎక్కువైంది. ఈ నేపథ్యంలో 70 – 80 డిగ్రీల వేడిగల ద్రవాలు, పదార్థాలు పేపర్ కప్పుల్లో పోసినప్పుడు దాని లోపల అతికించేందుకు పూత పూసిన 'మైక్రోప్లాస్టిక్' పొర కరిగిపోయి ద్రవాలతో కలిసిపోతున్నట్టు ఖరగ్‌పూర్ ఐఐటీ ప్రొఫెసర్ సుధా గోయెల్ బృందం వెల్లడించింది. ఆ వేడి ద్రవాన్ని ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోప్‌తో పరిశీలించగా 15 నిమిషాల్లో గ్లాసులోని మైక్రో ప్లాస్టిక్ పొర కరిగిపోయినట్లు గుర్తించారు. 100 ఎంఎల్ గ్లాసులోని పొర 25,000 మైక్రో ప్లాస్టిక్ కణాలను విడుదల చేసింది. ఈ పొరలో ప్లాస్టిక్ అయాన్లు, జింక్, మాంగనీస్, నికెల్, కాపర్, లెడ్, కాడ్మియం, క్రోమియం, పల్లాడియం లాంటి భార లోహాలను గుర్తించారు. మైక్రోప్లాస్టిక్ కణాలతో క్యాన్సర్ బారిన పడినట్లు నిర్ధారణ కాకపోయినా, దీర్ఘకాలంలో బ్రెయిన్ స్ట్రోక్, వివిధ అవయవాలకు పక్షవాతం సోకడం, ప్రత్యుత్పత్తి వ్యవస్థ దెబ్బ తినడం లాంటి దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. 15 నిమిషాల్లో 25 వేల మైక్రో ప్లాస్టిక్ కణాలు విడుదలవుతున్నపుడు.. నాలుగైదు నిమి షాల్లో తాగేస్తే పోలా! అన్న వారూ ఉ న్నారు. అలా చేస్తే పెద్దగా హాని ఉండకపోవచ్చు కానీ, ఎంతో కొంత మేర మైక్రో ప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయన్నది వాస్తవం.

భారత్‌లో రెట్టింపు వేగంతో..

అంతర్జాతీయ మార్కెట్ పరిశోధనా సంస్థ ఐమార్క్ గ్రూప్ నివేదిక ప్రకారం 2022లో ప్రపంచ వ్యాప్తంగా 263.80 బిలియన్ల పేపర్ కప్పులు వినియోగించారు. 2028 నాటికి ఇది 283.22 బిలియన్లకు చేరుతుందని అంచనా. 2022లో మన దేశంలో 22 బిలియన్ పేపర్ కప్పులు వినియోగించగా 2028 నాటికి 25.7 బిలియన్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వీటి వినియోగం ఏటా 1.11 శాతం పెరుగుతుండగా భారత్‌లో పెరుగుదల 2.5 శాతంగా ఉంది.

పునరుత్పత్తి వ్యవస్థకు చేటు



నిత్యం పేపర్ కప్పుల్లో వేడి పదార్థాలు తీసుకోవడం మంచిది కాదు. వాటిల్లోని మైక్రోప్లాస్టిక్ పొర కరిగిపోయి ద్రవాలతోపాటు శరీరంలోకి చేరుతుంది. మైక్రోప్లాస్టిక్ పునరుత్పత్తి వ్యవస్థకు చేటు చేస్తుంది.

– డాక్టర్ భరణి ధరణ్, ఎస్‌వీటీ–ఏపీఅసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ విభాగం హెచ్‌వోడీ

నరాలపై దుష్ప్రభావం



చాలా స్వల్ప పరిమాణంలో ఉండే మైక్రో ప్లాస్టిక్ కణాలు నరాలు, రక్తం ద్వారా ప్రయాణించి శరీర భాగాల్లోకి చేరుతాయి. అలా చేరే క్రమంలో అవి ఎక్కడో ఒకచోట పేరుకుపోవడంతో ఆ అవయవం దెబ్బ తింటుంది. నరాల వ్యవస్థను దెబ్బతీసి పక్షవాతానికి కారణమయ్యేలా చేస్తుంది. పురుషుల్లో వంధ్యత్వ సమస్యలకు ఇవి కూడా ఒక కారణం.

– డాక్టర్ కంచర్ల సుధాకర్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, విజయవాడ.



గుంటూరు సిటీలోని 42వ డివిజన్ కొరిటిపాడులో తన ఇంటి తలుపునకు అతికించిన 'జగనన్నే మా భవిష్యత్తు' స్టిక్కర్‌ను ముద్దాడుతున్న చిన్నారి ఆధ్యశ్రీ

వందేభారత్‌కు తిరుపతిలో స్వాగతం



వందేభారత్ రైలులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి తదితరులు

తిరుపతి అర్బన్: వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు తిరుపతి ఘన స్వాగతం పలికింది. అత్యాధునికమైన, వేగవంతమైన ఈ రైలును ప్రధాని నరేంద్ర మోదీ సికింద్రాబాద్‌లో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించారు. రాత్రి 10.40 గంటలకు రైలు తిరుపతి చేరుకుంది. శ్రీకాళహస్తి నుంచి తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తిరుపతి వరకు ప్రయాణం చేశారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, రైల్వే డీఆర్‌ఎం వెంకటరమణారెడ్డి, ఏడీఎం సూర్యనారాయణ, సీనియర్ డీసీఎం ప్రశాంత తదితరులు స్వాగతం పలికారు. టీటీడీ నేతృత్వంలో తిరుపతి స్టేషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు ట్రయల్ రన్‌లో భాగంగా రైల్వే అధికారులు పలువురు విద్యార్థులు, ఉద్యోగులకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. తిరుపతికి చెందిన పలువురు విద్యార్థులతోపాటు రైల్వే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు శనివారం ప్యాసింజర్ రైలులో నెల్లూరు వెళ్లి, అక్కడి నుంచి తిరుపతికి వందేభారత్ రైలులో ప్రయాణం చేశారు. మరో రెండు రోజులు ఈ ట్రెన్ ట్రయల్ రన్ కొనసాగనుంది. ఆ తర్వాత రెగ్యులర్ సర్వీసు ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. తిరుపతి నుంచి ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్‌కు బయల్దేరుతుంది.

మేం పూర్తిచేస్తుంటే.. మీరు సెల్ఫీలు దిగుతారా?

- టీడీపీ నేతలపై మంత్రి ఆదిమూలపు సురేష్ మండిపాటు



ఒంగోలు: పునాదులు, మొండిగోడలతో వదిలేసి ఇప్పుడు తామే టిడ్కో ఇళ్లు కట్టామంటూ టీడీపీ నేతలు సెల్ఫీలు దిగడం సిగ్గుచేటని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మండిపడ్డారు. ఒంగోలులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా వెంకటేశ్వరపురం, అల్లీనగరం, కల్లూరపల్లి ప్రాంతాల్లోని టిడ్కో నిర్మాణాల నాడు–నేడు ఫొటోలను మీడియా ఎదుట ప్రదర్శిస్తూ.. కనీస సౌకర్యాలు కూడా లేని ఆయా ప్రాంతాల్లో వందశాతం సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అప్పగించేందుకు సీఎం ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. మొత్తం 160చోట్ల 2.63 లక్షల ఇళ్ల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. ఇందులో ఇప్పటికే 23చోట్ల 50 వేల పైచిలుకు ఇళ్లను వందశాతం పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించామన్నారు. చంద్రబాబు హయాంలో టిడ్కో ఇళ్లకు సంబంధించి 300 చ.అ.లకు తొలుత రూ.500 కట్టించుకున్నారని మంత్రి సురేష్ గుర్తుచేశారు. అనంతరం రూ.2.65 లక్షల రుణం పేరుతో నెలకు రూ.3 వేల చొప్పున 20ఏళ్లు చెల్లించాలని వారికి తెలిపారన్నారు. కానీ, సీఎం జగన్ సర్కారు ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి మరీ అందిస్తోందన్నారు. అందులో భాగంగానే నేడు 1.40 లక్షల ఇళ్లకు సంబంధించి రూ.10 వేల కోట్లకు పైగా భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. అలాగే, 360 చ.అ.ల ఇంటికి రూ.50 వేలు, 430 చ.అ.ల ఇంటికి రూ.లక్ష చొప్పున చంద్రబాబు ప్రభుత్వం అడ్వాన్స్‌లు వసూలుచేస్తే.. ప్రస్తుతం వారికి కూడా అడ్వాన్సుగా చెల్లించిన మొత్తంలో 50 శాతం రాయితీని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోందన్నారు.

రామోజీ.. విషయ పరిజ్ఞానం పెంచుకో!

- వ్యవసాయంపై ఈనాడులో రాస్తున్నవి అసత్య కథనాలు
- 2022–23లో వ్యవసాయ వృద్ధి రేటు ఏ విధంగా పెరిగింది
- జాతీయ సగటుకంటే ఎక్కువుంది
- వ్యవసాయమంటే వరే కాదు.. ఇంకా చాలా ఉంటాయి
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నెల్లూరు (సెంట్రల్): ఈనాడు రామోజీరావు కనీస విలువలు, విషయ పరిజ్ఞానం లేకుండా అసత్య కథనాలు రాస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వంపై బురద చల్లడానికి వార్తలు రాస్తున్నారు తప్ప, వాటిలో వాస్తవాలు లేవని చెప్పారు. మంత్రి శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. 2022–23 సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటు జాతీయ స్థాయిలో 11.20 శాతం ఉంటే, రాష్ట్రంలో 13.18 శాతంగా ఉందన్నారు. జాతీయస్థాయి వృద్ధి రేటు కన్నా రాష్ట్రంలో 2 శాతం ఎక్కువగా ఉందనే విషయం రామోజీ తెలుసుకోవాలని అన్నారు. వ్యవసాయం అంటే వరి ఒక్కటే కాదని, మత్స్య సంపద, ఉద్యాన తదితర వ్యవసాయ అనుబంధాలు కలిపి ఉంటాయనే విషయం తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం హయాంలో 2014–19 మధ్య కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి సగటున 153.95 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2019–23 మధ్య సగటున 165.40 లక్షల మెట్రిక్ టన్నులు నమోదైందని తెలిపారు. దాదాపు 11.45 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్న విషయం రామోజీ తెలుసుకోవాలన్నారు. బాబు హయాంలో, 2019 నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కరువు, వ్యవసాయం, నీటి లభ్యతపై తేడాలు చూపుతూ ఈనాడులో రాయాలని చెప్పారు.

ప్రతి ఇంటికీ వచ్చి సెల్ఫీ తీసుకో బాబూ

చంద్రబాబుకు ధైర్యం ఉంటే ప్రతి ఇంటికీ వచ్చి, ఆ ఇంటి ఇల్లాలు వైఎస్ జగన్ ప్రభుత్వం గురించి, సంక్షేమ పథకాల గురించి ఏమి చెబుతుందో తెలుసుకొని సెల్ఫీ తీసుకోవాలని చెప్పారు. రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయం గురించి ఆరా తీసే దమ్ముందా బాబూ అంటూ సవాల్ చేశారు. నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ బాగా బలహీనంగా ఉందని చంద్రబాబే చెప్పారని, వాస్తవానికి జిల్లాలో ఆ పార్టీ పూర్తిగా శూన్యంగా ఉందని అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మిల్లర్ల వద్ద ముడుపులు తీసుకుని రైతులను మోసం చేశారని, ఇప్పుడు రైతులకు మంచి ధర వస్తుంటే ఆయనకు కడుపు మంటగా ఉందని ఆరోపించారు.

అమిత్ షాతో నల్లారి భేటీ



సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీలో చేరిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన ఈ భేటీలో సంస్థాగత వ్యవహారాల పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పార్టీ పరిస్థితులతో పాటు కర్ణాటక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో ఏపీ నేతల ప్రచారంపైనా చర్చించినట్టు చెబుతున్నారు. ఇక కిరణ్‌కుమార్‌రెడ్డి చేరిక కార్యక్రమానికి దూరంగా ఉన్న రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సైతం శనివారం సాయంత్రానికి ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చించారు. కాగా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సోము వీర్రాజు, కిరణ్‌కుమార్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.

జగనన్న కాలనీలు చూద్దాం వస్తావా బాబూ..

- మేం నిర్మిస్తున్న 17 వేల జగనన్న కాలనీలు చూస్తే బాబుకు మూర్ఛ వస్తుంది
- సెల్ఫీలతో ఛాలెంజ్‌లు విడ్డూరంగా ఉన్నాయి
- 175 స్థానాల్లో అభ్యర్థుల్ని పోటీకి పెట్టే సీన్ టీడీపీకి ఉందా?
- టీడీపీ అధినేతకు మంత్రి జోగి రమేష్ సవాల్



సాక్షి, అమరావతి: 'టిడ్కో ఇళ్లను నువ్వే కట్టానని చెప్పుకోవడానికి సిగ్గులేదా'.. అని టీడీపీ అధినేత చంద్రబాబును గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రశ్నించారు. జగనన్న కాలనీల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని.. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించామని, మిగతా ఇళ్లను కూడా త్వరలోనే అందిస్తామని ఆయన తెలిపారు. జగనన్న కాలనీలు చూద్దాం వస్తావా బాబూ? అంటూ మంత్రి సవాల్ చేశారు. నిజానికి.. టిడ్కో ఇళ్ల పేరిట పేదల ఆశలపై చంద్రబాబు నీళ్లు చల్లారని.. టెండర్లను ఖరారుచేసి దోచుకున్నారని ఆయన విమర్శించారు. 14 ఏళ్లలో చంద్రబాబు ఏం చేశారో.. నాలుగేళ్లలో సీఎం జగన్ ఏం చేశారో చర్చిద్దామా? అని ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి జోగి రమేష్ శనివారం మీడియాతో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. మా హయాంలో నిర్మిస్తున్న 17వేల జగనన్న కాలనీల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అక్కడ లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటిల్లో ప్రజలెలా ఉంటున్నారో తెలుసుకోవడానికి మాతో పాటు చంద్రబాబు వచ్చినా సరే.. లేదంటే ఆయనతో మేం వచ్చేందుకూ సిద్ధంగా ఉన్నామని సవాల్ చేస్తున్నా. స్వీకరించే దమ్ము చంద్రబాబుకు ఉందా? చంద్రబాబు, లోకేశ్ పనిపాటలేక రోడ్ల వెంట తిరుగుతున్నారు. సెల్ఫీలు తీసి, సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు పెట్టి హడావుడి చేస్తున్నారు.

ఊళ్లకు ఊళ్లు నిర్మిస్తున్నాం బాబు..

సీఎం జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చూసి చంద్రబాబుకు మూర్ఛ రోగం వస్తుంది. ఆయన తన పాలనలో చెప్పుకోవడానికి ఒక్క సంక్షేమ పథకాన్ని లేదా అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుచేశారా? అదే జగనన్న 17వేల లేఅవుట్ల ద్వారా ఊళ్లకు ఊళ్లు నిర్మిస్తున్నారు. కొన్నిచోట్ల పదివేలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఏకంగా ఒక మున్సిపాలిటీయే ఏర్పడుతుంది. వీటిని ప్రత్యక్షంగా చూసేందుకు రమ్మని మరోసారి చంద్రబాబు, లోకేశ్‌లకు ఛాలెంజ్ చేస్తున్నా.

అమ్మఒడిలాంటి ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా?

వీటన్నింటి ద్వారా మా ప్రభుత్వానికి ఓ పక్క మంచి పేరు వస్తుంటే చంద్రబాబు, లోకేశ్‌లు సెల్ఫీలు అంటూ మాకు సవాళ్లు విసరడం విడ్డూరంగా ఉంది. అసలు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిన దానిపైన.. రైతుల రుణాలన్నీ బేషరతుగా మాఫీ చేస్తానని మోసం చేసిన దానిపైనా వారు చర్చకు సిద్ధమా? పిల్లల చదువుకోసం తల్లుల ఖాతాల్లో నగదువేసే ఆలోచన చంద్రబాబుకు ఎన్నడైనా తట్టిందా? అలాగే, అక్కచెల్లెమ్మలకు ఆసరా, చేయూత, కాపు నేస్తం ఇస్తున్నాం. ఒకటో తేదీనే ఇంటింటికీ వెళ్లి మరీ అవ్వాతాతల చేతుల్లో పెన్షన్ డబ్బులు పెడుతున్నాం. మీ పాలనలో ఇలాంటివి ఏమైనా చేశారా చంద్రబాబూ?

175 స్థానాల్లో పోటీచేసే సీన్ ఉందా?

ఇక 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగించబోతోంది. వై నాట్ 175, వై నాట్ కుప్పం .. ఇవే మా లక్ష్యాలు. 175 స్థానాల్లో మమ్మల్ని ఓడిస్తామంటున్న చంద్రబాబుకు అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల్ని నిలబెట్టే సీన్ ఉందా? ఉంటే పొత్తుల కోసం వెంపర్లాడటం ఎందుకు?

ప్రతి ఇంటా అదే మాట


▶ మొదటి పేజీ తరువాయి

స్టిక్కర్‌లను ఇష్టంగా అతికించుకున్నారు. 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలిపారు. ఆ వెంటనే ఐవీఆర్‌ఎస్ కాల్ ద్వారా సీఎం వైఎస్ జగన్ సందేశం రావడంతో ఆనందపడ్డారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ఇదే సందడి కనిపించింది. తమ బాగోగులు కనుక్కోవడానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లకు ప్రజలు సాదర స్వాగతం పలికారు. దాదాపు నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తమ వెంటే ఉందని, తమ బాగోగులు చూసుకుంటోందని సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో దగాకు గురైతే, సీఎం జగన్ ప్రభుత్వం న్యాయం చేసిందని చెప్పారు.

తొలి రోజు 8 లక్షల మంది మద్దతు

రాష్ట్ర వ్యాప్తంగా 7వ తేదీన ప్రారంభమైన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. తొలి రోజు మెగా పీపుల్స్ సర్వేలో 10 లక్షల కుటుంబాలు పాల్గొన్నాయి. ఏకంగా 8 లక్షల మంది సీఎం జగన్‌కు మద్దతు తెలుపుతూ 82960 82960 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చారు. మొత్తం 175 నియోజకవర్గాల్లోని 15 వేల సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమానికి విజయవంతంగా శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. సీఎం నాలుగేళ్ల ప్రజా రంజక పాలన గురించి మరోసారి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య గల తేడాను వివరించి చెబుతున్నారు. ఇంకా ఎక్కడైనా అర్హులు మిగిలిపోయి ఉంటే వారికి కూడా ప్రభుత్వ ఫలాలు అందించేలా అడుగులు ముందుకు వేస్తున్నారు.

జగనయ్యా.. మళ్లీ నువ్వే రావాలి



సీఎం స్టిక్కర్‌కు దండం పెడుతున్న మునెమ్మ

'పేదలు, ముసలివాళ్ల పాలిట నువ్వు మహానుభావుడివి. మా కొడుకుగా మమ్మల్ని కాపాడుతున్నావు. మా బాగోగుల కోసం పరితపిస్తున్నావు. అందుకే జగనయ్యా.. మళ్లీ నువ్వే రావాలి.. ఇది నా ఒక్క మాట కాదు.. నాలాంటోళ్లందరి మాట' అని కడప నగరంలోని 20వ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన పింఛన్ లబ్ధిదారు మునెమ్మ భావోద్వేగానికి గురైంది. 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఆమె ఇంటికి వెళ్లినప్పుడు ఇలా స్పందించింది. అన్ని వర్గాల వారూ జగన్ వెంటేనని తేల్చి చెప్పింది.

– కడప కార్పొరేషన్



రన్నరప్‌గా తీర్థ శశాంక్ - సాయికార్తీక్ జోడి

ఐటీఎఫ్ (అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య) వరల్డ్ టెన్నిస్ టూర్ - ఎం15 పురుషుల టోర్నీ డబుల్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన గంటా సాయికార్తీక్ రెడ్డి - మాచర్ల తీర్థ శశాంక్ రన్నరప్‌గా నిలిచింది. చెన్నైలో శనివారం జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన మూడో సీడ్ మూడో సీడ్ విష్ణు వర్ధన్ - నితిన్ కుమార్ సిన్హా ద్వయం చేతిలో సాయికార్తీక్ - తీర్థ శశాంక్ ఓటమిపాలయ్యారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో విష్ణు - నితిన్ 6-1, 6-7 (2/7), 10-7 స్కోరుతో సూపర్ టైబ్రేక్‌లో విజయం సాధించారు.

ముంబైకి చెన్నై చెక్



రహానే

- వాంఖెడేలో ధోని సేన గెలుపు
- 7 వికెట్లతో ఓడిన రోహిత్ బృందం
- రహానే అర్ధ సెంచరీ, రాణించిన జడేజా

ముంబై: ఐదు సార్లు ఐపీఎల్ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో తొలి విజయం కోసం మరింతగా నిరీక్షించక తప్పదు. తొలి పోరులో బెంగళూరు చేతిలో చిత్తుగా ఓడిన రోహిత్ సేన రాత సొంత మైదానంలోనూ మారలేదు. శనివారం జరిగిన పోరులో చెన్నై సూపర్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో ముంబైపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (21 బంతుల్లో 32; 5 ఫోర్లు), టిమ్ డేవిడ్ (22 బంతుల్లో 31; 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రవీంద్ర జడేజా (3/20) కీలక వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. అనంతరం చెన్నై 18.1 ఓవర్లలో 3 వికెట్లకు 159 పరుగులు చేసింది. అజింక్య రహానే (27 బంతుల్లో 61; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా...రుతురాజ్ గైక్వాడ్ (36 బంతుల్లో 40 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు.

సమష్టి వైఫల్యం...

ముంబైకి లభించిన ఆరంభం చూస్తే భారీ స్కోరు ఖాయమనిపించింది. తొలి ఓవర్లో రోహిత్ శర్మ (13 బంతుల్లో 21; 3 ఫోర్లు, 1 సిక్స్) రెండు ఫోర్లు కొట్టగా, మగాలా ఓవర్లో ఇషాన్ కిషన్ 3 ఫోర్లు బాదాడు. తుషార్ ఓవర్లో సిక్స్‌తో జోరు పెంచే ప్రయత్నం చేసిన రోహిత్, అదే ఓవర్లో ఒక అద్భుత బంతికి క్లీన్ బౌల్డయ్యాడు. అంతే...ఆ తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. గత మ్యాచ్ తరహాలో హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (18 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత డేవిడ్ మెరుపులు ముంబైకి కాస్త గౌరవప్రదమైన స్కోరును అందించాయి. తుషార్ వేసిన ఇన్నింగ్స్ 17వ ఓవర్లో డేవిడ్ వరుసగా 6, 4, 6 కొట్టి తర్వాతి బంతికే వెనుదిరగడం విశేషం.



రోహిత్ బౌల్డ్

కీలక భాగస్వామ్యం...

ఛేదనలో తొలి ఓవర్లోనే చెన్నై జట్టు కాన్వే (0) వికెట్ కోల్పోయింది. అయితే రహానే దూకుడైన బ్యాటింగ్‌తో స్కోరు వేగంగా సాగింది. ముఖ్యంగా అర్షద్ వేసిన ఓవర్లో అతను చెలరేగిపోయాడు. ఈ ఓవర్లో తొలి ఐదు బంతుల్లో రహానే వరుసగా 6, 4, 4, 4, 4 బాదడం అతని సత్తాను చూపించింది. ఈ ఓవర్లో మొత్తం 23 పరుగులు వచ్చాయి. చావ్లా ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన రహానే 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ సీజన్ ఐపీఎల్‌లో ఇదే వేగవంతమైన అర్ధ సెంచరీ కాగా...ఐపీఎల్‌లో 2020 తర్వాత రహానేకు ఇదే మొదటి ఫిఫ్టీ కావడం మరో విశేషం.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	3	2	1	4	2.067
లక్నో	3	2	1	4	1.358
గుజరాత్	2	2	0	4	0.700
చెన్నై	3	2	1	4	0.356
పంజాబ్	2	2	0	4	0.333
కోల్‌కతా	2	1	1	2	2.056
బెంగళూరు	2	1	1	2	-1.256
ముంబై	2	0	2	0	-1.394
ఢిల్లీ	3	0	3	0	-2.092
హైదరాబాద్	2	0	2	0	-2.867

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్ × కోల్‌కతా (మ. గం. 3:30 నుంచి)
హైదరాబాద్ × పంజాబ్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: రోహిత్ (బి) తుషార్ 21; ఇషాన్ కిషన్ (సి) ప్రిటోరియస్ (బి) జడేజా 32; గ్రీన్ (సి) అండ్ (బి) జడేజా 12; సూర్యకుమార్ (సి) ధోని (బి) సాన్‌ట్నర్ 1; తిలక్ వర్మ (ఎల్బీ) (బి) జడేజా 22; అర్షద్ (ఎల్బీ) (బి) సాన్‌ట్నర్ 2; టిమ్ డేవిడ్ (సి) రహానే (బి) తుషార్ 31; స్టబ్స్ (సి) రుతురాజ్ (బి) మగాలా 5; షోకీన్ (నాటౌట్) 18; చావ్లా (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 157. వికెట్ల పతనం:** 1-38, 2-64, 3-67, 4-73, 5-76, 6-102, 7-113, 8-131. **బౌలింగ్:** దీపక్ చహర్ 1-0-10-0, తుషార్ దేశ్‌పాండే 3-0-31-2, మగాలా 4-0-37-1, సాన్‌ట్నర్ 4-0-28-2, జడేజా 4-0-20-3, ప్రిటోరియస్ 4-0-28-0.

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: కాన్వే (బి) బెహ్రన్‌డార్ఫ్ 0; రుతురాజ్ (నాటౌట్) 40; రహానే (సి) సూర్యకుమార్ (బి) చావ్లా 61; దూబే (బి) కార్తికేయ 28; రాయుడు (నాటౌట్) 20; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (18.1 ఓవర్లలో 3 వికెట్లకు) 159. వికెట్ల పతనం:** 1-0, 2-82, 3-125. **బౌలింగ్:** బెహ్రన్‌డార్ఫ్ 3-0-24-1, అర్షద్ ఖాన్ 2.1-0-35-0, గ్రీన్ 3-0-20-0, చావ్లా 4-0-33-1, కార్తికేయ 4-0-24-1, హృతిక్ షోకీన్ 2-0-19-0.

ఫైనల్లో ప్రియాన్షు

ఓర్లియాన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్



ఓర్లియాన్స్ (ఫ్రాన్స్): బ్యాడ్మింటన్‌లో భారత యువ సంచలనం ప్రియాన్షు రజావత్ తన జోరు కొనసాగిస్తూ మరో కీలక విజయాన్ని అందుకున్నాడు. ఓర్లియాన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ (బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300) టోర్నీ పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు ఫైనల్లోకి ప్రవేశించాడు. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రియాన్షు 21-12, 21-9 స్కోరుతో ప్రపంచ 35వ ర్యాంకర్ ఎన్‌హాట్ ఎన్‌గుయెన్ (ఐర్లాండ్)పై ఘన విజయం సాధించాడు. ఒక సూపర్ 300 టోర్నీలో అతనికిదే తొలి ఫైనల్ కావడం విశేషం. 44 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో ఆద్యంతం ప్రియాన్షు ఆధిపత్యం కొనసాగింది. తొలి గేమ్‌లో ఒక దశ పదునైన రిటర్న్స్‌తో ఒక దశలో 11-9లో ముందంజ వేసిన అతను ఆ తర్వాత దానిని 17-11కు పెంచుకున్నాడు. ఈ దశలో మరో పాయింట్ మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చిన అతను తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌లోనూ ప్రియాన్షు దూకుడు ముందు ఎన్‌గుయెన్ నిలవలేకపోయాడు. నేడు జరిగే ఫైనల్లో మాగ్నస్ జొహాన్సెన్ (డెన్మార్క్)తో రజావత్ తలపడతాడు.

కివీస్‌దే టి20 సిరీస్



క్వీన్స్‌టౌన్: సొంతగడ్డపై శ్రీలంకతో జరిగిన మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. శనివారం జరిగిన చివరి మ్యాచ్‌లో కివీస్ 4 వికెట్ల తేడాతో లంకపై విజయం సాధించింది. ముందుగా శ్రీలంక 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ (48 బంతుల్లో 73; 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా, కుశాల్ పెరీరా (33), నిసాంక (25) అండగా నిలిచారు. బెన్ లిస్టర్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం కివీస్ 19.5 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' టిమ్ సీఫెర్ట్ (48 బంతుల్లో 88; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఒంటి చేత్తో జట్టుకు విజయాన్నందించాడు.

ఢిల్లీ మళ్లీ మళ్లీ...

- క్యాపిటల్స్‌కు వరుసగా మూడో ఓటమి
- 57 పరుగులతో రాజస్తాన్ ఘనవిజయం
- యశస్వి, బట్లర్ అర్ధ సెంచరీలు



బట్లర్
యశస్వి

గువహటి: రాజస్తాన్ రాయల్స్ తొలి ఓవర్లో 5 ఫోర్లతో 20/0...ఢిల్లీ క్యాపిటల్స్ తొలి ఓవర్లో 'సున్నా'కు 2 వికెట్లు... ఇరు జట్ల మధ్య స్పష్టంగా కనిపించిన తేడా! ఆరంభంనుంచే జోరు ప్రదర్శించిన రాయల్స్ చివరి వరకు దానిని కొనసాగించగా...ఛేదనలో మొదటి ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయిన ఢిల్లీ మళ్లీ కోలుకోలేకపోయింది. ఫలితంగా ఆ జట్టుకు వరుసగా మూడో పరాజయం తప్పలేదు. శనివారం బర్సపర స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ 57 పరుగుల తేడాతో ఢిల్లీపై ఘన విజయం సాధించింది. రాజస్తాన్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేయగా, ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 142 పరుగులకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' యశస్వి జైస్వాల్ (31 బంతుల్లో 60; 11 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (51 బంతుల్లో 79; 11 ఫోర్లు, 1 సిక్స్) దూకుడైన ఆరంభం అందించారు. ఖలీల్ వేసిన తొలి ఓవర్లో యశస్వి 5 ఫోర్లతో చెలరేగగా, నోర్జే వేసిన తర్వాతి ఓవర్లో బట్లర్ 3 ఫోర్లు కొట్టాడు. ఆ తర్వాత అక్షర్ ఓవర్లోనూ యశస్వి 3 ఫోర్లు బాదడంతో పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 68/0. ఇందులో 56 పరుగులు 14 ఫోర్లతోనే రావడం విశేషం. 25 బంతుల్లోనే యశస్వి అర్ధసెంచరీ పూర్తయింది. ఎట్టకేలకు 98 పరుగుల భాగస్వామ్యం (51 బంతుల్లో) యశస్వి వెనుదిరగ్గా, సామ్సన్ (0), పరాగ్ (7) తక్కువ వ్యవధిలో అవుటయ్యారు. అయితే చివర్లో షిమ్రాన్ హెట్‌మైర్ (21 బంతుల్లో 39 నాటౌట్; 1 ఫోర్, 4 సిక్స్‌లు) మెరుపులు రాయల్స్‌కు భారీ స్కోరును అందించాయి. ఛేదనలో డేవిడ్ వార్నర్ (55 బంతుల్లో 65; 7 ఫోర్లు) ఒంటరి పోరాటం చేయగా, క్యాపిటల్స్ విజయానికి అది సరిపోలేదు. వార్నర్‌తో పాటు లలిత్ యాదవ్ (24 బంతుల్లో 38; 5 ఫోర్లు) మాత్రమే ఫర్వాలేదనిపించగా, మిగతావారంతా విఫలమయ్యారు. సన్‌రైజర్స్ మ్యాచ్‌లోలాగే ఈ సారి కూడా బౌల్ట్ తన అద్భుత బౌలింగ్‌తో తొలి ఓవర్లోనే 2 వికెట్లు పడగొట్టాడు. పృథ్వీ షా (0), మనీశ్ పాండే (0) డకౌట్ కాగా, రోసో (14) కూడా ఆరు ఓవర్ల లోపే అవుట్ కావడంతో ఢిల్లీ ఛేదన కష్టంగా మారిపోయింది.


స్కోరు వివరాలు

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (సి) అండ్ (బి) ముకేశ్ 60; బట్లర్ (సి) అండ్ (బి) ముకేశ్ 79; సామ్సన్ (సి) నోర్జే (బి) కుల్దీప్ 0; పరాగ్ (బి) పావెల్ 7; హెట్‌మైర్ (నాటౌట్) 39; జురేల్ (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 199. వికెట్ల పతనం:** 1-98, 2-103, 3-126, 4-175. **బౌలింగ్:** ఖలీల్ 2-0-31-0, నోర్జే 4-0-44-0, ముకేశ్ కుమార్ 4-0-36-2, అక్షర్ 4-0-38-0, కుల్దీప్ 4-0-31-1, పావెల్ 2-0-18-1.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీ షా (సి) సామ్సన్ (బి) బౌల్ట్ 0; వార్నర్ (ఎల్బీ) (బి) చహల్ 65; మనీశ్ పాండే (ఎల్బీ) (బి) బౌల్ట్ 0; రోసో (సి) యశస్వి (బి) అశ్విన్ 14; లలిత్ యాదవ్ (బి) బౌల్ట్ 38; అక్షర్ (స్టంప్డ్) సామ్సన్ (బి) చహల్ 2; పావెల్ (సి) హెట్‌మైర్ (బి) అశ్విన్ 2; పోరెల్ (సి) హెట్‌మైర్ (బి) చహల్ 7; కుల్దీప్ (నాటౌట్) 3; నోర్జే (బి) సందీప్ 0; ముకేశ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 142. వికెట్ల పతనం:** 1-0, 2-0, 3-36, 4-100, 5-111, 6-118, 7-138, 8-139, 9-140. **బౌలింగ్:** బౌల్ట్ 4-1-29-3, సందీప్ 4-0-20-1, ఆర్. అశ్విన్ 4-0-25-2, హోల్డర్ 3-0-28-0, చహల్ 4-0-27-3, మురుగన్ అశ్విన్ 1-0-11-0.

సినిమా

ఆకాశ వీధుల్లో...



● అక్షయ్ కుమార్



● కృతీ సనన్

● వరుణ్‌తేజ్



● హృతిక్ రోషన్

నేల మీద సాగే కథలను మనం వెండితెరపై చాలానే చూశాం.. చూస్తున్నాం. నింగి నేపథ్యంలో సాగే కథలు అరుదుగా వస్తుంటాయి. అయితే ఇప్పుడు బాలీవుడ్‌లో కొన్ని సినిమాల కథలు ఆకాశంలో తిరుగుతున్నాయి. ప్రేక్షకులను అలరించేందుకు ఆకాశ వీధుల్లో గగన విహారులుగా మారిన స్టార్స్ గురించి తెలుసుకుందాం.

- బాలీవుడ్ కిలాడీ అక్షయ్‌కుమార్ నటించిన 'ఎయిర్‌లిఫ్ట్', 'బేబీ' వంటి సినిమాల్లో విమానంలో సాగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్న 'స్కై ఫోర్స్'లో అక్షయ్ కుమార్ పైలట్‌గా నటించనున్నారు. అక్షయ్ కుమార్ హీరోగా దినేష్ విజన్ నిర్మాతగా రూపుదిద్దుకోనున్న ఈ సినిమాతో సందీప్ కెల్వానీ, అభిషేక్ కపూర్‌లు దర్శకులుగా పరిచయం కానున్నారనే టాక్ బాలీవుడ్‌లో వినిపిస్తోంది. అలాగే ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకులు కెప్టెన్ జీఆర్ గోపీనాథ్ జీవితం ఆధారంగా సూర్య హీరోగా నటించిన చిత్రం 'శూరరై పోట్రు' (తెలుగులో 'ఆకాశం నీ హద్దురా!') హిందీ రీమేక్‌లో అక్షయ్ కుమార్ హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో కొన్ని ఎయిర్‌ఫోర్స్ సీన్స్ ఉన్న విషయం తెలిసిందే. ఒరిజినల్ తమిళ వెర్షన్‌కు దర్శకత్వం వహించిన సుధా కొంగరనే హిందీ వెర్షన్‌కూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సహ నిర్మాతగా ఉన్న సూర్య, ఇందులో ఓ గెస్ట్ రోల్ చేయడం విశేషం.
- 'బ్యాంగ్ బ్యాంగ్', 'వార్' వంటి హిట్ ఫిల్మ్స్ తర్వాత బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'ఫైటర్'. ఈ చిత్రంలో దీపికా పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, డింపుల్ కపాడియా, అనిల్ కపూర్ కీ రోల్స్ చేస్తున్నారు. దాదాపు యాభై శాతానికిపైగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో హృతిక్ రోషన్ జెట్ పైలట్‌గా నటిస్తున్నారని సమాచారం. జ్యోతీ దేశ్‌పాండే, అజిత్ అంధరే, మమతా ఆనంద్, రామన్, అంకు పాండే, సిద్ధార్థ్ ఆనంద్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2024 జనవరి 25న విడుదల కానుంది.
- పూర్తిగా ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న సినిమా 'ది క్రూ'. ఎయిర్‌లైన్ సెక్టార్‌లో ఉద్యోగాలు చేసే ముగ్గురు మహిళల జీవితాల ఆధారంగా రాజేష్ కృష్ణన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. టబు, కరీనా కపూర్, కృతీ సనన్ లీడ్ రోల్స్ చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ఆల్రెడీ మొదలైంది. కాగా ఏక్తా కపూర్, రేఖా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాదే రిలీజ్ కానుంది. ''ఎయిర్‌లైన్ ఇండస్ట్రీలో పని చేసే ముగ్గురు మహిళలు ఊహించని ఘటనలు జరిగినప్పుడు ఎలా రియాక్టయ్యారు? అనే అంశాలను వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.
- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా ముంబైకి వెళ్తున్నారు హీరో వరుణ్ తేజ్. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాతో హీరోయిన్ మానుషీ చిల్లర్ తెలుగుకి వస్తున్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రంలో వరుణ్ తేజ్ పైలట్‌గా కనిపించనున్నారు. తెలుగు, హిందీ భాషల్లో సోనీ పిక్చర్స్ ఇంటర్ నేషనల్ ప్రొడక్షన్స్ సహకారంతో నందకుమార్ అబ్బినేని, సందీప్ ముద్దా నిర్మిస్తున్నారు.

ఇవే కాదు... మరికొన్ని బాలీవుడ్ చిత్రాలు ఎయిర్‌ఫోర్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్నాయి.


చలో మాల్దీవ్స్



● రామ్‌చరణ్

హీరో రామ్‌చరణ్ విహారయాత్ర కొనసాగుతూనే ఉంది. తన భార్య ఉపాసనతో కలిసి రామ్‌చరణ్ ఇటీవల దుబాయ్ వెళ్లారు. బంధుమిత్రులు, సన్నిహితుల సమక్షంలో అక్కడ ఉపాసన బేబీ షవర్ సెలబ్రేషన్స్ ముగించుకుని ఇటీవల హైదరాబాద్ వచ్చారు. తాజాగా రామ్‌చరణ్, ఉపాసన కలిసి శనివారం మాల్దీవులకు పయనమయ్యారు. ఈ షార్ట్ వెకేషన్‌ను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగొచ్చిన తర్వాత 'గేమ్ ఛేంజర్' షూటింగ్‌లో పాల్గొంటారు చరణ్. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, అంజలి, ఎస్‌జే సూర్య, జయరాం, సునీల్, నవీన్‌చంద్ర కీ రోల్స్ చేస్తున్నారు. 'దిల్' రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదలపై త్వరలో ఓ స్పష్టత రానుంది.

వెండితెరకు మిరాకిల్ మ్యాన్



● మాధవన్

మిరాకిల్ మ్యాన్, ఎడిసన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన తమిళనాడుకు చెందిన దివంగత శాస్త్రవేత్త గోపాల స్వామి దొరై స్వామి నాయుడు(జీడీ నాయుడు) బయోపిక్ వెండితెరకు రానుంది. జీడీ నాయుడుగా హీరో మాధవన్ నటించనున్నారు. కృష్ణకుమార్ దర్శకత్వంలో మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను నిర్మించనుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ''సైన్స్, ప్రయోగాలు, పరిశోధన, ఆవిష్కరణల పట్ల నేటితరం యువతలో స్ఫూర్తి నింపేందుకునే ఈ సినిమా తీస్తున్నాం'' అని జీడీ నాయుడు మనవడు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. కాగా కోయంబత్తూర్‌లోని ఓ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన జీడీ నాయుడు ప్రయోగాలపై ఆసక్తితో వివిధ ఆవిష్కరణలు చేశారు. ముఖ్యంగా ఇండియాలో ఎలక్ట్రిక్ మోటార్ సృష్టికర్తగా జీడీ నాయుడుని చెప్పుకుంటారు.

భారతీయులు గర్వించాలి

- నిర్మాత కేఎస్ రామారావు



''ఆర్‌ఆర్‌ఆర్' చిత్రానికి 'ఆస్కార్' వంటి ప్రతిష్టాత్మక అవార్డు రావడమంటే ఇండియాకి వచ్చినట్టే. ఇందుకు ప్రతి భారతీయుడు, ముఖ్యంగా ప్రతి తెలుగువారు గర్వించాల్సిన సమయం ఇది'' అని నిర్మాత కేఎస్ రామారావు అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ–''పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డులకంటే గొప్ప అవార్డు తీసుకొచ్చిన 'ఆర్‌ఆర్‌ఆర్' యూనిట్‌ని, సాంకేతిక నిపుణులను మనం సన్మానించుకోవాలి.. గౌరవించుకోవాలి. ఎందుకంటే ఇది తెలుగు వారందరికీ దక్కిన గౌరవం. అందుకే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి 'ఆర్‌ఆర్‌ఆర్' యూనిట్‌ని, అవార్డు గ్రహీతలను చాలా గొప్పగా సత్కరించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ వంతుగా 'ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్', 'ప్రొడ్యూసర్స్ కౌన్సిల్' కార్యవర్గం ఆధ్వర్యంలో నేడు శిల్ప కళావేదికలో సన్మానం చేస్తుండటం చాలా గొప్ప విషయం. ఇందులో ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ కూడా భాగస్వామ్యం అయితే బాగుంటుంది'' అన్నారు.

మళ్లీ పెళ్లి



● పవిత్ర, వీకే నరేశ్

వీకే నరేశ్ హీరోగా నటిస్తూ, నిర్మిస్తున్న చిత్రం 'మళ్లీ పెళ్లి'. ఎంఎస్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నరేశ్‌కి జోడీగా పవిత్ర నటిస్తున్నారు. తెలుగు, కన్నడ భాషల్లో రూపొందుతోన్న ఈ చిత్రం టీజర్ ఈ నెల 13న విడుదల కానుంది. ''ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. కుటుంబ సమేతంగా చూసేలా ఉంటుంది'' అని వీకే నరేశ్ అన్నారు. జయసుధ, శరత్ బాబు, వనితా విజయ్ కుమార్, అనన్య నాగళ్ల, అన్నపూర్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, నేపథ్య సంగీతం: అరుల్ దేవ్.

రంగమ్మా.. ఇటు చూడమ్మా...



● ప్రియదర్శి, చైతన్యరావు

చైతన్య రావు, లావణ్య జంటగా చెందు ముద్దు దర్శకత్వంలో యశ్ రంగినేని నిర్మించిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ప్రిన్స్ హెన్రీ స్వరాలు అందించిన ఈ చిత్రంలోని 'రంగమ్మ..' అనే పాట లిరికల్ వీడియోను నటుడు ప్రియదర్శి విడుదల చేశారు. 'కంటిచూపు నిన్నే దాటి పోనంటోందమ్మా..' అంటూ మొదలై.. 'రంగమ్మా.. ఓ నా రంగమ్మా... ఇటు చూడమ్మా...'అంటూ సాగుతుందీ పాట. ఈ పాటకు శ్రీనివాస మౌళి సాహిత్యం అందించగా, ఎస్పీబీ చరణ్ పాడారు. ''ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే వెల్లడిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

తెలుగువారంతా ప్రోత్సహించాలి

- నటి అంకిత ఠాకూర్



● అంకిత, రష్మీ

''పెగాసిస్' సంస్థ నిర్వహిస్తున్న 'మిసెస్ ఇండియా గ్లోబల్' ఫైనల్స్‌కు నేను ఎంపికయ్యాను. తెలుగు ప్రజలంతా ఓటింగ్ ద్వారా నన్ను ప్రోత్సహించాలి'' అని సినీ నటి అంకిత ఠాకూర్ అన్నారు. 'పెగాసిస్' సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'మిసెస్ ఇండియా గ్లోబల్' ఫైనల్స్ ఈ నెల 11న కేరళలోని కొచ్చిలో జరగనున్నాయి. ఈ ఫైనల్స్‌కి ఎంపికైన అంకిత ఠాకూర్ హైదరాబాద్‌లోని ఫిలింఛాంబర్‌లో మాట్లాడుతూ– ''తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ ఫైనల్స్‌కు చేరుకోవడం చాలా సంతోషంగా ఉంది'' అన్నారు. ''నా కజిన్ అంకిత ఠాకూర్ 'మిస్ ఇండియా గ్లోబల్' క్రౌన్ గెలుచుకుంటుందనే నమ్మకం ఉంది'' అన్నారు 'మిస్ ఏసియా', 'తెలంగాణ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' అధ్యక్షురాలు రష్మీ ఠాకూర్. ''అంకిత ఠాకూర్, రష్మీ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో రెండు చిత్రాలు నిర్మిస్తున్నాను'' అని తెలంగాణ ఫిలింఛాంబర్ చైర్మన్ డా.ప్రతాని రామకృష్ణగౌడ్ అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రెడ్డి/1996/5'11" / B.Tech/ MBA/ Own Industrial / 60 Cr ప్రాపర్టీ, కాపు/MBA/ బ్యాంక్ మేనేజర్, 50 K, 50 Cr ప్రాపర్టీ. Ph: 9032079490 [H-796770]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/50yrs/ BE/ Govt. ఆఫీసర్/ 3లక్షలు (pm), ఏ బాదరాబందీలేని 50 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 7396213324 [H-797655]

పెద్దకాపు/39, డబుల్ గ్రాడ్యుయేట్, 5.4, ల్యాండ్ లార్డ్/ ఇండస్ట్రియల్, ఏకైక వారసునికి వధువు కావలెను. కుల, కట్నం, విడో అభ్యంతరం లేదు. కాంటాక్ట్ 8050493348 (డైరెక్ట్). [O-862939]

SC మాల/B.Tech/C.Govt.సెంట్రల్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్/90,000/-PM/ 5'9" ఎత్తు/30 సం॥ల అందమైన వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13935]

SC మాదిగ/ M.Tech / C.Govt. ఇంజినీర్/ BEL/1 లక్ష, PM/ 5'8" ఎత్తు/31 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 7032058965 [HA-13935]

యాదవ/M.Tech/ C. Govt. Officer (Income Tax Dept.)/ 1 Lakh pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-13936]

మాల క్రిస్టియన్/M.Tech/ C. Govt. PO (SBI)/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-13936]

మాల హిందూ/M.Tech/ C. Govt. Scientist (DRDO)/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-13936]

SC మాదిగ/కట్న ప్రసక్తి లేదు/B.Tech (EEE)/C.Govt.డిప్యూటీ మేనేజర్/85000/-PM/5'8"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13937]

మాదిగ/B.Tech (EEE) / Govt.AE/ ట్రాన్స్‌కో/80,000/-PM / 5'8"ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9703978131 [HA-13937]

పద్మశాలి/2వ పెళ్లి/48Y, Govt. టీచర్ /85000/-PM/Own House పిల్లలు లేని వరునికి వధువు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 9701605100 [HA-13937]

బి.సి./కుల పట్టింపు లేదు/విడోయర్/ వయస్సు 60 సం॥లు పెన్షనర్ వరునికి OC/BC వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్. సంప్ర: 8309158580 [HA-13937]

SC హిందుమాల : కట్నప్రసక్తి లేదు B.Tech/Govt AEE/ ఎలక్ట్రికల్ Dept/ 90,000/-PM, 6' ఎత్తు, 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. 9618007652 [H-10715]

SC హిందు మాదిగ : M.TECH/ C.Govt.P.O/ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 50,000/- P.M. 5'11" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [H-10715]

కాపు :/ డైవర్సీ/ 46సం॥/5'11/ MBA/ సొంత బిజినెస్/ ఆర్థికంగా వెల్ సెటిల్డ్ వరుడుకి తగిన OC వధువు కావలెను. (నో బ్రోకర్స్) Ph: 9014573952 [H-796888]

ఆర్యవైశ్య: /30Y/5'9"/ B.Tech/ MBA హైదరాబాద్ Rich గల అందమైన వరుడికి ఉన్నత కుటుంబానికి చెందిన సాంప్రదాయ వెల్ సెటిల్డ్ Fair వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు (నో బ్రోకర్స్) Ph: 9032006001 [H-796888]

36 సం॥ల బిజినెస్ మ్యాన్‌కి సెకండ్ మ్యారేజ్, కుల ప్రసక్తిలేని వరుడికి సెకండ్ మ్యారేజ్/విడో, అయినా సంప్ర నో డౌరీ Warangal సంప్ర: ఫోన్: 8885582668. [HA-29295]

రిటైర్డ్ గవర్నమెంట్ ఇంజినీర్/ వెల్‌సెటిల్డ్, Hyd/ విడోయర్ కు BC/ OC ఏ బాదరాబందీలేని వధువు కావలెను. డైరెక్ట్ సంప్రదించండి. Ph: 8179713792 [H-793748]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/H1/USA/1991/5' 11"/200Cr. *1995/6'/140K/200Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Sc/UK/Business/Hyd / 1994/ 5'11"/250Cr. * B.Tech/ 1997/ 5'11"/ 100Cr/Business/Hyd. Cont: K.C.Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1997/6'/ Intel/400Cr. *1995/ 5'10"/ 250K/70Cr. *1992/5'11"/495K. * Cont : K.C.Reddy -Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG "DM/ CARD/ 1994/ 5'10"/75Cr *Gastro/ 1993/ 5'10"/50Cr *1999/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA/Doc(CITIZEN) /1998/ 5'8"/(Rich) *1989/ 5'10"/ *1990/6'/50Cr *1992/ 5'11"/10Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/CATHOLIC/Job Canada/ B.Tech/MBA/1990/6'/100K/15Cr/Now in Hyd. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd Ph: 9347807015/9849321309

Reddy/(Divorcee)/BS/MS/USA/1986 /5'11"/380K/40Cr *1986/ 6'/220K/ 15 Cr *1988/ 5'11"/150K/100Cr. * Cont: K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee) India/B.Tech/MBA/ 1994/5'10"/300Cr *MD/Doc/1994/ 5'9"/50Cr *1985/5'8"/50Cr *B.Tech/1979/ 5'9"/300Cr. *Cont: K.C.Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MBA/Business/1989/ 5'11"/400Cr *1990/6'/1000Cr *1992/ 6'/ 100 Cr *1995/5'8"/250Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Australia Citizen/Parents Also Citizens/1994/5'8"/150K/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy / USA Citizen Doctor/ Beautiful/2002/5'7"/Parents USA Citizens/Business USA *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/MBBS/Most Beautiful/ 1998/5'9"/50Cr * Needs Doctor or Business Well Settled *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee/Most Beautiful/ B.Tech/SWE/Hyd/1991/5'4"/10Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau-Hyd Ph:9849321309/9347807015

Reddy/BBA/Most Beautiful/ 1997/ 5'4"/100Cr-*Cont: K.C. Reddy-Mar- Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ MS/ Job India/Most Beautiful/ Father Bureaucrat/ 1994/ 5'3"/400Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/MBBS /MD /Final yr/ 1995/ 5'5"/100Cr-Needs Doc or any Business. *Cont: K.C. Reddy- Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Buautiful/1996/5'9"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/B.Tech/IIT/MS/H1/USA Most Beautiful/ Rich / 1992 / 5'6"/110K. *Cont: K.C.Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309

Reddy/USA-Doctor/Most Beautiful/1992/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Marriage Bureau- Hyd-Ph: 9849321309/9347807015

[D-508]

ఫ్రీ రిజిస్ట్రేషన్ 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వధువుల కావలెను. అన్ని కులాల (OC, BC, SC, ST మైనారిటీ) వారు సంప్ర/ వాట్సాప్ నెం. 7207211109/ 8919607701. వివరాలు సెండ్ చేయండి. సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. [HA-1036]

కాపు/60 సం॥/5'7"/M.Sc.,/గవర్నమెంట్ జాబ్ గెజిటెడ్ ఆఫీసర్ నెలకు 1,50,000/- సంపాదించు వరునకు తగిన వధువు కావలెను. బ్రోకర్లు లేరు. ✆ : 95503 95951 [R-1687]

Reddy, Divorcee, 55 years, KKD Dist., 13 సం॥లు దత్తపుత్రుడు ఉన్న వరుడుకి వధువు కావలెను ✆ 75690 69119 [R-05]

Reddy/రెండవ పెళ్లి/33/5'10"/ MS-USA, 20 Cr & 40/5'8"/ MS-USA Citizen, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

Reddy Groom/29/5'10"/ M.Tech/ C. Govt. Agm/ 2,30,000/- pm & 27/5'8"/ BDM- Business, 3 Cr P/A, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

★★

డైవర్సీ/29/6'/ M.Sc/ మంచి బిజినెస్, 2 లక్షలు నెలకి, ఒక్కడే కొడుకు, కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. కుల పట్టింపులేదు. Ph: 8309208120, Genuine Ad. [H-793547]

డైరెక్ట్ 53 సం॥ మంచి రంగు పర్సనాలిటీ ఎత్తు 5.9 కలిగిన అబ్బాయికి మంచి కుటుంబములోని అమ్మాయి కావలెను. డైరెక్ట్ ✆ 89858 00554 [B-1157964]

భీమవరం, క్షత్రియరాజులు, గవర్నమెంట్ ఉద్యోగం, సొంత ఇల్లు, 2వ పెళ్ళి, 46 సం. వరుడికి సంప్రదాయమైన వధువు కావలెను. డైరెక్ట్: 95734 28169 [B-752818]

BC/ కుల ప్రసక్తి లేదు / 50 yrs / B.Tech, MBA / Govt. Engineer 2 LC PM / 2 పిల్లలు ఉన్నారు / Divorce / వరునికి తగిన వధువు కావలెను.No brokers.Ph : 62810 06161 [B-1166887]


రెడ్డి/32 సం॥/ 5:10/ ఫెయిర్/ MS USA/ 20L Per Year/2.5 కోట్లు ప్రాపర్టీ గల వరునికి డిగ్రీ చదివిన 26+ వయస్సు గల చురుకైన వధువు కావలెను. సంప్ర: 94932 42896 [G-795372]

దేవాంగుల వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. లేట్ మ్యారేజస్, డివోర్స్, రెండవ వివాహ సంబంధములు కూడా అన్ని కులముల వారికి చూడబడును. మణిశ్రీ మ్యారేజ్ బ్యూరో (8), పత్తేబాద-ఏలూరు, దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కలిగిన సంస్థ. సంప్ర : 98907 67614 [G-1323]

శెట్టిబలిజ 58 సం॥లు 5'2" హైట్ 2 ఇల్లులు, పొలం ఉన్న వ్యక్తికి అలనా చూసుకొనుటకు తగిన స్త్రీ కావలెను. నెలకు ఆదాయం 25 వేలు కులప్రసక్తి లేదు. ✆ 77319 67139 [R-1188233]

కమ్మ 37/5'9"/ M.Sc / 12L PA / బిజినెస్ చేయు వరుడుకి తగిన 1st, 2nd విడో వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్న OK. ఫోన్ : 87907 89210 [V- 778128]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-796835]

రెడ్డి/1996/5'5"/MBBS/ 50 Cr ప్రాపర్టీ, CNB, కాపు/35yrs/5'5"/ కుల పట్టింపు లేదు/ M.Com/ Govt. ఎంప్లాయి, 70 K, 60 Cr ప్రాపర్టీ. Ph: 7075870016 [H-796769]

కాపు/కుల పట్టింపులేదు/రెండవ పెళ్లి/32y విడో/ సొంత ఇల్లు/ రెంట్స్/ పిల్లలు లేరు/ సొంత ప్రాపర్టీ/ ఎలాంటి బాదరాబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం Ok) (నో బ్రోకర్స్). Ph: 7799083500, 7386660643 [H-797655]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MTech (IIT), MS, 28, 5' 7", 330 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, 29, 5' 6", Engineer, 150 K, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, PGDM, 5' 8", Manager, 31 LP/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MBA (IIM), 29, 6' 1", Sr Consultant, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 24, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 27, 5' 7", Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 28, 5' 7", Doctor, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 31, 5' 11", SWE, H1, 150 K, 6 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech (BITS), 28, 5' 9", SWE, 24 L P/A, 6 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", Doctor, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 31, 6' 1", SWE, H1, 180 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 5", Sr SWE, 16 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA Citizen, BS, 27, 5' 3", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", 135 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 31, 5' 7", SWE, 200 K, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కాపు/Any OC, BC, 40yr, 5'6"/ ఫెయిర్ & 45y/5'2" దామనధాయ Good Family, 2nd మ్యారేజ్ వధువులకు తగిన వరుల కావలెను (మ్యారేజ్ చేసుకోవాలి అనుకున్నవాళ్ళు మాత్రమే కాల్ చేయండి) Ph: 8688671906 [H-797655]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/42 yrs/ MA English/ Ph.D/ Govt. లెక్చరర్/ 2 లక్షలు (pm) పిల్లలులేని తెల్లని అందమైన 30 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్ర: 7396213324 [H-797655]

రజక/CA/Govt.అకౌంటెంట్/40,000/-PM/ 5'4"/ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13935]

2వ పెళ్ళి/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt.క్యాషియర్/SBI/40,000/-PM/5'4"ఎత్తు/29 సం॥ల వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [HA-13935]

ముదిరాజ్/M.Tech/C.Govt.Asst.మేనేజర్/ఆంధ్రాబ్యాంక్/60,000/-PM/ 5'4" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13935]

రజక/కులప్రసక్తి లేదు/లేట్ మ్యారేజ్/ 44/5'4"/B.Sc/జాబ్/50,000/-PM/ అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9701743336 [HA-13935]

క్రిస్టియన్/విడో/కులప్రసక్తి లేదు/ B.Tech/ Jr.Asst/గ్రామ పంచాయతీ/35000/-PM/ 5'4" ఎత్తు/38 సం॥ల పిల్లలు లేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9550650024 [HA-13935]

బ్రాహ్మణ/26/5'3"/ఇంటర్. "28/5'3"/MBA. "30/5'2"/B.Sc. "31/5'3"/B.Com కట్నం ఇవ్వలేని మధ్య తరగతి వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ /వధువుకున్న పురోహితులు అయినా సంప్ర: 7207634758 [HA-13935]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ "28/5'2"/B.Sc "30/5'3"/ఇంటర్ "27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13935]

OC/50y/ విడో/ బ్యాంక్ మేనేజర్/Own Supermarket / 18 Acres Lands & Rents, 32 Lakhs Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 9989394054 [H-781461]

పద్మశాలి/59y/ విడో/5'3"/ మార్బుల్, గ్రానైట్ బిజినెస్/ 1 L pm/ సొంత ఇల్లు & రెంట్స్/ ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 7793999346 [H-781461]

వెలమ/విడో/ 54y/ Family Pensioner/ సొంత వ్యాపారం/ 9 ఎకరాల మాగాణి, సొంత ఇల్లు గల మంచి స్నేహభావం గల వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8297484478 [H-781461]

రెడ్డి/విడో/ 55y/ Housewife/ తక్కువ చదువు/ రెంట్స్/ Own బిజినెస్ గల వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-781461]

యాదవ/B.Tech/ C. Govt. Officer (Income Tax Dept.)/ 50,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-13936]

మాల క్రిస్టియన్/B.Tech/ C. Govt. Asst. Manager (Canara Bank)/ 55,000/- pm/ 5'4" ఎత్తు/ 28 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-13936]

వడ్డెర/ B.Tech / C.Govt.బ్యాంక్ మేనేజర్/కెనరా బ్యాంక్/55000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13937]

SC మాల/B.Tech(EEE)/Govt. AEE/ ట్రాన్స్‌కో/65000/-PM / 5'4"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13937]

క్రిస్టియన్ మాదిగ/MDS Endocrinologist/ డాక్టర్/5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు Any డాక్టర్ వరుడు కావలెను. Ph: 9492102655, 9515755529 [HA-13937]

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో (రెడ్డీస్)

గజ్జల ప్రభాకర్ రెడ్డి Mobile : 9059189869, 9966808059

రెడ్డీస్ : హై రిచ్ ఫ్యామిలీస్: డాక్టర్స్/సాఫ్ట్‌వేర్/ బిజినెస్ /Govt / IAS / IPS / IRS / IFS / IES & All ఇండియా & విదేశీ సంబంధాలు 1వ, 2వ Matches కలవు.

వధువు కావలెను

రెడ్డి/1996/ 5'11"/ B.Tech/100Crs ప్రాపర్టీ /Own Pharmaceuticals Pvt Ltd/10 Lakhs Rents PM గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1990/5'11"/MS Ortho/50Crs ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ / 1987/5'9" / MS Computer Science/ 200 Crs ప్రాపర్టీ/Settled in Bangalore గల వరుడికి Good ఫ్యామిలీ నుండి 1వ, 2వ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1995 /5'11" / B.Tech/Own Car Showrooms/150Crs ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1994 / 6' / MS Engineering/ USA/USD/200K/20Cr ప్రాపర్టీ గల వరుడికి Good Looking వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1996/5'11"/B.Tech, MBA/ ఓన్ ఇండస్ట్రియల్ / 1000Crs ప్రాపర్టీగల వరుడికి Well Settled వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1993/5'8" / D.M Cardiology/ 15Crs / Well Settled Family గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1993 / 5'10"/ MCH Surgical Gastroenterology / 50 Crs ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1987/6'1"/MS Engineering/ USA / 260K/USAలో Own హౌస్/30Crs ప్రాపర్టీ గల వరుడికి ఇండియా or అబ్రాడ్‌లో ఉన్న 1వ, 2వ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1993/5'11"/MS Engineering/ USA/USD 200K/30Crs ప్రాపర్టీ గల వరుడికి ఇండియా or USA లో ఉన్న 1వ, 2వ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

వరుడు కావలెను

రెడ్డి/డైవర్సీ/1988/5'6"/B.Tech/MBA/ 50 Crs ప్రాపర్టీ/ Software Job గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1992/5'5"/MSC/5000Crs ప్రాపర్టీ/1 Cr రెంట్స్ PM/Bangoloreలో ఉన్న వధువుకి Bangoloreలో సెటిల్డ్‌ఐన 1వ, 2వ వరుడు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1999/5'4"/MBA/150Crs ప్రాపర్టీ / (Industrialist) గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1993/5'4"/MS OBG/ 20Crs/ ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్ or Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1987/5'7"/MS Engineering/ USA/USD/ 180K/Well Settled వధువుకి USA లో ఉన్న 1వ, 2వ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1996/5'5"/MBBS/100Crs ప్రాపర్టీ/ Father Business గల వధువుకి డాక్టర్ or Business వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1994/5'4"/CA/150 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి /1997 / 5'7" / MBBS/Own Industrial/500Crs ప్రాపర్టీ గల వధువుకి Welled Insustrial వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1995/5'5"/MD Gen.Medicin/Own Nursing Home/100Crs ప్రాపర్టీ గల వధువుకి ఏదైనా సూపర్ స్పెషాలిటీ చేసిన డాక్టర్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1991/5'4"/M.Tech/Own Business/30Crs ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

[H-792854]

మాదిగ/B.Tech / Govt.AE /ఇరిగేషన్ Dept/70,000/-PM / 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9642459724 [HA-13937]

2వ పెళ్లి/55yrs/ఫ్యామిలీ పెన్షన్/ 40,000/-PM/Own House గల వధువుకు కులంతో సంబంధం లేని వరుడు కావలెను. Ph: 8179207047 [HA-13937]

ముదిరాజ్ : M.Sc/Govt అకౌంటెంట్ ఆఫీసర్/ ట్రాన్స్‌కో/ 45,000/- PM, 5'-4" ఎత్తు 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9908222406 [H-10715]

రజక: B.Tech/ C.Govt.Asst./ మేనేజర్/ బ్యాంక్ ఆఫ్ బరోడా/50,000/- PM, 5'-5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618008271 [H-10715]

SC హిందుమాల: 50 లక్షల ఆస్తి, B.Tech/ Govt. Jr.Asst/ రెవెన్యూ Dept/ 35,000/- PM, 5'-5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [H-10715]

రెండవపెళ్ళి: విడో/ 50y/ భద్రాచలం/ Govt Job/ 80,000/- PM/ పిల్లలు లేని/Own House (Rents)/ Well సెటిల్ ఏ భాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్టు ఉండును) 7997175138 [H-796888]

కుల, ఆస్తి పట్టింపు లేదు/48y/5'4"/విడో/Govt.EMP /VRS/50K P.M/Own House Lands, తోటలు/3L P.M/Well Settle వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 7386919413. [HA-10827]

రెడ్డి/విడో/49/5'5"/ V. ఫెయిర్/గవర్నమెంట్ టీచర్/ సొంత ఇల్లు, బిజినెస్‌లు, 20 ఎకరాల పొలం గల ఏ బాదరాబందీలేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-793748]

SC మాల హిందూ/25/5'4"/ B.Tech/ కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్/Hyd, 60K per month చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-793748]

రెడ్డి/విడో/35 సం॥, 5'3"ఎత్తు, 18 ఎకరాల పొలం, సొంత ఇల్లు, స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల పట్టింపులేదు). Send Photos Only Whatsapp: 7207516654 [H-793748]

క్రిస్టియన్ SC మాదిగ వధువులకు వరులు కావలెను. MA, M.Ed. 39 నుండి 42 మధ్య ఒకరు MA, B.Ed. 46 నుండి 49 మధ్య వయస్సు వున్న క్రైస్తవ భక్తిగల కుటుంబ వరులు కావలెను. Whatsapp Biodata : 80086 78969 [L-795038]

Reddy Widow, Very Fair, 27 yrs, KKD Dist., 12 yrs. పాప ఉన్న వధువుకి బాగా స్థిరపడిన వరుడు కావలెను ✆ 75690 69119 [R-04]

Reddy/రెండవ పెళ్లి/32/5'3"/ V.Fair/ Rich, B.Tech - SWE & 32/5'6"/ B.Tech, SWE/ V. Fair, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

Reddy Br/27/5'7"/ B.Tech, MS-USA/ Rich & 25/5'5"/ MD (Radiology) II yr/ Rich & 22/5'6"/B.Com, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

Reddy Br/26/5'4"/ B.Tech, MS-Australia & 26/5'4"/ B.Tech, SWE/ Fair/ Rich & 30/5'5"/ MBBS-MD, Cont: Prabhakar Reddy, 9391198332. [H-797616]

★★

గౌడ్: 29/5'4"/MS Gen Surgery 3rd Year "29/ 5'6"/ MS Gen Medicine 2nd Year "33/5'4"/MD Dermotology "33/5'7"/ MS Peadiatrist/ Critical Care "33/5'4"/ M.Pharmacy/ M.S London "34/5'3"/ MD Pathology "34/5'3"/ MS MCH Peadiatrician/ 41/ 5'8"/ MBBS అమ్మాయిలకు తగిన సంబంధములు కావలెను. సం॥ శుభమస్తు, DSNR.Hyd. S.రాములు గౌడ్. Ph: 8790690309 [H-781460]

కుల, ఆస్తి పట్టింపులేదు/కమ్మ/విడో/ 34' 5'6"/ Degree/ Full Fair Own Apartment/ 90K P.M/ మంచి ఆస్తి గల వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్: Ph: 8886364138 [H-796888]

FC/ విడో/38y/ 5'3"/ Govt. Job/ 60,000/- Income/ సొంత ఇల్లు 3 ఎకరాల పంటపొలం/ మిర్చి బిజినెస్/ 1LPM/ గల ఎవరూలేని ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8688368288 [H-796888]

బ్రాహ్మిణ్/విడో/49/5.4"/M.A B.Ed/Govt.టీచర్/ VRS/60K P.M Super Market/Own House Rents/3L P.M కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు మధ్య తరగతి FC/BC ఇల్లరికం వరుడు కావలెను. ఫోన్: 9542256979. [HA-10827]

కాపు/విడో/48/5.5"/PG/Govt.Job/70K P.M మార్బుల్ & గ్రానైట్ Business Own House / 10 ఎ॥ పొలం/4L/20cr ప్రాపర్టీ పూర్తి ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 9087710965. [HA-10827]

Goud/విడో/48y/5'5"/PG/Govt. EMP/VRS/50K P.M/Restaurant, Finance Business/Own House /4 L P.M కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 9177631661. [HA-10827]

రెడ్డి/విడో/30y/5'8"/Degree/Govt. EMP/VRS/50K P.M/ Finance & R.E / Own House /పొలాలు, తోటలు/ Rents/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). ఫోన్: 8297518729. [HA-10827]

వేదికలు



ఫ్రీ. ఆర్యవైశ్య / 1st/2ndలేటు వధూ / వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్‌మెంట్‌కై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర : జి. సుబ్రజా గుప్తా: "మా సేవ". PH/WA: 9291503949 [H-793748]

1వ/2వ /లేట్/విడోయర్స్/పెన్షనర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కుల పట్టింపులేని అన్నికులాల వారికి వ: 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా కుదుర్చబడును. సంప్ర: 9492081545 [H-797655]

ఫ్రీ రిజిస్ట్రేషన్. కమ్మ, కాపు, రెడ్డి, వైశ్య, OC, BC, ST, SC అన్ని కులాల NRI,Govt. ఇంజినీర్స్, డాక్టర్, 1వ, 2వ లేట్ మ్యారేజస్ ఫాస్ట్ సెటిల్ కై సంప్ర: Ph: 9247217621 [HA-13935]

మాదిగ వివాహ పరిచయ వేదిక: ప్రతి శని, ఆదివారాలు 12-6pm, ముందుగా మీ ప్రొఫైల్ రిజిస్టర్ చేసుకోవాలి *సికింద్రాబాద్ స్టేషన్ బ్లూసీ బ్యాక్. ఫోన్: 9347046175. [H-781461]

గౌడ వివాహ పరిచయ వేదిక. 30.04.23 ఉ.9.45 కూకట్‌పల్లి A/C హోటల్‌లో (నో కమీషన్) 15వ తేది లోపు రిజి. ఫీలో 25% కట్టి కన్వర్షేషన్ పొందండి. Ph: 9948666645 [HA-13937]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13908]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK, Ph: 73969 15712 (A) [M-8986]

పద్మశాలి వెల్‌ఫేర్ సొసైటీ: తెనాలి (గుంటూరు జిల్లా) వారి 12వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 23.04.2023 ఆదివారము ఉ. 9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-1781]

పెళ్లి కాలేదని బాధపడుతున్నారా? సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ 1, 2 ఆఫీసర్స్, అబ్రాడ్ వారికి ఫాస్ట్‌గా పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724 . [T-469]

15 రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 9441829644, 94920 33897, 94407 85888 [B-939]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-45]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 8500688938/Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Kamma -Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil. Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13939]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE Govt Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-1004]


kalyanimatrimony.in కాపు, కమ్మ, రెడ్డి, గౌడ్, బ్రాహ్మణ, వైశ్య వారి సాంప్రదాయ వివాహ సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535, 9533133969. [H-781456]

క్రిస్టియన్ & హిందూ: మాల, మాదిగ మరియు (OC, BC, SC, ST) అన్ని కులములలో క్రైస్తవ విశ్వాసుల వివాహ (1st & 2nd) సంబంధముల కొరకు సంప్ర. ✆ 80746 35739 [B-1201781]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 776914]

కాలుష్య రహితంగా సింహాద్రి ఎన్టీపీసీ

- రూ.40 కోట్లతో నానో బ్రిక్స్ తయారీ యూనిట్‌కు టెండర్లు
- దక్షిణాఫ్రికాకు 50 వేల మెట్రిక్ టన్నుల బూడిద ఎగుమతి
- జాతీయ రహదారుల నిర్మాణానికి ఉచితంగా ఫ్లై యాష్
- ఎన్టీపీసీ సింహాద్రి గ్రూప్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా వెల్లడి



ఎన్టీపీసీ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టు

సాక్షి, విశాఖపట్నం: పర్యావరణ హిత థర్మల్ పవర్ ప్రాజెక్టుగా 100 శాతం కాలుష్య రహితంగా ఎన్‌టీపీసీ సింహాద్రిని తీర్చిదిద్దుతున్నామని ప్రాజెక్టు గ్రూప్ హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా స్పష్టం చేశారు. పరవాడలోని ఎన్టీపీసీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్లాంట్ నుంచి ప్రతి రోజూ 10వేల మెట్రిక్ టన్నుల ఫ్లైయాష్ వస్తుందనీ.. ఇది కాలుష్యకారకంగా మారకుండా.. 10 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం విస్తరించామనీ.. ఫలితంగా..బూడిద సమీప గ్రామాలకు వ్యాపించడం లేదన్నారు. ఎప్పటికప్పుడు ఫ్లైయాష్‌ని తరలిస్తున్నామనీ.. ఇప్పటి వరకూ 127 లక్షల మెట్రిక్ టన్నుల బూడిదను తరలించినట్లు వివరించారు. అదేవిధంగా రికార్డు స్థాయిలో దక్షిణాఫ్రికాకు 50 వేల మెట్రిక్ టన్నుల ఫ్లైయాష్‌ని ఒకే షిప్ ద్వారా తరలించేలా ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. జాతీయ రహదారుల నిర్మాణానికి ఉచితంగానే ఫ్లైయాష్ సరఫరా చేస్తున్నామని సంజయ్‌కుమార్ సిన్హా తెలిపారు. దీంతో పాటు రూ.40 కోట్లతో నానో బ్రిక్స్ తయారీ యూనిట్‌కు త్వరలోనే టెండర్లు ఖరారు చేయనున్నామన్నారు. ఆసియాలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన 25 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టునుంచి విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు.

'సుల్యారీ'లో 1.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

తొలి ఏడాదే ఏపీఎండీసీకి రూ.483.5 కోట్ల రెవెన్యూ

- 2023–24లో రెవెన్యూ రూ.1,624 కోట్లకు పెంచాలని లక్ష్యం
- 'బ్రహ్మదియా'లోనూ జూలై నుంచి బొగ్గు తవ్వకాలకు సన్నాహాలు

సాక్షి, అమరావతి : ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ఆధ్వర్యంలోని సుల్యారీ బొగ్గు గని నుంచి తొలి ఏడాదిలోనే 1.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. ప్రారంభమైన తొలి ఏడాదిలోనే ఇంత బొగ్గు తవ్వడం శుభపరిణామమని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఏపీఎండీసీ జాతీయ స్థాయి మైనింగ్ కార్యకలాపాల్లో కీలకంగా మారుతోందనడానికి ఇది నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాల్లోని మైనింగ్ సంస్థలు, కేంద్ర మైనింగ్ సంస్థలతో పోలిస్తే మైనింగ్ పురోగతిలో ఏపీఎండీసీ ముందంజలో ఉందని అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని సుల్యారీ బొగ్గు గనిలో 2021, ఏప్రిల్ నెలలో బొగ్గు తవ్వకాలను ఏపీఎండీసీ లాంఛనంగా ప్రారంభించింది. స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు, కోర్టు కేసులన్నింటినీ పరిష్కరించుకుని



2022, మార్చి నుంచి పూర్తిస్థాయిలో తవ్వకాలు మొదలు పెట్టింది. ఈ ఏడాది మార్చి నాటికి 1.9 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీని ద్వారా రూ.483.5 కోట్ల రెవెన్యూ వచ్చింది. ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలల్లోనే 8 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడం గమనార్హం. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,624 కోట్ల రెవెన్యూ సాధించాలని ఏపీఎండీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించుకుని పనిచేస్తోంది. సుల్యారీ బొగ్గు గనుల్లో మొత్తం 107 మిలియన్ టన్నుల బొగ్గును దాదాపు 22 సంవత్సరాలపాటు వెలికితీసేందుకు అవకాశం ఉంది. ఏడాదికి 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ఏపీఎండీసీ ముందుకెళుతోంది. అలాగే ఝార్ఖండ్‌లోని బ్రహ్మదియా గనిలో కూడా కోకింగ్ కోల్ మైనింగ్‌ను ఈ సంవత్సరం జూలైలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

సీఎం ముందుచూపు నిర్ణయాలే కారణం



రాష్ట్రంలో ఖనిజాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. సుల్యారీలో బొగ్గు తవ్వకాలు మొదలైన మొదటి ఏడాదే 1.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడానికి ఆయన దూరదృష్టే కారణం. ఈ బొగ్గు గని ద్వారా మున్ముందు మంచి ఫలితాలు రానున్నాయి. ఏడాదికి 5 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక రూపొందించాం. సుల్యారీ బొగ్గు గనుల తవ్వకాల ద్వారా ఏపీఎండీసీ జాతీయ స్థాయిలో పరిధిని విస్తరించుకోవడంతోపాటు సత్తా చాటుకుంది.

– వీజీ వెంకటరెడ్డి, ఏపీఎండీసీ వీసీ అండ్ ఎండీ

పైన ఐరన్... కింద గంజాయి..

- సినీ ఫక్కీలో వెంబడించి లారీని పట్టుకున్న ఎన్‌సీబీ అధికారులు
- రూ.40 లక్షల విలువ చేసే 1,325 కేజీల గంజాయి స్వాధీనం
- రేగుపాలెం వద్ద వాహన డ్రైవర్ అరెస్ట్



గంజాయిని తరలిస్తున్న లారీతో నిందితుడు

యలమంచిలి (అనకాపల్లి జిల్లా): ఐరన్ లోడుతో వెళ్తున్న లారీలో ఎవరికీ అనుమానం రాకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.40 లక్షల విలువ చేసే 1,325 కేజీల గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం హైవే కూడలి వద్ద లారీని పట్టుకుని డ్రైవర్ రమణను అరెస్టు చేసి మాదకద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్‌డీపీఎస్ యాక్ట్) ప్రకారం కేసు నమోదు చేశారు. ఎన్‌సీబీ అధికారులు గంజాయి తరలిస్తున్న లారీని వెంబడించి పట్టుకోవడం సినిమా సీన్‌ను తలపించింది. వివరాల్లోకి వెళితే.. జంషెడ్‌పూర్ నుంచి ఐరన్ లోడుతో వస్తున్న ఏపీ 16 టీపీ 7886 నంబరు గల లారీలో అనకాపల్లి సమీపంలో గంజాయి ప్యాకెట్లను ఎక్కించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్‌సీబీ డీఎస్పీ సుమిత్ మిశ్రాతో పాటు మరో ఐదుగురు సభ్యుల బృందం గంజాయి లోడుతో వెళుతున్న లారీని సినీఫక్కీలో ఛేజ్ చేస్తుండగా స్పీడు పెంచిన లారీ డ్రైవర్ రేగుపాలెం వద్ద ముందు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టాడు. లారీ ముందు టైర్ పంక్చర్ అయి డివైడర్ పైకి దూసుకెళ్లి ఆగిపోయింది. వెనుకే వెంబడిస్తున్న ఎన్‌సీబీ బృందం సభ్యులు లారీని సోదా చేయగా.. లారీ తొట్టెలో ఐరన్‌లోడు కింద కొన్ని ప్లైవుడ్ షీట్లు ఉంచి వాటి కింద గంజాయి ప్యాకెట్లు అమర్చినట్టు బయటపడింది. వెంటనే సరుకుతో సహా లారీని స్వాధీనం చేసుకుని, స్థానిక సీఐ షేక్ గఫూర్‌కు సమాచారం ఇచ్చారు. నిందితుడు రమణకు గతంలో గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పోలీసులకు పట్టుబడిన చరిత్ర ఉంది. ఇతడిది అనకాపల్లి జిల్లా రావికమతం మండలం పిల్లోడిపాలెంగా ఎన్‌సీబీ అధికారులు గుర్తించారు.

క్లుప్తంగా...

ఎంపీటీసీపై టీడీపీ శ్రేణుల దాడి



ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్‌పై దాడికి పాల్పడిన టీడీపీ కార్యకర్తలు

తాడిపత్రి: అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం గన్నెవారిపల్లి కాలనీ–2 ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్‌పై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. గన్నెవారిపల్లి కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్ శుక్రవారం రాత్రి తమ కాలనీలోని ఓ హోటల్ వద్దకు వెళ్లాడు. అదే సమయంలో పక్కనే ఉన్న కూల్ డ్రింక్స్ షాపు వద్దకు మాజీ మంత్రి జేసీ వర్గీయులైన రాజశేఖర్‌రెడ్డి, నాగప్పతోపాటు మరో ముగ్గురు వచ్చారు. రవికుమార్‌ను చూడగానే 'రేయ్ ముందు వాడిని తన్నాలిరా...' అంటూ దూసుకొచ్చారు. రవికుమార్ వారి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఐదుగురు కలిసి రవికుమార్‌పై కర్రలు, కాళ్లతో దాడి చేశారు. దీంతో అతని కుడి చేయికి గాయమైంది. 'రేయ్ వచ్చేది టీడీపీ ప్రభుత్వమే.. ఏం చేస్తామో చూడు.. నీ కథ ఉంటుందిరా..' అని బూతులు తిడుతూ, బెదిరిస్తూ దాడి చేసినట్లు బాధితుడు రవికుమార్ తెలిపారు. గాయపడిన తాను తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని, అనంతరం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరిలోనూ రఫీ అనే వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడిపై జేసీ వర్గీయులు దాడి చేశారు. ఆ ఘటన మరువక ముందే ఏకంగా ఎంపీటీసీ సభ్యుడిని బెదిరిస్తూ దాడికి పాల్పడ్డారు. వారి ఆగడాలకు పోలీసులు కళ్లెం వేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

15 నుంచి చేపల వేట నిషేధం

తడ (తిరుపతి జిల్లా): చేపల సంతానోత్పత్తి సమయం కావడంతో ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు మత్స్యశాఖ ఏడీ చాన్ బాషా శనివారం తెలిపారు. నిషేధ సమయంలో మత్స్యకారులు సముద్రంలోగాని, పులికాట్ సరస్సులోగానీ వేట చెయ్యకూడని ఆదేశాలు జారీచేశారు. నిషేధ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం ప్రభుత్వం భృతిని అందిస్తుందని తెలిపారు.

14 నుంచి 'వలంటీర్లకు వందనం'

కొవ్వూరులో లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

- సత్కారాలకు 2.33 లక్షల మంది వలంటీర్ల ఎంపిక
- పనితీరు ఆధారంగా మూడు కేటగిరీలలో అవార్డులు
- 'సేవా వజ్ర' అవార్డుకు ఎంపికైన 875 మందికి రూ.30 వేల చొప్పున పురస్కారం
- 4,220 మంది 'సేవారత్న పురస్కార' గ్రహీతలకు రూ.20 వేలు
- మరో 2,28,624 మందికి సేవామిత్ర అవార్డుతో రూ.10 వేల నగదు
- ఎమ్మెల్యేలచే వలంటీర్లను సత్కరించేలా నెల రోజుల కార్యక్రమాలు

సాక్షి, అమరావతి: అవినీతికి తావు లేకుండా.. కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వివిధ సంక్షేమ పథకాల అమలులో వారధులుగా పనిచేస్తున్న గ్రామ, వార్డు వలంటీర్లను ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది కూడా సత్కరించనుంది. కనీసం ఏడాదిపాటు వలంటీర్‌గా పనిచేస్తూ ఎటువంటి ఫిర్యాదులకు తావులేని మొత్తం 2,33,719 మంది వలంటీర్లను ఈ ఏడాది సత్కరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వలంటీర్ల సత్కారాల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 14న తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అనంతరం దాదాపు నెల రోజులపాటు సచివాలయాల వారీగా ఎక్కడికక్కడ స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాలు కొనసాగుతాయి. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే 2019 ఆగస్టు 15వ తేదీన వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేవలం గౌరవ వేతనంతోనే నిస్వార్థంగా పనిచేస్తున్న వలంటీర్ల సేవలను గుర్తిస్తూ ఏటా ఉగాది సందర్భంగా 'వలంటీర్లకు వందనం' పేరుతో ఈ సత్కారాలను నిర్వహిస్తోంది. 2020–21 ఆర్థిక సంవత్సరానికి గాను 2021 ఏప్రిల్ 14న వలంటీర్ల సత్కారాల కార్యక్రమం నిర్వహించగా.. మరుసటి ఏడాది ఏప్రిల్ 7వ తేదీ నుంచి ఈ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఉగాది సమయంలో రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రభుత్వం వలంటీర్ల సత్కారాల కార్యక్రమాన్ని నిర్వహించనుంది.



అవార్డులతో పాటు నగదు పురస్కారం

- ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 875 మంది వలంటీర్లను 'సేవా వజ్ర' పురస్కారం, రూ.30 వేల నగదు, మెడల్, బ్యాడ్జి, శాలువా, సర్టిఫికెట్‌తో సత్కరిస్తారు.
- ప్రతి మండలం, మునిసిపాలిటీ నుంచి ఐదుగురు చొప్పున, నగరపాలక సంస్థ నుంచి 10 మంది చొప్పున ఎంపిక చేసి మొత్తంగా 4,220 మందికి 'సేవారత్న' అవార్డు, రూ. 20 వేల నగదు, మెడల్, బ్యాడ్జి, శాలువా, సర్టిఫికెట్ అందజేసి సత్కరిస్తారు.
- 2,28,624 మందికి 'సేవామిత్ర' పురస్కారం, రూ.10 వేల నగదు అందజేస్తారు.
- వలంటీర్ల పనితీరు, ఆ ప్రాంత కుటుంబాలు వ్యక్తం చేస్తున్న సంతృప్తి, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వలంటీర్ల హాజరు, ప్రతి నెలా మొదటి రోజునే వంద శాతం లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల క్లస్టర్ల పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు వివరాల నమోదు తదితర అంశాల ఆధారంగా సేవా వజ్ర, సేవారత్న అవార్డులకు వలంటీర్లను ఎంపిక చేసినట్టు అధికారులు వెల్లడించారు.

ఇస్కపల్లి జాలర్లపై తమిళ జాలర్ల దాడి



ఇస్కపల్లి మెరైన్ పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించిన మత్స్యకారులు

సముద్రంలో వేట విషయమై ఘర్షణ

సాక్షి ప్రతినిధి, నెల్లూరు/అల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలంలోని ఇస్కపల్లి వద్ద సముద్రంలో శనివారం స్థానిక జాలర్లు తమిళ జాలర్ల మధ్య చేపల వేట విషయంలో గొడవలు జరిగాయి. తమిళనాడులోని కడలూరు జాలర్లు వారి సరిహద్దు దాటి ఇస్కపల్లి తీర ప్రాంతంలోకి వచ్చారు. స్థానిక మత్స్యకారులకు చెందిన వలలను ధ్వంసం చేశారు. స్థానికులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో రాళ్లతో దాడులు చేశారు. ఈ ఘటనలో ఇస్కపల్లికి చెందిన మత్స్యకారులు ఎల్లంగారి శివాజీ, ఎల్లంగారి ఆరేండిలకు తీవ్రగాయాలయ్యాయి. ఘర్షణ అనంతరం తమిళ జాలర్లు సముద్రంలో వేగంగా తప్పించుకుని వెళ్లారు.

మెరైన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన..

తమిళ జాలర్ల దాడిలో గాయపడ్డ ఇస్కపల్లి మత్స్యకారులు స్థానిక మెరైన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. మన సరిహద్దులోకి చొచ్చుకొచ్చి మత్స్యసంపదను దోచుకెళ్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతామని పోలీసులు చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

ప్రేయసి అనుకుని పనిమనిషిని హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

అమలాపురం టౌన్: ఫోన్ యాప్‌లో పరిచయమైన మహిళ అనుకుని మరొకరిని హతమార్చిన నిందితుడు కోట హరికృష్ణను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పనిమనిషి మన్నే శ్రీదేవిని హరికృష్ణ కిరాతకంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు డీఎస్పీ వై.మాధవరెడ్డి తెలిపారు. నెల్లూరుకు చెందిన హరికృష్ణ ఈ నెల 4న అమలాపురం వచ్చి తొలుత తాను ప్రేయసిగా భావిస్తున్న వివాహితకు ఫోన్ చేశాడు. ఇంటికి రావద్దని.. తాను మరోచోట శుభకార్యానికి వెళుతున్నానని చెప్పింది. కళ్యాణ మండపానికి వెళ్లి ఆమె కోసం ఆరా తీసి.. లేదని గుర్తించాడు. ఆమె ఉంటున్న ఇంటికి వెళ్లాడు. అక్కడ ఎదురైన మహిళే తాను ప్రేమించిన వివాహిత అనుకుని పనిమనిషి శ్రీదేవిని హత్య చేశాడు. అడ్డు వచ్చిన ఆమె తల్లి వెంకటరమణపై హత్యాయత్నం చేశాడు. హరికృష్ణకు భార్య, కుమార్తె ఉన్నారు. విభేదాలతో భార్య, కుమార్తె నాలుగేళ్ల కిందటే హరికృష్ణను విడిచిపెట్టారు.

వాట్సాప్‌లో సచివాలయాల సేవలు

- పథకాలకు అర్హుల జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు
- ఇందుకోసం గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నంబరు
- ప్రత్యేక సాఫ్ట్‌వేర్ కూడా రూపకల్పన
- ఇప్పటికే వాట్సాప్ ద్వారా వివిధ సర్టిఫికెట్ల జారీ
- జగన్ సీఎం అయ్యాక 'ప్రజల ముంగిట ప్రభుత్వ సేవల్లో' విప్లవాత్మక మార్పులు



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వలంటీరు.. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజలకు పాలన ఎంతో చేరువైంది. ఇక మీదట ప్రభుత్వ సేవలు మరింత చేరువ కానున్నాయి. వాట్సాప్‌లో గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సూచించే మొబైల్ నెంబరుకు కేవలం 'హాయ్' అని మెసెజ్ చేస్తే చాలు.. సచివాలయంలో మీరు పెట్టుకున్న దరఖాస్తు ఏ దశలో ఉందన్న సమాచారం ఇట్టే అందుతుంది. అలాగే, 'నవరత్నాల' పేరిట ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలకు మీరు అర్హులేనా.. లేదంటే ఏ కారణంతో మీరు అనర్హులుగా పేర్కొంటున్నారన్న సమాచారం కూడా తెలిసిపోతుంది. ఇందుకోసం గ్రామ, వార్డు సచివాలయాల శాఖ తమ అధికారిక ప్రభుత్వ సేవల పోర్టల్‌లో అవసరమైన మార్పులకు కసరత్తు చేస్తోంది. దీనికితోడు.. ఈ సేవల కోసమే ఒక మొబైల్ నంబరును కేటాయించి ఆ నంబరుకు ఎవరైనా కేవలం మెసేజ్ చేస్తే చాలు.. ఈ సేవలు పొందవచ్చు. ఇందులో భాగంగా ప్రత్యేక వాట్సాప్ అకౌంట్‌ను ఇప్పటికే తెరిచినట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులు వెల్లడించారు. ఉదా.. ఎవరైనా ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ తదితర సేవల కోసం గ్రామ, వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకుంటే.. సంబంధిత అధికారుల ఆమోదం అనంతరం ఆ సమాచారం వాట్సాప్ ద్వారా దరఖాస్తుదారుడి మొబైల్ నెంబరుకు ఇవ్వడంతోపాటు ఆయా ధ్రువీకరణ పత్రాలను కూడా మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని నెలన్నర రోజులుగా అమలుచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ప్రభుత్వ సేవల్లో సువర్ణాధ్యాయం..

నాలుగేళ్ల క్రితం.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ చిన్నపని ఉన్నా మండల, జిల్లా ఆఫీసుల చుట్టూ నెలలు, ఏళ్ల తరబడి తిరగాల్సి వచ్చేది. అన్ని అర్హతలు ఉండి పింఛను లేదా రేషన్‌కార్డు లేదా మరోదాని కోసం కొత్తగా దరఖాస్తు చేసుకుంటే.. అదెప్పుడు మంజూరవుతుందో తెలీని దుస్థితి. పైగా మంజూరు కాకపోతే ఎందుకు కాలేదో కూడా చెప్పే దిక్కుండదు. సరైన సమాచారమిచ్చే నాథుడేలేక దరఖాస్తుదారునికి చుక్కలు కనిపించేవి. కానీ, వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వలంటీరు.. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటవడంతో పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ఎక్కడికక్కడ ప్రజలందరికీ వారివారి సచివాలయంలోనే ప్రభుత్వ సేవలన్నీ అందుబాటులోకి వచ్చాయి. పింఛన్లు, రేషన్ల పంపిణీ వంటివి అయితే లబ్ధిదారుల గడప వద్దే అందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం అమలుచేస్తున్నా ఆ పథకం అర్హుల వివరాలతో పాటు, తిరస్కరణకు గురైన వారి వివరాలు, ఎందుకు తిరస్కరణకు గురయ్యాయన్న సమాచారాన్ని నోటీసు బోర్డులో ప్రదర్శిస్తున్నారు.

రానున్న రోజుల్లో ఆ సమాచారమంతా వాట్సాప్‌లోనూ..

ఇక వాట్సాప్ ద్వారా కూడా గ్రామ, వార్డు సచివాలయాల సేవలు పూర్తిస్థాయిలో అమలుచేసే విధానం అమలులోకి వస్తే.. సచివాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచే సమాచారం కూడా ప్రజలు వాట్సాప్ ద్వారా తెలుసుకునే వీలు ఏర్పడుతుందని ఆ అధికారులు తెలిపారు. అదెలాగంటే.. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సూచించే వాట్సాప్ నెంబరుకు కేవలం 'హాయ్' అని మెసేజ్ చేస్తే చాలు.. ఆ సమయంలో పథకాల పేర్లు వాట్సాప్ మెసేజ్‌లో ప్రత్యక్షమవుతాయి. తాము తెలుసుకోదలిచిన పథకం ఎంపిక చేసుకుని ఎవరికి వారు తమ ఆధార్ నెంబరు నమోదుచేస్తే అర్హుల జాబితాలో తమ పేరు ఉందో లేదో అప్పటికప్పుడే తెలిసిపోతుంది. అనర్హులుగా పేర్కొంటే ఆ వివరాలు కూడా ఆ సమాచారంలో తెలుస్తాయి. దీనికితోడు.. పింఛను, రేషన్‌కార్డు వంటి వాటితో ఏవైనా ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే అది ఏ అధికారి పరిశీలనలో ఉందన్న సమాచారం ఆ దరఖాస్తుదారునికి వాట్సాప్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.